సూర్య www.suryaa.com 19 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

సోమవారం | 24 నవంబర్ 2025 | హైదరాబాద్

సంపుటి 19 | సంచిక 34

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi







అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - హేమంతరుతువు, మార్గశిర మాసం శుక్ల పక్షం చవితి సా.5.55, పూర్వాషాఢ రా.7.36, వర్జ్యం తె.4.04 నుంచి 5.45 వరకు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు దుర్ముహూర్తం మ.12.07 నుంచి 12.52 వరకు తిరిగి మ.2.23 నుంచి 3.09 వరకు

# ఘనంగా సత్యసాయి శతజయంతి వేడుకలు

● హాజరైన ఉపరాష్ట్రపతి, తెలుగు రాష్ట్రాల సీఎంలు ● ఏపీ, తమిళనాడు మంత్రులతో పాటు పలువురు ప్రముఖుల హాజరు ● స్వర్ణ రథంపై సత్యసాయి చిత్రపటానికి ఊరేగింపు ● ఆకట్టుకుంటున్న కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు




వివరాలు లోపలి పేజీల్లో

## బిహార్ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగింది

● ప్రశాంత్ కిశోర్ సంచలన ఆరోపణలు ● సేకరించిన అభిప్రాయాలకు, వెలువడిన ఫలితాలకు పొంతన లేదు ● ప్రజలకు తెలియని పార్టీలకు కూడా లక్షల ఓట్లు రావడంపై అనుమానం

వివరాలు-6లో

## చండీగఢ్ చుట్టూ కొత్త రాజకీయాలు

కేంద్రం ప్రతిపాదనపై ఆప్-కాంగ్రెస్-అకాలీదల్ పార్టీలు ఆగ్రహం

6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## శాంతి, నిస్వార్థ సేవలకు ప్రతిరూపం సత్యసాయి

● పుట్టపర్తికి రావడం దైవానుగ్రహం లేకుంటే అది సాధ్యం కాదు ● సేవ మానవత్వాన్ని కలుపుతుంది ● భారత ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్



3లో

భగవాన్ సత్య సాయి బాబా శాంతి ప్రేమ స్వార్థ సేవలకు ప్రతిరూపమని మనమందరం ఇక్కడికి రావడం దైవానుగ్రహమని లేకుంటే అది సాధ్యం కాదని భారత ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ పేర్కొన్నారు. పుట్టపర్తిలో జరుగుతున్న భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శతజయంతి మహోత్సవాలను పురస్కరించుకొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తిరుపతి గవర్నర్ ఇంద్రసేన్ రెడ్డి, మంత్రి నారా లోకేష్, తమిళనాడు మంత్రి శేగరబాబు, హైకోర్టు చీఫ్ జస్టిస్‌లు పాల్గొన్నారు.

## నేడు ఢిల్లీకి సీఎం రేవంత్

**నూతన సీజేఐ ప్రమాణ స్వీకారానికి హాజరు కానున్న సీఎం**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు సోమవారం ఉదయం ఢిల్లీకి వెళ్లనున్నారు. నూతన సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్ నేడు ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి సీఎం హాజరుకాబోతున్నారు. జస్టిస్ సూర్యకాంత్ 1962లో హర్యానాలో జన్మించారు.

## దాతృత్వం చాటుకున్న టీపీసీసీ చీఫ్

● గ్రామాభివృద్ధికి 11 ఎకరాల భూమి విరాళం ● ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు పది ఎకరాలు, సబ్ స్టేషన్‌కు ఎకరా భూమి విరాళం

టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ దాతృత్వం చాటుకున్నారు. గ్రామాభి వృద్ధికి 11 ఎకరాల భూమి విరాళం గా ఇచ్చారు. తన స్వగ్రామం రహత్ నగర్లో అభివృద్ధి పనుల నిమిత్తం ఇచ్చేశారు.



3లో

## పర్యావరణ హామీలకు కార్యాచరణ

● డెక్కన్ సూత్రాల ప్రకారం జీ20 ఆహార భద్రతా కార్యాచరణ ఉండాలి ● అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఆర్థిక, సాంకేతిక వనరులను సకాలంలో ఇవ్వాలి ● భారత్‌లో జరిగిన జీ20 తీర్మానాన్ని ప్రాతిపదికగా తీసుకోవాలి ● గ్లోబల్ సౌత్, సంపన్న దేశాలకు ప్రధాని ● జీ20 సదస్సు - 2025లో ప్రధాని మోడీ ప్రసంగం

డెక్కన్ సూత్రాల ప్రకారం ఆహార భద్రతపై జీ20 కూటమి కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని దక్షిణాఫ్రికాలోని జోహన్నెస్‌బర్గ్‌లో జరుగుతున్న జీ20 సదస్సు - 2025 వేదికగా మోదీ పిలుపునిచ్చారు.




6లో

## అంతా ఇంతే!




ఇది దేవుడు కలిపిన బంధం !

## హైదరాబాద్ సంస్థానాన్ని కలిపిన ఘనత పటేల్‌దే

● సికింద్రాబాద్‌లో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా యూనిటీ మార్చ్ నిర్వహణ ● పెద్ద ఎత్తున తరలివచ్చిన హిందూ బంధువులు ● సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయ సాధన కోసం కృషి చేయాలి : కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



3లో

సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని సికింద్రాబాద్ సీతాఫల్మండిలో నిర్వహించిన కార్యక్రమం ఘనంగా జరిగింది. సీతాఫల్మండి శివాజీ విగ్రహం వద్ద ప్రారంభమైన ర్యాలీ, చిలకలగూడ గాంధీ విగ్రహం వద్ద ముగిసింది. ఈ సందర్భంగా కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో నలభై లక్షల కాదు నాలుగు కోట్ల ప్రజలు తమ హృదయాల్లో నిలుపుకోవలసిన వ్యక్తి ఎవరంటే.. ఆ మొదటి వరుసలో నిలిచే వ్యక్తి భారత ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ గారే అని అన్నారు.

## వచ్చేనెల 8, 9 తేదీలల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్

● రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలంలో ఫ్యూచర్ సిటీ ● ఏర్పాట్లను పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి ● పాసులు లేని వారికి ఎంట్రీ ఇవ్వొద్దని అధికారులకు ఆదేశం ● భారత్ ఫ్యూచర్ సిటీలో భాగంగానే దీని నిర్వహణ



3లో

భారత్ ఫ్యూచర్ సిటీలో డిసెంబరు 8, 9 తేదీల్లో రెండు రోజులపాటు నిర్వహించే తెలంగాణ రైజింగ్-2047 గ్లోబల్ సమిట్‌కు అంతర్జాతీయ స్థాయిలో ఏర్పాట్లు చేయాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ సమ్మిట్?కు ప్రపంచ వ్యాప్తంగా ప్రతినిధులు హాజరవుతారని, వివిధ దేశాల అంబాసిడర్లు కూడా పాల్గొనే అవకాశం ఉందని అందువల్ల ఇక్కడికి వచ్చే ప్రతినిధులకు ఎలాంటి ఇబ్బందులు రావొద్దని సూచించారు. ముఖ్యంగా పాస్?లు లేకుండా ఎవరు ఎంట్రీ కావడానికి వీలు లేదన్నారు.

## ఆడబిడ్డలకు కష్టం వస్తే ఆదుకుంటా

● కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం ● మహిళా సంఘాలకు 10 ఏళ్లు వడ్డీలేని రుణాలు ● పెట్రోల్ బంకులు, సోలార్ ప్లాంట్‌లు, బస్సులు ఇస్తున్నాం ● తెల్ల రేషన్ కార్డు ఉన్న అందరికీ చీరల పంపిణీ : మంత్రి పొన్నం



2లో

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినట్లు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుతో ముందుకు సాగుతుందని తెలిపారు.



"దయ అనేది జ్ఞానం యొక్క అత్యంత సున్నితమైన రూపం."
- జంధ్యాల పాపయ్య శాస్త్రి



"సంకోచం ముగిసే చోట ధైర్యం ప్రారంభమవుతుంది."
- యండమూరి వీరేంద్రనాథ్



"ప్రశ్నలు మౌనంగా ఉండటానికి నిరాకరించినప్పుడు మార్పు పెరుగుతుంది."
- ముప్పల రంగనాయకమ్మ

# క్రీడల్లో ప్రపంచమే మీవైపు చూసేలా ప్రతిభ చాటండి

- రాష్ట్ర బడ్జెట్‌లో క్రీడలకు రూ.వేయి కోట్లను కేటాయించనున్నాం
- కాకతీయ యూనివర్సిటీలో స్పోర్ట్స్ విజేతలకు బహుమతులను ప్రదానం చేస్తున్న మంత్రి వాకిటి శ్రీహరి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : క్రీడలలో ప్రపంచమే మీ దిక్కు చూసే విధంగా క్రీడాకారులు ప్రతిభను చాటాలని తెలంగాణ రాష్ట్ర యువజన, క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఆదివారం హనుమకొండ కాకతీయ యూనివర్సిటీలోని ఇండోర్ స్టేడియం ప్రాంగణంలో 11వ రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్స్ 2025-26 పోటీల ముగింపు కార్యక్రమం, విజేతలకు బహుమతులను ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 21 నుండి 23 తేదీల్లో మహిళలు, పురుషుల జూనియర్, సీనియర్ స్థాయి పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేల సమక్షంలో పలువురు వెయిట్ లిఫ్టర్లు వివిధ కేటగిరీలలో వెయిట్ లిఫ్ట్ చేశారు. ప్రతిభ చాటిన క్రీడాకారులకు పతకాలను అందజేశారు మంత్రి. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్ర మంత్రిగా ఈ జిల్లాకు రావడం ఇది రెండో సారి అని అన్నారు. రాష్ట్రంలోనే నాలుగవ స్పోర్ట్స్ స్కూల్ ను జిల్లాకు ఇచ్చినట్లు పేర్కొన్నారు. క్రీడల్లో ప్రోత్సాహం ఉండాలని, క్రీడాకారులను ప్రోత్సహించాలని తెలిపారు. ఇంత పెద్ద స్థాయిలో వెయిట్ లిఫ్టింగ్ పోటీలను విజయవంతంగా నిర్వహించారని అభినందనలు తెలిపారు. క్రీడలను ఆషామాషీ గా తీసుకోవద్దని, క్రీడలలో మీ ప్రతిభను చూసి ప్రపంచమే మీ దిక్కుకు చూడాలన్నారు. ఇంత పెద్ద స్థాయిలో క్రీడలలో ప్రోత్సాహం ఉందని, తాము ఆడినప్పుడు ప్రోత్సాహమే లేదని, ప్రోత్సాహం ఉంటే ఐదు ఆరుసార్లు దేశ క్రికెట్లో ఆడేవాడినని అన్నారు. బౌలింగ్ లో ప్రపంచస్థాయి క్రికెటర్లు వేసే ఇన్ స్వింగ్, అవుట్ స్వింగ్ చూసి స్ఫూర్తి పొందేవాడినని పేర్కొన్నారు. క్రీడల పట్ల ప్రాధాన్యత గౌరవం ఇవ్వాలని అన్నారు. క్రీడల్లో వరంగల్ జిల్లాకు తద్వారా రాష్ట్రానికి పేరును తీసుకురావాలన్నారు. క్రీడల్లో ఏ క్రీడాకారుడు కూడా వెనకడుగు వేయొద్దన్నారు. క్రీడాకారులు క్రీడల్లో పాల్గొంటుంటే సెవెంత్ సెన్స్ ఎయిత్ సెన్స్ కూడా పనిచేయాలని, అప్పుడే విజయం సాధిస్తారని తెలిపారు. క్రీడాకారుల చెమట గ్రౌండ్ కు టచ్ కావాలని అన్నారు. క్రీడాకారులు గ్రౌండ్ను ఆటను నమ్ముకోవాలని హితవు పలికారు. క్రీడాకారులుగా ఎదగాలనుకుంటే సమయాన్ని వృధా చేయవద్దని సూచించారు. గ్రామస్థాయి నుండి దేశానికి ప్రతిభ కలిగిన క్రీడాకారులను అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. టోక్యో పారాలింపిక్స్ లో గోల్డ్ మెడల్ సాధించిన ధనుష్ కు రూ. 1.20 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రకటించినట్లు తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో పథకాలను సాధించాలని, ధనుష్ కు ఇచ్చిన విధంగానే స్పోర్ట్స్ పాలసీ కింద క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహకాన్ని అందజేస్తుందన్నారు. క్రీడలకు ప్రాధాన్యత నిస్తూ రాష్ట్ర ప్రభుత్వం వెయ్యి కోట్ల రూపాయల బడ్జెట్ను పెట్టబోతున్నట్లు వెల్లడించారు. అంతర్జాతీయ క్రీడలలో ప్రతిభ చాటిన క్రీడాకారిణి చికిత కు శంషాబాద్ విమానాశ్రయంలో రాష్ట్ర క్రీడల శాఖ మంత్రిగా తానే స్వయంగా ఘన స్వాగతం పలికినట్లు పేర్కొన్నారు. క్రీడాకారులు తమ క్రీడా ప్రతిభను ప్రపంచానికి చాటాలని కోరారు. కాకతీయ విశ్వవిద్యాలయంలో సింథటిక్ ట్రాక్, ఓపెన్ జిమ్, ఇతర క్రీడా సదుపాయాల కల్పనకు ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజులు ప్రతిపాదనలు అందజేస్తే మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి తో పాటు ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, నాగరాజు, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనా రెడ్డి, వుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి, వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు శృతి, వరంగల్ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కెఆర్ దివ్యజ, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస రావు, వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ జిల్లా, రాష్ట్ర ప్రతినిధులు, వివిధ జిల్లాల క్రీడాకారులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఢిల్లీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**నూతన సీజేఐ ప్రమాణ స్వీకారానికి హాజరు కానున్న సీఎం**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు సోమవారం ఉదయం ఢిల్లీకి వెళ్లనున్నారు. నూతన సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్ నేడు ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి సీఎం హాజరుకాబోతున్నారు. జస్టిస్ సూర్యకాంత్ 1962లో హర్యానాలో జన్మించారు. సీజేఐగా బాధ్యతలు చేపట్టబోతున్న తొలి హర్యానా వాసిగా జస్టిస్ సూర్యకాంత్ రికార్డుకెక్కబోతున్నారు. 2027 ఫిబ్రవరి 9 వరకు ఆయన ఆ బాధ్యతల్లో కొనసాగనున్నారు. మరో వైపు ప్రస్తుత సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ పదవీ విరమణ చేయనున్నారు. అయితే ఈ టూర్ లో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వ పెద్దలను, కాంగ్రెస్ అధిష్టానాన్ని కలుస్తారా అనేది తెలియాల్సి ఉంది. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో ఏఐసీసీ పెద్దలతో సమావేశం అయి వారితే రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# మహిళల అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**: మంత్రి పొన్నం ప్రభాకర్**

హనుమకొండ : రాష్ట్రంలోని మహిళల అభివృద్ధి, ఆర్థిక పురోగతికి తెలంగాణ ప్రభుత్వం పలు వినూత్న పథకాలను అమలు చేస్తోందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం భీమదేవరపల్లి మండలం ములుకనూరులో రైతు వేదికలో నిర్వహించిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు.

**ప్రతి మహిళకు సారే-చీర పంపిణీ :** 18 ఏళ్ల పైబడిన ప్రతి మహిళకు రాష్ట్ర ప్రభుత్వం సిరిసిల్లలో తయారైన నాణ్యమైన చీరలను అందజేస్తోందని పేర్కొన్నారు. మహిళల ఐక్యతకు, స్వయం బలానికి చిహ్నంగా ఇందిరమ్మ చీరలు నిలుస్తాయని మంత్రి అభిప్రాయపడ్డారు.

**మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం :** మహిళల్లో ఆర్థిక స్వావలంబన పెంచేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున పథకాలను తీసుకొచ్చిందని చెప్పారు. "పెట్రోల్ బంకులు, సోలార్ పవర్ ప్లాంట్లు, ఆర్టీసీ బస్సుల యాజమాన్యంతో మహిళలు ఆర్థికంగా బలపడుతున్నారు. వడ్డీలేని రుణాలు, స్వయం సహాయక కార్యక్రమాలు మహిళలకు బలాన్నిస్తున్నాయి" అని పేర్కొన్నారు.

**వైద్య శిబిరాల ఏర్పాటు :** ఇటీవల ఎల్కతుర్తిలో వైద్య శిబిరాలు నిర్వహించామని, త్వరలో భీమదేవరపల్లిలో కూడా విస్తృత స్థాయిలో క్యాంపులను ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఎంఎన్జే క్యాన్సర్ ఆసుపత్రి ద్వారా క్యాన్సర్ స్క్రీనింగ్, లయన్స్ క్లబ్ సహకారంతో కంటి పరీక్షలను నిర్వహించనున్నట్లు తెలిపారు.

**విద్యే అభివృద్ధికి మూలాధారం :** ఇళ్లలో ఉన్నత చదువులు చదివినవారితోనే కుటుంబాలు ఎదుగుతున్నాయని సర్వేలో వెల్లడైన విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. "మీరు తిన్నా తినకున్నా మీ పిల్లల చదువును రాజీపడకండి. వారి విద్యే మీ ఇంటి భవిష్యత్తు" అని మహిళలకు సందేశం ఇచ్చారు.

**సెరికల్చర్ హబ్ అభివృద్ధికి చర్యలు :** భీమదేవరపల్లి-ఎల్కతుర్తి ప్రాంతాలు ఒకప్పుడు సెరికల్చర్ హబ్గా పేరుపొందాయని, తిరిగి ఆ ప్రతిష్ఠను తీసుకొచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. మహిళలు ప్రతి రంగంలో రాణిస్తేనే కుటుంబాలు ఎదుగుతాయని చెప్పారు.

**సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు :** స్యాలర్లకు సౌకర్యంగా ఉండేందుకు భీమదేవరపల్లి-ఎల్కతుర్తి మధ్య సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశామని మంత్రి వెల్లడించారు. మహిళా సంఘాలు ఇంటింటికీ వెళ్లి బొట్టు పెట్టి సారే పంపిణీ చేయాలని కూడా సూచించారు.



**మహిళల కోసం వినూత్న పథకాలు :** జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ కార్యక్రమంలో మాట్లాడిన కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జిల్లాలో మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం సెరికల్చర్ యూనిట్లను మహిళా సమాఖ్యల ద్వారా ప్రారంభిస్తున్నామని తెలిపారు. '18 ఏళ్ల పైబడిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలను అందజేయడం మా ప్రభుత్వం తీసుకున్న ప్రతిష్ఠాత్మక కార్యక్రమం" అని పేర్కొన్నారు.

**చీరల పంపిణీ :** ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన మహిళా సంఘాల సభ్యులకు మంత్రి పొన్నం ప్రభాకర్, కలెక్టర్ స్నేహ శబరీష్ చేతుల మీదుగా ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీఆర్డీఓ మేన శ్రీను, తహసిల్దార్ రాజేష్, ఎంపీడీవో వీరేశం, ఎల్కతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ సంతాజీ, వైస్ చైర్మన్ స్రవంతి, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మరింత సమయం కావాలి

**తెలంగాణ స్పీకర్‌కు ఎమ్మెల్యే దానం నాగేందర్ లేఖ**



తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్కు ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ లేఖ రాశారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్కు సంబధించి తనకు ఇచ్చిన నోటీసుకు సమాధానం తెలిపేందుకు మరింత గడువు కావాలని కోరారు. ఇప్పటికే రెండు సార్లు దానం నాగేందర్కు స్పీకర్ నోటీసులు ఇచ్చారు. భారత రాష్ట్ర సమితి నుంచి కాంగ్రెస్లోకి చేరారని ఆరోపణలు ఎదుర్కొంటున్న 10 మంది శాసనసభ్యులకు స్పీకర్ గతంలో నోటీసులు జారీ చేయగా.. సమాధానం ఇచ్చిన 8 మందిపై విచారణ జరిగింది. దానం నాగేందర్, కడియం శ్రీహరి మాత్రం నోటీసులపై స్పందించేందుకు మరింత గడువు కావాలని కోరుతున్నారు.

## చేనేత కార్మికులు దుర్భర జీవితాలను గడుపుతున్నారు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్రంలో చేనేత కార్మికులు దుర్భర జీవితాలను గడుపుతున్నారని, తక్షణం ప్రభుత్వం వారిని ఆదుకోవాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. పెండింగ్ సబ్సిడీలు తొందరగా రిలీజ్ చేయాలన్నారు. జాగృతి జనంబాట కార్యక్రమంలో భాగంగా వనపర్తి జిల్లా కొత్తకోట కు చేరుకున్న కవిత చేనేత కార్మికులతో మాట్లాడి చీరలు, వస్త్రాలు నేయడం గురించి తెలుసుకున్నారు. నాగరికత ఉందా లేదా అంటే మనిషి బట్ట కట్టుకున్నాడా లేడా అని చూస్తారు. అలాంటి బట్టను నేసే చేనేత కార్మికులు దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నారు. తెలంగాణలోనే కాదు భారత దేశంలో మొత్తంలో వారి పరిస్థితి దయనీయంగా ఉంది. తెలంగాణ ఏర్పడిన తర్వాత కేసీఆర్ గారు వారికి పెన్షన్, నూలుకు సబ్సిడీ ఇచ్చారు. కానీ కాంగ్రెస్ వచ్చాక సబ్సిడీ ఆపేశారు.. పెండింగ్ సబ్సిడీలు తొందరగా రిలీజ్ చేయాలి. వారికి ప్రోత్సాహం అందిస్తూ, లోన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నా. బీసీల్లో అందరి కన్నా కూడా పద్మశాలి జనాభా ఎక్కువగా ఉంటుందంటారు. కానీ వారికి ఏ రాజకీయ పార్టీ కూడా ప్రాధాన్యం ఇవ్వటం లేదు. కొత్త కోట చేనేత కళాకారుల కష్టం చూశాను. బట్ట తయారీలో చాలా కష్టపడుతున్నారు. వారిని ఆదుకునే బాధ్యత ప్రభుత్వంపై ఉంది. జాగృతి తరఫున కూడా సహకారం అందిస్తాం.

# ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కాన్వాయ్‌కు తప్పిన పెను ప్రమాదం

- ఎదురుగా వచ్చిన ప్రైవేట్ కార్లు.. అదుపుతప్పిన వాహనాలు
- మొత్తం ఐదు కార్లు ధ్వంసం.. స్వల్ప గాయాలతో పలువురు
- ట్రాఫిక్‌కు అంతరాయం.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు



తెలంగాణ బ్యూరోప్రతినిధి : జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం పూడూరు గ్రామ శివారులో ఆదివారం మధ్యాహ్నం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కాన్వాయ్కు పెను ప్రమాదం తప్పింది. కొండగట్టు ఆంజనేయస్వామి దర్శనార్థం కరీంనగర్ నుంచి కాన్వాయ్తో బయలుదేరిన ఎమ్మెల్యే వాహనాలు పూడూరు మలుపు వద్దకు చేరుకున్న సమయంలో ఈ ఘటన జరిగింది. కరీంనగర్-జగిత్యాల ప్రధాన రహదారిపై వేగంగా సాగుతున్న కాన్వాయ్కు ఎదురుగా జగిత్యాల వైపు నుంచి హైదరాబాదుకు వెళ్తున్న మూడు ప్రైవేట్ కార్లు వరుసగా వచ్చాయి. ఈ క్రమంలో పూడూరు మలుపు వద్ద కాన్వాయ్లోని ఒక కారు అదుపు కోల్పోయి ముందున్న ప్రైవేట్ కారును ఢీకొట్టింది. ఢీకొట్టబడిన కారుతో పాటు దాని వెనుక వస్తున్న మరో రెండు కార్లు కూడా ఒకదానికొకటి ఢీకొని తీవ్రంగా దెబ్బతిన్నాయి. కాన్వాయ్లో ముందున్న వాహనం ఢీకొట్టడంతో, వెనుక వస్తున్న ఎమ్మెల్యే కాన్వాయ్కు చెందిన మరో రెండు కార్లు బ్రేక్ వేయలేకపోయి ఇప్పటికే ఆగి ఉన్న వాహనాలను వెనుక నుండి ఢీకొట్టాయి. దీంతో మొత్తం ఐదు కార్లు-కాన్వాయ్కు చెందిన మూడు వాహనాలు, ప్రైవేట్ కార్లు రెండు పాక్షికంగా దెబ్బతిన్నాయి. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రయాణిస్తున్న వాహనం స్వల్పంగా దెబ్బతిన్నప్పటికీ, ఆయన పూర్తిగా సురక్షితంగా బయటపడ్డారు. అయితే కాన్వాయ్లో ఉన్న కొంతమంది సిబ్బందికి, ప్రైవేట్ కారుల్లో ఉన్న ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. వారిని తక్షణమే సమీప ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. ప్రమాదం కారణంగా కరీంనగర్-జగిత్యాల జాతీయ రహదారిపై భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. సమాచారంతో వెంటనే ఘటనాస్థలానికి చేరుకున్న కొడిమ్యాల పోలీసులు సహాయక చర్యలు ప్రారంభించారు. ధ్వంసమైన వాహనాలను రహదారి నుండి తొలగించి, ట్రాఫిక్ను పునరుద్ధరించారు. ప్రాథమిక విచారణ ప్రకారం, అతి వేగం, అజాగ్రత్త కారణంగా ఈ ప్రమాదం జరిగినట్టు పోలీసులు భావిస్తున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## బీసీలను నమ్మించి చెవిలో పువ్వు పెట్టారు వేముల రామకృష్ణ ఫైర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు న్యాయం చేయక పోతున్నదని తీవ్రంగా మండిపడ్డ అఖిల బీసీ సంక్షేమ సంఘం నాయకుడు వేముల రామకృష్ణ ఆదివారం వినూత్న నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. రెండు సంవత్సరాలుగా ప్రభు త్వము బీసీలను నమ్మించి "చెవిలో పువ్వు పెట్టింది" తప్ప అసలు హక్కులు ఇవ్వలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రామకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులు, యువకులతో కలిసి చెవిలో పూలు పెట్టుకొని, నల్ల కండువాలు కప్పుకొని నిరసన తెలిపారు. జీవో 46 ద్వారా బీసీలకు ద్రోహం చేసిన ప్రభుత్వంపై ఆగ్రహంతో జీవో ప్రతులను చించేశారు.

**రెండు సంవత్సరాల కాలయాపనపై మండిపాటు :** "బీసీ వాటా కల్పిస్తామని హామీ ఇచ్చి ప్రభుత్వం మాట తప్పింది. 42 శాతం రిజర్వేషన్ల విషయంలో రాష్ట్రానికి చిత్తశుద్ధి లేదు. కులగణన లెక్కలు బయటపెట్టే ధైర్యం చేయడం లేదు" అని రామకృష్ణ విమర్శించారు.

**అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లరని ఆరోపణ :** బీసీలకు న్యాయం చేయాలంటే కేంద్రాన్ని ఒత్తిడి చేయాలని రామకృష్ణ స్పష్టం చేశారు. "అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లడం లేదు కంద్ర నాయకులను కలిసి ఒత్తిడి చేయడం లేదు ఇండియా బ్లాక్లో 200కి పైగా ఎంపీలు ఉన్నా పార్లమెంట్లో బీసీల సమస్యపై ఒక్కరూ మాట్లాడడం లేదు" అని ఆయన అసహనం వ్యక్తం చేశారు.

**పార్లమెంట్ సమావేశాలను స్తంభింప చేయాలని డిమాండ్ :** బీసీ రిజర్వేషన్ల విషయంలో నిజమైన చిత్తశుద్ధి ఉంటే రాబోయే పార్లమెంట్ సమావేశాలను స్తంభింప చేయాలని రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈ నిరసనలో బీసీ విద్యార్థులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జీవో 46తో బీసీలకు రాజకీయ సమాధి

- సర్పంచ్ ఎన్నికలలో జరుగుతున్న అన్యాయంపై రగులుతున్న బీసీలు
- జీవో నెంబర్ 46 రద్దు చేసే వరకు ప్రభుత్వంపై బీసీల పోరాటం ఆగదు
- బీసీలకు అన్యాయం చేసిన ప్రభుత్వాలపై బీసీల తిరుగుబాటు తప్పదు
- జీవో నెంబర్ 9 విడుదల చేసిన ప్రభుత్వమే ఇప్పుడు 46 విడుదల చేసి బీసీలకు ద్రోహం చేసింది
- జీవో నెంబర్ 66 ప్రతులను చించి నిరసన సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీసీ రిజర్వేషన్ తగ్గిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 46 ను తక్షణమే రద్దు చేయాలని లేని పక్షంలో బీసీల ఆగ్రహానికి రాష్ట్ర ప్రభుత్వం గురి కావాల్సి వస్తుందని బిసి జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 46 ను వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా జీవో ప్రతులను దగ్ధం చేయాలని బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు నేడు హైదరాబాదులోని అంబర్ పేట లో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహం ముందు బీసీ జేఏసీ ఆధ్వర్యంలో జీవో నెంబర్ 46 ప్రతులను బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ గుజ్జ కృష్ణా, కో చైర్మన్ కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్ లతో కలిసి జీవో నెంబర్ 46 ప్రతులను జాజుల శ్రీనివాస్ గౌడ్ చించి వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మాట్లాడుతూ కాంగ్రెస్, బిజెపి పార్టీలు చీకటి ఒప్పందం వల్లనే ఆగమేగాలతో జీవో నెంబర్ 46 తీసుకువచ్చిందని, తెలంగాణ రాష్ట్రంలో అధిక శాతం రెడ్లను సర్పంచులుగా చేయడానికి కోసం అగ్రకుల నాయకులు కుట్రలు కుతంత్రాలు చేస్తు బీసీలను రాజకీయంగా అణిచివేయాలని చూస్తున్నారని ఆయన మండిపడ్డారు. అసెంబ్లీలో బిల్లులు పెట్టి చట్టం చేసే సందర్భంలో మద్దతిచ్చిన రెండు పార్టీలు ఇప్పుడు మాట మార్చి బీసీలకు ద్రోహాన్ని తలపెట్టాయని కేంద్ర మంత్రులు ముఖ్యమంత్రులు లతోపాటు రాష్ట్ర సర్పంచులు కూడా అగ్రకులాలకే కట్ట పెట్టాలని కుట్ర తోనే 42% రిజర్వేషన్లకు ఆమోదం తెలపలేదని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 46 తో జనాభాలో 60 శాతం ఉన్న బీసీలకు కేవలం రాష్ట్రవ్యాప్తంగా బీసీలకు 18 శాతం రిజర్వేషన్లు మాత్రమే వర్తిస్తాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వంలా బీసీ వ్యతిరేక వలన ఈరోజు తెలంగాణలో బీసీలు రాజకీయ సమాధి జరుగుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. బీసీల కోసమే మేము ఉన్నానంటూ చెప్తూ వస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రాత్రికి రాత్రి జీవోను తెచ్చి బీసీల జీవితాలను చీకట్లోకి నెట్టివేసిందని ఆయన మండిపడ్డారు. బీసీ రిజర్వేషన్లపై కేంద్ర ప్రభుత్వం పై పోరాడకుండా బీసీలకు సమాధానం చెప్పకుండా ఎందుకు పారిపోతుందని ఆయన ప్రశ్నించారు జీవో నెంబర్ 9 ద్వారా బీసీలకు వేల గ్రామపంచాయతీలు రిజర్వేషన్ అయ్యాయని, బీసీ రిజర్వేషన్ కాబడిన గ్రామపంచాయతీల బీసీ నేతల సంతోషం జీవో నెంబర్ 46 తో బీసీల రాజకీయ సమాధి జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జీవో నెంబర్ రద్దు చేసే వరకు బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ పద్ధతి కల్పించే వరకు గల్లి నుంచి ఢిల్లీ దాకా పోరాటాన్ని ఆపేది లేదని శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యాంకుర్మా, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్, బీసీ విద్యార్థి జేఏసీ చైర్మన్ బొల్లెపల్లి స్వామి, రాష్ట్ర నాయకులు నందగోపాల్, ఉదయనేత, గూడూరు భాస్కర్ మీరు, సత్య రాజు గౌడ్, బూర శీను, మధు యాదవ్, తాంపాటి వెంకట్, గుంటి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రీమిథాన్" ఫీచర్డ్ 3కే, 5కే, 10కే రన్

- 800 గ్రాముల బరువుతో జన్మించిన చిన్నారులకు చేయూత
- పాల్గొన్న పలువురు ప్రముఖులు.. ఆర్థిక సహాయానికి హామీ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ వ్యాప్తంగా కేవలం 800 గ్రాముల బరువుతో జన్మించిన, ఇతర వ్యాధిగ్రస్థ శిశువుల సహాయం కోసం ఎస్బీఐ, పలు స్వచ్ఛంద సంస్థలు, ప్రైవేట్ ఆసుపత్రుల ప్రముఖులు ముందుకు వచ్చారు. ' ప్రిమిథాన్ ' పేరుతో 3 కే, 5 కే, 10 కే రన్ పరుగు పందెం నిర్వహించడం ద్వారా వచ్చిన నిధులను బరువు తక్కువ గల శిశువుల ఆరోగ్యం కోసం వినియోగించనున్నారు. ఆ శిశువులకు ఆర్థిక సహాయం అందించేందుకు రాయదుర్గంలోని టి-వర్క్స్ ఎక్స్ట్రా మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ పరుగు పందెం నిర్వహించగా , స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తో పాటు నాట్కో ఫార్మా రెయిన్బో చిల్డ్రన్స్ హాస్పిటల్, బజాజ్ ఎలక్ట్రానిక్స్ తదితర సంస్థలు పరుగు పందెం విజేతలకు బహుమతులు ఇచ్చేందుకు ముందుకు వచ్చాయి.

కాగా ఈ రన్లో ఫీనిక్స్ గ్రూప్ సీఎండీ సురేష్ చుక్కపల్లి, రెయిన్బో చిల్డ్రన్స్ హాస్పిటల్ ఎండీ డాక్టర్ దినేష్ చిర్లా, సుఖి బిల్డర్స్ సీఎండీ సంతోష్ కెన్నెడీ , బీనా కెన్నెడీ, ప్రీమియర్ ఎనర్జీస్ సీఎండీ సురేందర్ పాల్ సలుజా, అన్విష్ కుమార్ వంటి ప్రముఖులు కూడా పాల్గొని ప్రిమిథాన్ కు జోడింపునిచ్చారు. వీరు కూడా వ్యాధిగ్రస్థ శిశువులకు ఆర్థిక సహాయం చేసేందుకు సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ట్రా మైల్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ నితాషా బగ్గా మాట్లాడుతూ ప్రీమిథాన్ కేవలం ఒక పరుగు మాత్రమే కాదని, తక్కువ బరువు శిశువులకు భరోసా కల్పించే ఉద్యమం అని అన్నారు. వ్యాధిగ్రస్థ శిశువుల జననం, బరువు వృద్ధి చెందడానికి వారికి రాష్ట్రంలోని ప్రజలు, ప్రముఖుల మద్దతు కల్పించేందుకు పరుగు పందెం నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. ఈ క్రమంలోనే ప్రీమిథాన్ పేరుతో నిర్వహించామన్నారు.

# మత్స్య కారుల అభివృద్ధికి కృషి

**మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి**

**వరంగల్‌లో చేపలు అమ్మే మహిళలతో ఆప్యాయ పలకరింపు**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : మత్స్య కారుల అభివృద్ధికి కృషి చేస్తానని మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి హామీ ఇచ్చారు. ఆదివారం నాడు వరంగల్ లో రోడ్డు పై చేపలు విక్రయిస్తున్న మహిళలను ఆప్యాయంగా పలకరించారు. వరంగల్ కు విచ్చేసిన మంత్రి మార్గమధ్యంలో చేపలు అమ్ముకుంటున్న వారిని చూసి తన కాన్వాయ్ ను ఆపి వారి దగ్గరికి వెళ్లి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. చేపల వ్యాపారం ఎలా ఉంది అని, ధర ఎలా పలుకుతుంది? మీకు గిట్టుబాటు అవుతుందా అని ఆరా తీశారు. మత్స్యకారుల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని వారికి తెలిపారు. ఒక సాధారణ పౌరుడి లాగా వచ్చి తమను పలకరించి నందుకు చేపలు అమ్మే మహిళలు ఆనందంతో ఉప్పొంగిపోయారు. ఇది చూసిన అక్కడి ప్రజలు మంత్రిపై ప్రశంసల జల్లు కురిపించారు.

# దేశంలో హైదరాబాద్ సంస్థానాన్నికలిపిన ఘనత పటేల్‌దే

- సికింద్రాబాద్‌లో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా యూనిటీ మార్చ్ నిర్వహణ
- పెద్ద ఎత్తున తరలివచ్చిన హిందూ బంధువులు
- సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయ సాధన కోసం కృషి చేయాలి : కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని సికింద్రాబాద్ సీతాఫల్మండిలో నిర్వహించిన కార్యక్రమం ఘనంగా జరిగింది. సీతాఫల్మండి శివాజీ విగ్రహం వద్ద ప్రారంభమైన ర్యాలీ, చిలకలగూడ గాంధీ విగ్రహం వద్ద ముగిసింది. ఈ సందర్భంగా కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో నలభై లక్షల కాదు నాలుగు కోట్ల ప్రజలు తమ హృదయాల్లో నిలుపుకోవలసిన వ్యక్తి ఎవరంటే.. ఆ మొదటి వరుసలో నిలిచే వ్యక్తి భారత ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ గారే అని అన్నారు. తెలంగాణకు, హైదరాబాద్ సంస్థానానికి, ఈ నేల ప్రజలకు సర్దార్ పటేల్ గారి కంటే గొప్ప సేవ చేసిన నాయకుడు లేరు. ఆ రోజుల్లో గ్రామీణ తెలంగాణ అంతటా రజాకార్లు సాగించిన హత్యాకాండ, వేలాది మంది హిందువులపై జరిగిన దారుణాలు, మహిళలపై జరిగిన అమానవీయ వేధింపులుఇది మన చరిత్రకు తెలిసిన వాస్తవం. ఆ దుస్థితి నుండి మనలను విముక్తి చేసిన మహానుభావుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ గారే అని గుర్తు చేశారు. ఆపరేషన్ పోలో ద్వారా హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో ఐక్యం చేసి, మన తెలంగాణకు నిజమైన స్వేచ్ఛను అందించిన నాయకుడు ఆయనే. దేశ నిర్మాణంలో కూడా సర్దార్ పటేల్ గారు అపూర్వమైన పాత్ర పోషించారు. స్వాతంత్ర్యం అనంతరం చిన్న చిన్న సంస్థానాలను, వందలాది రాజ్యాలను ఒకే భారత దేశంగా ఐక్యపరిచిన నాయకత్వం సర్దార్ పటేల్దే. ఈరోజు మనం ఒకటిగా ఉన్నామంటేఅది పటేల్ దూరదృష్టి, ధైర్యం, త్యాగం వల్లే. సాంస్కృతికంగా, ధార్మికంగా, భౌగోళికంగా ఎన్నో భిన్నత్వాలు ఉన్న దేశాన్ని ఐక్య భారతంగా తీర్చిదిద్దిన మహానుభావుడు సర్దార్ వల్లభాయ్ పటేల్. ఇలాంటి నాయకుడి 150వ జయంతి సందర్భంలో, వారి త్యాగాలు, వారి ఆలోచన విధానం, వారి భారతసంకల్పంయిఈ భావితరానికి తప్పకుండా తెలియాలి, అందరికీ చేరాలి. సర్దార్ వల్లభాయ్ పటేల్ కు సమానమైన వ్యక్తి తెలంగాణ చరిత్రలో లేరని చెప్పడం అతిశయోక్తి కాదు.

ఈ నేల, ఈ ప్రాంత ప్రజల భవిష్యత్తు కోసం ఆయన చేసిన సేవలు, తీసుకున్న చారిత్రక నిర్ణయాలు అపూర్వమైనవి. ఆపరేషన్ పోలో ద్వారా అప్పటి హైదరాబాదు సంస్థానా న్ని విముక్తి చేసి, మన తెలంగాణను భారతదేశంలో సక్రమంగా ఐక్యపరిచిన మహాను భావుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ గారు. ఆయన చర్యల వల్లే నేడు మనం స్వేచ్ఛగా, ప్రజాస్వామ్య భారతదేశంలో భాగస్వాములమ య్యాం. అందుకే సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాలను మన తెలంగాణ ప్రతి అంగణంలో, ప్రతి గ్రామంలో, ప్రతి పాఠశాలలో, ప్రతి కార్యాలయంలో ఘనంగా నిర్వహించుకోవడం మన అందరి బాధ్యత. ఈ వేడుకలు కేవలం జయంతి కార్యక్రమాలు మాత్రమే కాదు పటేల్ త్యాగం, నాయకత్వం, ధైర్యసాహసం భావితరాలకు చేరేలా చేయడానికి ఒక అవకాశమూ అని అన్నారు.



"హృదయం విన్నప్పుడు మాటలు పువ్వులా వికసిస్తాయి."
- సి. నారాయణ రెడ్డి



"భావోద్వేగం శ్రావ్యతను కనుగొన్నప్పుడు పాట జీవితంగా మారుతుంది."
- వేటూరి



"చరిత్ర మరచిపోయిన ప్రతి అడుగుజాడలోనూ ప్రతిధ్వనిస్తుంది."
- ఆరుద్ర



# శాంతి, ప్రేమ, నిస్వార్థ సేవల ప్రతిరూపం సత్యసాయి

- పుట్టపర్తికి రావడం దైవానుగ్రహం లేకుంటే అది సాధ్యం కాదు
- సేవ మానవత్వాన్ని కలుపుతుంది
- భారత ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్

శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి/పుట్టపర్తి మేజర్ న్యూస్: భగవాన్ సత్య సాయి బాబా శాంతి ప్రేమ స్వార్థ సేవలకు ప్రతిరూపమని మనమందరం ఇక్కడికి రావడం దైవానుగ్రహమని లేకుంటే అది సాధ్యం కాదని భారత ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ పేర్కొన్నారు. పుట్టపర్తిలో జరుగుతున్న భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శతజయంతి మహెూత్సవాలను పురస్కరించుకొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తిరుపతి గవర్నర్ ఇంద్రసేన్ రెడ్డి, మంత్రి నారా లోకేష్, తమిళనాడు మంత్రి శేగరబాబు, హైకోర్టు చీఫ్ జస్టిస్లు పాల్గొన్నారు. ఒక రాష్ట్రపతి మాట్లాడుతూ 1964%-%65 మధ్య తన కుటుంబానికి సాయి బాబా ఆశీస్సులు అందాయని తన చిన్ననాటి అనుభవాన్ని స్మరించుకున్నారు. తమిళమే తెలిసే తన అత్తయ్య ఒంటరిగా పుట్టపర్తికి వచ్చి 15 రోజులు ఉండి సాయి బాబా ఆశీస్సులు తీసుకురావడం, భగవాన్ యొక్క దైవిక శక్తికి నిదర్శనమని పేర్కొన్నారు. "ఇక్కడకు రావడం దైవానుగ్రహం లేకుండా సాధ్యం కాదు," అంటూ ఈ పవిత్రక్షేత్రాన్ని సందర్శించే అవకాశం వచ్చినందుకు అదృష్టంగా భావిస్తున్నానన్నారు. భగవాన్ సత్య సాయి బాబాను శాంతి, ప్రేమ, నిస్వార్థ సేవల ప్రతిరూపంగా అభివర్ణిస్తూ, లవ్ ఆల్, సర్వ్ ఆల్, హెల్ప్ ఎవర్, హర్ట్ నెవర్ వంటి బోధనలు ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందిని ప్రభావితం చేస్తున్నాయన్నారు. సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ దేశవ్యాప్తంగా అందిస్తున్న మహత్తర సేవలను ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. ఉచిత విద్య అందిస్తున్న సత్య సాయి విశ్వవిద్యాలయం, గ్రామీణ ఆరోగ్య సేవలు, ఉచిత గుండె శస్త్రచికిత్సలు, తాగునీటి ప్రాజెక్టులు, విపత్తు సహాయ కార్యక్రమాలు లక్షలాది మందికి జీవనాధారమవుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా తెలుగు గంగ ప్రాజెక్ట్ పునరుద్ధరణలో మరియు చెన్నైకు నిరంతర తాగునీరు అందించడంలో సాయిబాబా చేసిన సేవలను గుర్తుచేశారు. ప్రపంచం నేడు సంఘర్షణలు, ఒత్తిడితో నిండిన సమయంలో భగవాన్ బోధించిన ప్రేమ, ఐక్యత, సేవ వంటి విలువలు మరింత



అవసరమని వక్త స్పష్టం చేశారు. భగవాన్ మహాసమాధి తరువాత కూడా ఇక్కడికి వచ్చి సేవలో కొనసాగుతున్న భక్తులకు అభినందనలు తెలిపారు. సేవే మానవత్వాన్ని కలుపుతుంది. ప్రేమ ద్వేషాన్ని జయిస్తుంది. కుటుంబాల్లో, సమాజంలో, దేశంలో శాంతిని పెంపొందించడం మన బాధ్యత," అని పేర్కొంటూ భగవాన్ వారసత్వాన్ని కేవలం మాటల్లో కాదు, సేవలో కొనసాగించాలని పిలుపునిచ్చారు.




# ప్రభుత్వాలను మించి బాబా ట్రస్ట్ సేవలు

- ప్రేమతో భక్తులను గెలుచుకున్న మహనీయుడు సత్యసాయి
- తెలంగాణలోను సత్యసాయి జయంతిని అధికార దినంగా ప్రకటన
- తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

శ్రీ సత్యసాయిజిల్లాప్రతినిధి/ పుట్టపర్తి మేజర్ న్యూస్: ప్రభుత్వాలను మించి సత్యసాయి ట్రస్టు సేవలు అందిస్తోందని ప్రేమతో భక్తులను గెలుచుకున్న మహనీయుడు సత్యసాయి బాబా అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ, సాయిబాబా ప్రజల్లోనే దేవుడిని చూసారని, ప్రేమతో వారిని గెలుచుకున్నారని చెప్పి, "ప్రేమ ద్వారానే ఏదైనా సాధ్యమవుతుంది" అనే బాబా సందేశం యుగయుగాల పాటు ప్రజలకు స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు. బాబా భౌతికంగా లేకపోయినా, ఆయన ఆలోచనలు, సేవాస్ఫూర్తి ఈ శత జయంతి ఉత్సవాల్లో స్పష్టంగా ప్రతిబింబిస్తున్నాయని అన్నారు. సేవలతో ప్రజల్లో దేవుడైన బాబా సర్కార్ అందించలేని చోట కూడా బాబా ట్రస్ట్ చేపట్టిన సేవలు లక్షలాది మందికి జీవనాది అయ్యాయని ముఖ్యమంత్రి గుర్తుచేశారు.

**విద్యలో విప్లవం..... :** కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అందించడం ద్వారా బాబా ట్రస్ట్ లక్షలాది మంది జీవితాలను వెలుగులోకి తెచ్చిందని ముఖ్యమంత్రి అభినందించారు. ప్రభుత్వాలకు సరితూగే స్థాయిలో, మరికొన్ని సందర్భాల్లో వాటికి మించి సేవలను ట్రస్ట్ అందిస్తోందని అన్నారు. వైద్యంలో సాయిబాబా సేవలు ప్రాణాధారంగా ప్రభుత్వ వైద్య సేవలు అందని ప్రాంతాల్లో బాబా ఆసుపత్రులు అనేక మందికి ప్రాణదాయకమై మిలియన్స్ మంది జీవితాలను రక్షించాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ కారణంగానే ఆయన ఈ రోజున ప్రజల్లో "ప్రాణమిస్తే దేవుడు" అనే స్థానాన్ని పొందారని చెప్పారు. తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారాలు తెలంగాణలో పాలమూరు, ఆంధ్రప్రదేశ్లో అనంతపురం వంటి కరువు ప్రాంతాల్లో, ప్రభుత్వాలు కూడా సాధించలేని తాగునీటి సమస్యలను బాబా ట్రస్ట్ పరిష్కరించిందని ఆయన గుర్తుచేశారు. రెండు తెలుగు రాష్ట్రాలపాటు తమిళనాడులోనూ బాబా సేవలు విస్తరించాయని తెలిపారు.

**ప్రపంచానికి చేరిన సేవా సందేశం :** "మానవ సేవే మాధవ సేవ" అనే బాబా సిద్ధాంతం కేవలం బోధనే కాదు, నమ్మకంగా, అమల్లోనూ నిలిచిందని ముఖ్యమంత్రి అన్నారు. భారతదేశాన్ని దాటి 140 దేశాలకు బాబా సేవలు విస్తరించడాన్ని ఆయన విశేషంగా అభినందించారు.

**జయంతిని తెలంగాణాలో అధికారికంగా ప్రకటన.... :** ప్రభుత్వం పూర్తి సహకారం తెలంగాణ ప్రభుత్వం కూడా సాయిబాబా శత జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నట్టు ముఖ్యమంత్రి ప్రకటించారు. బాబా సేవా కార్యక్రమాలను విస్తరించేందుకు, ఆయన సిద్ధాంతాలను ప్రతి ఇంటికీ చేరవేయడానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ తోడ్పడుతుందని తెలిపారు.

# మానవ రూపంలో మనం చూసిన దైవమే సత్యసాయి

- పుణ్యభూమిలో ఒక లక్ష్యం కోసం సత్యసాయి అవతరించారు
- జ్ఞానాన్ని బోధించి సన్మార్గాన్ని చూపించారు
- ప్రశాంతి నిలయం ఓ ఎనర్జీ సెంటర్
- సాయిబాబా శతజయంతోత్సవాలలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి/పుట్టపర్తి మేజర్ న్యూస్: పుట్టపర్తి అనే పుణ్యభూమిలో ఒక లక్ష్యం కోసం సత్యసాయి అవతరించారని, దేవుడు ఎక్కడో ఒక చోట అవతరిస్తాడని సత్యసాయి ఈ పుణ్యభూమి నేర్చుకోవడం అదృష్టమని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉద్బోధించారు. ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి హిల్ వ్యూ స్టేడియంలో శత జయంతి వేడుకల్లో చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1926 నవంబర్ 23వ తేదీన భగవాన్ శ్రీ సత్యసాయి ఈ పుణ్యభూమిలో ఒకలక్ష్యం కోసం అవతరించారు. ఈ పవిత్ర నేలపై 86 ఏళ్లు తన జీవనప్రయాణాన్ని సాగించి భగవాన్ సాయి సిద్ధాంతాన్ని ప్రపంచానికి అందించారు. జ్ఞానాన్ని బోధించి సన్మార్గం చూపించిన మహనీయుడు బాబా అన్నారు. సమాజ సేవ, సమస్యకు పరిష్కారం, ఆధ్యాత్మిక భావన, ప్రశాంత జీవనం, ముక్తిమార్గంతో కోట్ల మంది జీవితాలను ప్రభావితం చేశారు. 1940 మే 23న సత్యసాయి వయసు 14 ఏళ్లు...అప్పుడే ఆయన సత్యనారాయణరాజుగా ఉన్న పూర్వాసన నామాన్ని వదలుకుని సత్యసాయిగా సాక్షాత్కరించారన్నారు. దేవుళ్లు ఎక్కడో ఒకచోట అవతరిస్తారు. శ్రీ సతస్యాయి ఈ పుణ్యభూమిని ఎంచుకున్నారన్నారు. మావన రూపంలో మనం చూసిన దైవమే సత్యసాయి బాబా అని శత జయంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకోవడం అందరి అదృష్టం అన్నారు. లవ్ ఆల్, సర్వ్ ఆల్వ్..హెల్ప్ ఎవర్, హర్ట నెవర్ అని సత్యసాయి బోధించారన్నారు. 1960లో బాబా స్థాపించిన సత్యసాయి సంస్థలతో సేవలకు రూపం వచ్చిందని విశ్వశాంతి, విశ్వ సౌభాగ్యం, సకల జనుల సంక్షేమాన్ని కోరుకున్నారన్నారు. భగవాన్ మనోదర్శనం ద్వారా దేశ విదేశాల నుంచి సంపన్నులు, ప్రముఖులు వచ్చి ఆయన సేవా మార్గాన్ని అనుసరించడం ఈ పుణ్యభూమికి దక్కిందన్నారు. బాబా లేకపోయినా ఆయన నింపిన స్ఫూర్తి ఉంది.

**ప్రశాంతి నిలయం ఒక ఎనర్జీ సెంటర్..... :** ప్రశాంతి నిలయం ఒక ఎనర్జీ సెంటర్ గా నిలిచిందన్నారు. శతజయంతితో పాటు ఈ రోజు మరో విశిష్టత ఉంది. ఈ ప్రశాంతి నిలయం నిర్మించి నేటికి 75 ఏళ్లు. ఆధ్యాత్మిక సంబరాలకు ఈ నిలయం వేదికైంది. భక్తుల బాధలకు, కష్టాలకు పరిష్కారం చూపే నిలయంగా మారడం భక్తుల అదృష్టం అన్నారు. 102 సత్యాసాయి పాఠశాలల్లో 60 వేలమంది విద్యార్థులు చదవుకుంటున్నారు.. వారికి ఉచిత విద్య అందిస్తున్నారు. ట్రస్ట్ ఆస్పత్రుల ద్వారా 3 వేల మందికి ప్రతిరోజూ వైద్య సేవలు అందిస్తున్నారు. దాహార్తిని తీర్చడానికి రూ.550 కోట్లతో ఏపీ, తెలంగాణ, తమిళనాడులో 16 వందల గ్రామాల్లో 30 లక్షల మందికి పైగా నీరు అందించడం జరుగుతుందన్నారు. సత్యసాయి ట్రస్ట్ 140 దేశాలు, 2 వేల కేంద్రాల్లో విస్తరించింది. సత్యసాయి ఇంటర్నేషన్ ఆర్గనేజేషన్ 10 జోన్లుగా ప్రపంచ దేశాల్లో సాయి సిద్ధాంతాన్ని, సేవలను ముందుకు తీసుకెళ్తోందన్నారు. తాను చాలా గర్వపడుతున్నా... సత్యసాయికి ఈ రోజు 7.50 క్షల మంది సేవా సభ్యులు అందిస్తున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం కూడా అధికారికంగా నిర్వహిస్తున్నందుకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని అభినందిస్తున్నానన్నారు. వసుధైక కుటుంబం భారతీయులకు మూలం. సత్యసాయి బోధనల ద్వారా దాన్ని నిలబెట్టుకుందాం అని ఆయన పిలుపునిచ్చారు.






# ఆడబిడ్డలకు కష్టం వస్తే ఆదుకుంటా

- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం
- మహిళా సంఘాలకు 10 ఏళ్లు వడ్డీలేని రుణాలు
- పెట్రోల్ బంకులు , సోలార్ ప్లాంట్లు ,బస్సులు ఇస్తున్నాం
- తెల్ల రేషన్ కార్డు ఉన్న అందరికీ చీరల పంపిణీ : మంత్రి పొన్నం ప్రభాకర్

తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినట్లు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుతో ముందుకు సాగుతుందని తెలిపారు. ఆదివారం కోహెడ మండల కేంద్రంలో రైతు వేదిక వద్ద ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమావతి, సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, కోహెడ మార్కెట్ కమిటీ చైర్మన్ నిర్మల జయరాజ్,డీఆర్డివో జయదేవ్,ఆర్డీవో రామ్మూర్తి,ఇతర ముఖ్య నేతలు ,అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం లో అధికారంలోకి రాగానే అనేక కార్యక్రమాలు చేపట్టింది. మహిళా సంఘాలకు ఈ ప్రభుత్వం 10 సంవత్సరాలుగా లేని వడ్డీలేని రుణాలు ఇవ్వడం జరిగింది. మహిళా సంఘాలకు పెట్రోల్ బంకులు , సోలార్ ప్లాంట్ లు ,బస్సులు ఇవ్వడం జరుగుతుంది. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం మహిళలకు అనేక పథకాలు కార్యక్రమాలు అమలు చేస్తుంది. గ్రామాల్లో ఇంటింటికి వెళ్ళి బొట్టుపెట్టి మహిళా సంఘాల వాళ్ళు చీరలు సారే పంపిణీ పెడుతున్నారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న అందరికీ ఈ చీరలు పంపిణీ చేయడం జరుగుతుంది. మహిళలకు స్ఫూర్తిదాయకమైన పాట అలవర్చుకొని భవిష్యత్ లో ఆర్థిక వృద్ధి సాధించి మహిళలు ఉన్నత శిఖరాలకు ఎదగాలి. రాష్ట్రంలో ఎక్కడ మహిళా సంఘాల మీటింగ్ జరిగిన హుస్నాబాద్ స్టీల్ బ్యాంక్ ద్వారా ప్లాస్టిక్ రహిత నియోజకవర్గం గా మారిందని చెప్పండి. మండలానికి ఒక కాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ రాబోతుంది.. మండలానికి ఒక మెడికల్ కాలేజీ వచ్చి ఆరోగ్య పరీక్షలు చేస్తారు. కుల సర్వే లో కులం ,మతం రాజకీయాలు కాదు ఏ కుటుంబం అయితే విద్యలో మంచిగా ఉందో ఆ కుటుంబం లో పరిస్థితులు బాగున్నాయని అని తేలింది. ప్రభుత్వానికి ఆశీర్వాదం ఇవ్వండి మరిన్ని మంచి కార్యక్రమాలతో ముందుకు పోతాం..నాకు ఒక అక్క చెల్లె ఉన్నారు..మా ఆడబిడ్డలతో సమానంగా మిమ్మల్ని చూసుకుంటా.. మీకు ఏ కష్టం రానివ్వను . ప్రైవేట్ బస్సు ఈ మండలానికి రాకుండా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నాం.. పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. ప్రతి గ్రామాల్లో వాటర్ ప్లాంట్ ఏరోటి చేస్తాం. గౌరవెల్లి ప్రాజెక్ట్ ఒక్కో మెట్టు పూర్తి చేసుకొని ప్రాజెక్ట్ కంప్లీట్ చేసుకుంటున్నాం. కాలువల్లో భూములు కోల్పోతున్న వారికి ధన్యవాదాలు.. వారి త్యాగాలతో ప్రాజెక్ట్ పూర్తి అవుతుంది.

త్వరలోనే గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేసి ఈ ప్రాంతాన్ని సస్య శ్యామలం చేస్తాం.. మీకు అన్ని విధాలుగా అండగా ఉంటా అని మంత్రి పొన్నం పేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కే. హైమావతి మాట్లాడారు. మహిళలు శక్తి స్వరూపులు, ఎన్ని సమస్యలు ఉన్నా వాటిని ఎదుర్కొంటు స్వయం సహాయక సంఘాల ద్వారా సంఘటితమై ప్రభుత్వ సహకారంతో వ్యాపార రంగంలో కూడా రానిస్తున్నారు. ఇందిరా గాంధీ దృఢ సంకల్పంతో దేశం క్లిష్ట పరిస్థితిలో ఉన్న సమయంలో కూడా ఇతర దేశాలకు భయపడకుండా భారతదేశ దేశాన్నీ ముందుకు నడిపించారు. ఆమె స్ఫూర్తితో మహిళలు నీలో దాగి ఉన్న శక్తి ఉంది పూర్తిగా ఉపయోగించుకొని ఉన్నతంగా ఎదగాలి అని తెలిపారు.

# వచ్చేనెల 8, 9 తేదీలల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్

- రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలంలో " ఫ్యూచర్ సిటీ "
- ఏర్పాట్లను పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి
- పాసులు లేని వారికి ఎంట్రీ ఇవ్వొద్దని అధికారులకు ఆదేశం
- భారత్ ఫ్యూచర్ సిటీలో భాగంగానే దీని నిర్వహణ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : భారత్ ఫ్యూచర్ సిటీలో డిసెంబరు 8, 9 తేదీల్లో రెండు రోజులపాటు నిర్వహించే తెలంగాణ రైజింగ్-2047 గ్లోబల్ సమిట్కు అంతర్జాతీయ స్థాయిలో ఏర్పాట్లు చేయాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ సమ్మిట్కు ప్రపంచ వ్యాప్తంగా ప్రతినిధులు హాజరవుతారని, వివిధ దేశాల అంబాసిడర్లు కూడా పాల్గొనే అవకాశం ఉందని అందువల్ల ఇక్కడికి వచ్చే ప్రతినిధులకు ఎలాంటి ఇబ్బందులు రావొద్దని సూచించారు. ముఖ్యంగా పాస్లు లేకుండా ఎవరు ఎంట్రీ కావడానికి వీలు లేదన్నారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలంలోని ఫ్యూచర్ సిటీలో జరుగుతున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను ఆదివారం నాడు సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాట్లపై రివ్యూ నిర్వహించిన ముఖ్యమంత్రి అధికారులకు కీలక దిశానిర్దేశం చేశారు.

**పాస్లు లేకుండా ఎవరు ఎంట్రీ కావడానికి వీలు లేదు :** ఈ సమ్మిట్ కు పాస్లు లేకుండా ఎవరు ఎంట్రీ కావడానికి వీలు లేదని, సమ్మిట్కు సంబంధం లేని వారికి ఎట్టి పరిస్థితుల్లో ఎంట్రీ ఇవ్వకూడదని సీఎం ఆదేశించారు. శాఖల వారీగా పకడ్బందీగా అధికారులకు ఎంట్రీ ఉంటుందని ఏర్పాట్లను తాను ఎప్పటికప్పుడు పరిశీలిస్తానని చెప్పారు. పోలీస్లు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని పార్కింగ్కు ఇబ్బంది రావొద్దన్నారు.

బందోబస్తుకు వచ్చే పోలీస్ సిబ్బందికి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించాలని, సమ్మిట్కు హాజరయ్యే మీడియాకు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కాగా, రాష్ట్ర భవిష్యత్ చిత్రపటాన్ని ప్రపంచానికి చాటిచెప్పేలా, అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ సమ్మిట్ నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ప్రజా ప్రభుత్వం వచ్చి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా రెండు రోజుల పాటు ఈ వేడుకలను నిర్వహించనున్నట్టు ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది. తొలిరోజు రెండేళ్లలో ప్రభుత్వం సాధించిన విజయాలు, స్కీమ్లు వివరాలను ప్రదర్శించనున్నర్నా. ఈ ఈవెంట్ కు పారిశ్రామిక వేత్తలు, బడా కంపెనీల ప్రతినిధులు తరలిరానున్న నేపథ్యంలో పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తోంది.



## బీసీ సమాజాన్ని ప్రభుత్వం మోసం చేస్తోంది




తెలంగాణ బ్యూరో ప్రతనిధి : కామారెడ్డి డిక్లరేషన్ లో 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పి ప్రభుత్వం బీసీ సమాజాన్ని మోసం చేసిందని బీఆర్ఎస్ మాజీ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ ఆరోపించారు. ఈ క్రమంలో బీసీ నాయకత్వంతో నేడు తెలంగాణ భవన్లో సమావేశం నిర్వహించి కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు. ఆదివారం తెలంగాణ భవన్లో ఎమ్మెల్యే ముఠా గోపాల్, ఆనంద్ కుమార్ గౌడ్, రాజారామ్ యాదవ్ లతో కలిసి తలసాని మీడియా సమావేశం లో మాట్లాడారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ గెలిస్తే ఆరు నెలల్లోగా ఆ హామీని అమలు చేస్తామని హామీ ఇచ్చారు. సంవత్సరం తర్వాత కులగణ న అని భారీ మోసానికి తెరలేపారు . కులగణన ఎక్కడ కూడా సక్రమంగా జరిగిన దాఖలాలు లేవు. ముఖ్యమంత్రి గారే 62000 మంది లెక్క తేలలేదు అని అసెంబ్లీ సాక్షిగా చెప్పారు. మళ్లీ కులగణన చేసినా తప్పుడు లెక్కలతో సరిపెట్టారు. ఢీల్లీ లో జంతర్ మంతర్ దగ్గర ధర్నా చేశారు .అక్కడికి ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ముఖ్య నాయకులు ఎవరు రాలేదు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వీళ్ళు ఎవరు రాలేదు. ఆదరాబాదరాగా జీవో లు తీశారు .ఆది మేము చెల్లదు అంటే మీరు వ్యతిరేకిస్తున్నారు అన్నారు, మళ్ళీ ఇప్పుడు డ్రామాలు ఆడుతున్నారు. రెండేళ్లలో 20% కూడా చేయలేదు. ఎంబీసీ ల సంక్షేమాన్ని పర్యవేక్షించేందుకు ఎంబీసీ ని మంత్రి చేస్తామన్నారు. నేడు మేము తెలంగాణ భవన్ లో బీసీ లీడర్లు అందరం చాలా సిరియస్ గా చర్చ చేయబోతున్నాం. మేము అప్పుడే చెప్పినం చట్టపరంగా 42% అమలు అయితేనే మేము ఒప్పుకుంటామని చెప్పినం. అవసరమైతే భవిష్యత్తులో జిల్లాలలో కూడా ధర్నాలు చేపట్టబోతున్నాం. 70 సంవత్సరాల తర్వాత కూడా మా హక్కులు మాకు రాకపోతే బిక్షం ఎత్తుకోవాలా మేము? 2018లో పంచాయతీ రాజ్ చట్టం లో సవరణ తీసుకొచ్చి కేసీఆర్ మోసం చేసిండు అని చెప్పారు. మీకు వణుకు పుట్టిస్తాం. కేసీఆర్ ఆమరణ దీక్ష తో తెలంగాణ సిద్ధించిందని అందరికి తెలిసిందే. ఈ నెల 29 న తెలంగాణ భవన్ లో దీక్షా దివస్ కార్యక్రామాన్ని ఘనంగా జరుపుతాం . నేడు తెలంగాణ భవన్ లో పన్నెండు గంటలకు జరిగే బీసీ నాయకుల సమావేశానికి కేటీఆర్ ,హరీష్ రావు లు కూడా హాజరవుతారన్నారు.

# దాతృత్వం చాటుకున్న టీపీసీసీ చీఫ్

- గ్రామాభివృద్ధికి 11 ఎకరాల భూమి విరాళం
- ఇంటిగ్రేటెడ్ స్కూల్కు పది ఎకరాలు, సబ్ స్టేషన్కు ఎకరా భూమి విరాళం



తెలంగాణ బ్యూరోప్రతినిధి: టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ దాతృత్వం చాటుకున్నారు. గ్రామాభివృద్ధికి 11 ఎకరాల భూమి విరాళం గా ఇచ్చారు. తన స్వగ్రామం రహత్ నగర్లో అభివృద్ధి పనుల నిమిత్తం ఇచ్చేశారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్కు పది ఎకరాలు, సబ్ స్టేషన్కు ఎకరా తన స్వంత భూమిని విరాళంగా ఇచ్చారు. టెంపుల్ కారిడార్ ను తన గ్రామం మీదుగా మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలకు మహేష్ కుమార్ గౌడ్ ధన్యవాదాలు తెలిపారు.. నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలం స్వగ్రామమైన రహత్నగర్లో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. దీంతో గ్రామప్రజలు భారీ గజమాలతో సత్కరించారు. గ్రామంలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో రూ.50 లక్షలతో నిర్మిస్తున్న దుర్గాదేవి నూతన ఆలయ భూమి పూజలో పాల్గొన్న ఆయన అనంతరం మీడియాతో మాట్లాడారు. "బాల్యం తీపి గుర్తులను ఎప్పటికీ మరిచిపోలేను. తల్లిదండ్రులు చేసిన సేవల వల్లే నేను ఈ స్థాయికి వచ్చాను. పీసీసీ అధ్యక్షుడిని అవుతానని ఊహించలేదు. గ్రామంతో నా అనుబంధం చివరి శ్వాస వరకు కొనసాగుతుంది. గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తాను. గ్రామం మీదుగా వెళ్లే టెంపుల్ కారిడార్ రోడ్డు కోసం సీఎం, సంబంధిత మంత్రితో మాట్లాడి రూ. 380 కోట్లకు పైగా నిధులు మంజూరు చేయించడం జరిగింది. ఈ రహత్నగర్ టెంపుల్ కారిడార్ రోడ్తో కరీంనగర్-నిజామాబాద్ మధ్య సెంటర్ పాయింట్ అవుతుంది. గ్రామానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు ఉన్నత విద్య సౌకర్యాలు లభిస్తాయి. గ్రామ అభివృద్ధి చేయడం నా బాధ్యతగా భావిస్తున్నా అని మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు.

# ఐదుగురు ఎమ్మెల్యేలకు డీసీసీ పీఠాలు

- ఖమ్మం, కరీంనగర్, నిజామాబాద్ నగరాలకు తొలిసారిగా డీసీసీ అధ్యక్షులు
- పెండింగ్లో సంగారెడ్డి, రంగారెడ్డి జిల్లాల పదవులు
- 36 మంది డీసీసీ అధ్యక్షులను ప్రకటించిన కాంగ్రెస్ బడుగువర్గాలకు పెద్దపీట



తెలంగాణ బ్యూరోప్రతినిధి: బడుగువర్గాలకు పెద్దపీట వేస్తూ జిల్లా కాంగ్రెస్ కమిటీ(డీసీసీ)లకు కొత్త అధ్యక్షులను పార్టీ అధిష్ఠానం ప్రకటించింది. మొత్తం 36 మంది డీసీసీ అధ్యక్షుల పేర్లను ప్రకటించగా... వీరిలో ఐదుగురు ఎమ్మెల్యేలు, ఒక కార్పొరేషన్ ఛైర్మన్ ఉన్నారు. గతానికి భిన్నంగా ఈసారి ఖమ్మం, కరీంనగర్, నిజామాబాద్ నగరాలకు తొలిసారిగా డీసీసీ అధ్యక్షులను నియమించారు. ఖమ్మం డీసీసీకి దీపక్ చౌదరిని, కరీంనగర్కు అంజన్కుమార్ను, నిజామాబాద్కు బొబ్బిలి రామకృష్ణలను పార్టీ నియమించింది. ఈ మూడు జిల్లాల్లోని మిగతా ప్రాంతాలకు ఒక్కో డీసీసీ అధ్యక్షుడిని ఎంపిక చేశారు. సంగారెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా ఎవర్నీ నియమించకుండా పెండింగ్లో పెట్టారు. పదవుల భర్తీలో సామాజిక సమతౌల్యాన్ని పాటించడంతో పలువురు బడుగువర్గాల నేతలకు డీసీసీ పీఠాలు దక్కాయి. 15 మంది బీసీలను, ఐదుగురు ఎస్టీలను, ముగ్గురు ఎస్సీలను డీసీసీ అధ్యక్షులుగా నియమించారు. ఎస్టీల్లో లంబాడీ సామాజికవర్గానికి చెందిన ముగ్గురు, గోండు సామాజికవర్గానికి చెందిన ఇద్దరు ఉన్నారు. లంబాడీలకు మంత్రివర్గంలో చోటులేదని ఆ వర్గం నుంచి అభిప్రాయం వ్యక్తమవుతున్న నేపథ్యంలో పెద్దపీట వేశారు. ఇద్దరు ముస్లింలకు, ఓ క్రైస్తవ మైనార్టీ నేతకు డీసీసీ పదవి దక్కింది. తొలిసారి ఎమ్మెల్యేలుగా ఎన్నికైన మేడిపల్లి సత్యం (చొప్పదండి)ని కరీంనగర్కు, రాజ్ఠాకూర్ (రామగుండం)ను పెద్దపల్లికి, వెడ్మ బొజ్జు (ఖానాపూర్)ను నిర్మల్కు, చిక్కుడు వంశీకృష్ణ (అచ్చంపేట)ను నాగర్కర్నూల్కు, బీర్ల అయిలయ్య (ఆలేరు)ను యాదాద్రి భువనగిరి డీసీసీ అధ్యక్షులుగా పార్టీ ఎంపిక చేసింది. క్రిస్టియన్ ఆర్థిక సంస్థ ఛైర్మన్ కె.దీపక్జాన్ను సికింద్రాబాద్కు, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనారెడ్డిని వనపర్తి డీసీసీ అధ్యక్షుడిగా నియమించింది. మొత్తం 36 మంది డీసీసీ అధ్యక్షుల్లో ఐదుగురు మహిళలున్నారు. వారు అంక్షారెడ్డి (సిద్దిపేట), ఆత్రం సుగుణ (కుమురంభీం ఆసిఫాబాద్), తోట దేవిప్రసన్న (భద్రాద్రి), లకావత్ ధన్వంతి (జనగామ), భూక్యా ఉమా (మహబూబాబాద్). ప్రస్తుత సిద్దిపేట డీసీసీ అధ్యక్షుడు నర్సారెడ్డి కుమార్తె అంక్షారెడ్డిని ఆయన స్థానంలో నియమించడం గమనార్హం. నర్సారెడ్డిపై ప్రత్యర్థి వర్గం తీవ్ర ఆరోపణలు చేయడంతో పార్టీ క్రమశిక్షణ కమిటీ విచారణ చేస్తున్న నేపథ్యంలో ఈ మార్పు చేసినట్లు తెలుస్తోంది. డీసీసీ అధ్యక్షుల ఎంపిక నేపథ్యంలో ఏఐసీసీ నియమించిన పరిశీలకులు గత నెలలో క్షేత్రస్థాయిలో పర్యటించి... పార్టీ శ్రేణుల నుంచి అభిప్రాయాలు సేకరించారు. ఒక్కో డీసీసీకి సామాజికవర్గాల వారీగా ముగ్గురు నేతల పేర్లతో జాబితాను ఏఐసీసీకి వారు సమర్పించారు. అందులో నుంచి ఒక్కో పేరును అధికారికంగా ప్రకటించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. సంగారెడ్డి డీసీసీ అధ్యక్షురాలిగా మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి సతీమణి నిర్మల పేరు ప్రకటిస్తారని ప్రచారం జరిగినా జాబితాలో ఆ స్థానం లేకపోవడం గమనార్హం. ఇక రంగారెడ్డి జిల్లా నుంచి రాష్ట్ర మంత్రివర్గంలో ఎవరూ లేకపోవడం, డీసీసీ అధ్యక్ష పదవి భర్తీ కూడా దాంతో ముడిపడి ఉండటంతో ఎవరి పేరూ ప్రకటించలేదని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# టిమ్స్ను ప్రారంభిస్తారా? లేదా?

- అక్టోబర్ 23న ప్రారంభిస్తామని నెల కిందట మంత్రులే చెప్పారు
- ప్రభుత్వానికి మాజీ మంత్రి హరీష్ రావు సూటి ప్రశ్న



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : నెల రోజుల్లో టిమ్స్ సనత్ నగర్ ఆసుపత్రి నుంచి రోగులకు వైద్య సేవలు ప్రారంభమవుతాయని అక్టోబర్ 23న ప్రభుత్వం ప్రకటించి నిన్నటితో నెల పూర్తి అయిందని, మరి ఆ ఆసుపత్రిని ప్రారంభిస్తున్నట్లా ? లేదా ఎప్పటిలాగే మరో తేదీ ప్రకటిస్తారా? అని బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కోతల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారూ దీనికి మీ సమాధానం ఏమిటి? జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో గప్పాలు కొట్టడం తప్ప, టిమ్స్ ఆసుపత్రుల నిర్మాణాలు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవడానికి మీరు చేస్తున్న కృషి శూన్యం. టిమ్స్ ఆసుపత్రుల ప్రారంభం పై రెండేళ్లుగా డేట్లు, డెడ్ లైన్లు మార్చడం తప్ప మీరు చేస్తున్నదేం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరు చూస్తే తనికెళ్ళ భరణి గారు చెప్పే కవిత్వం లాగా చెల్లికి పెళ్లి.. జరగాలి మళ్ళీ మళ్ళీ అన్నట్లు ఉంది! ప్రభుత్వ భూములను తెగనమ్మడంపై ఉన్న శ్రద్ధ, ప్రజలకు వైద్య సేవలు అందించే ఆసుపత్రుల మీద లేకపోవడం సిగ్గుచేటు. సనత్ నగర్, అల్వాల్, ఎల్బీ నగర్ టిమ్స్ ఆసుపత్రుల నిర్మాణ పనుల విషయంలో ప్రభుత్వ తీరు చూస్తే నత్త కూడా ఆత్మహత్య చేసుకుంటుంది.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా, కాంగ్రెస్ మంత్రుల మాటలు కోటలు దాటితే, ఆచరణ గడప కూడా దాటదు అని చెప్పడానికి నగరానికి నలువైపులా పూర్తి కాకుండా ఉన్న టిమ్స్ ఆస్పత్రులే నిదర్శనం? ఆసుపత్రుల నిర్మాణాలు పూర్తి చేయకుండా, పేదలకు వైద్యం అందించకుండా క్రిమినల్ నెగ్లిజెన్స్ కు పాల్పడుతున్నది ఈ దుర్మార్గపు కాంగ్రెస్ ప్రభుత్వం. కరోనా తర్వాత వందేళ్ల ముందు చూపుతో కేసీఆర్ గారు.. హైదరాబాద్ నలువైపులా టిమ్స్ ఆసుపత్రులకు రూపకల్పన చేసారు. ఏప్రిల్ 26, 2022 నాడు దేశ చరిత్రలోనే ఒకే రోజు మూడు ప్రభుత్వ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులకు శంకుస్థాపన చేసి రికార్డు సృష్టించారు. పనులు త్వరితగతిన చేపడుతామని సాక్షాత్తూ మంత్రి చెప్పిన మాటలకే విలువ లేకుండా పోయింది. పేదలకు సైతం అత్యున్నతమైన వైద్యం అందాలనే ఆలోచనతో కేసీఆర్ గారు ప్రారంభించిన టిమ్స్ ఆసుపత్రుల నిర్మాణాలు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు వైద్య సేవలు అందించండని సీఎం రేవంత్కు సూచిస్తున్నానన్నారు.

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక

# అక్షరం

4 సోమవారం 24 నవంబర్ 2025
suryaeditpage@gmail.com

## రగ్గుల నడకలు!!



అంతరంగంతో పెన వేసుకొని
అలనాటి మా ఊరి జ్ఞాపకాలు
అందమైన హేమంత ప్రభాత వేళల్లో
అదిరించు చలిలో రగ్గుల నడకలు!
విశ్వంభర దేవి
రేతిరి మేని ముసుగు తీసి
తెలి మంచు వన్నెతో వెలుగొందుతున్న
సుప్రభాత వేళల్లో అలనాటి మా పల్లెల్లో!
మాస్టారి ప్రైవేటుకు రగ్గులతో
మా తోబుట్టువులతో వెడుతుంటే
మా మిత్రులు త్రోవలో రగ్గులతో
మా చుట్టూ ఎన్నో రగ్గుల నడకలు!
ఆలమందల ఆలనా పాలనలో కొన్ని
చేనుకి సాగుకై వెళుతూ కొన్ని
పాల కేంద్రమునకు లైనుకట్టి కొన్ని
చెరువు నీళ్లకు బిందెలతో మరికొన్ని!
రోళ్ళ దగ్గర దంచుతూ కొన్ని
చలిమంటల చెంతన కొన్ని
కల్లాపి చల్లుతూ కబుర్లతో కొన్ని
ముగ్గులేస్తూ ముచ్చట్లలో మరికొన్ని!
రచ్చబండన పొగలొదులుతూ కొన్ని
హరి నామ కీర్తనలతో కొన్ని
కాటి కాపరి వేషములతో కొన్ని
దూడా బసవన్నలతో మరికొన్ని!
ఆకుపచ్చని పొలాలేమో
చిరు ముత్యపు తుషారపు రగ్గు కౌగిలిలో
ఉషోదయం సఖుని కొనిపోవునేమోనని
కించిత్ విరహ వేదనతో!

రవి కిషోర్ పెంట్రాల, లాంగ్లీ, లండన్!
0044-07703327908

## సరిహద్దు



పక్షి స్వేచ్ఛగా ఎగురుతూనే ఉంటుంది
ఉందా సరిహద్దు
ఉందా వైరం
మరి మనిషికెందుకు సరిహద్దు
మరి మనిషికెందుకు వైరం
మనిషిగా పుట్టినందుకు
నువ్వు పొందినదేమిటి
నేను పొందినదేమిటి
మనసుకు ఉందా సరిహద్దు
ప్రేమకు ఉందా సరిహద్దు
మానవత్వానికి ఉందా సరిహద్దు
ఆకాశానికి ఉందా సరిహద్దు
వెలిగే సూర్యునికి ఉందా సరిహద్దు
చల్లని వెన్నెల కురిపించే
చంద్రునికి ఉందా సరిహద్దు
నక్షత్రాల రాశికి ఉందా సరిహద్దు
మదర్ థెరీసా కరుణకు ఉందా సరిహద్దు
ఒకే కొమ్మకు పూచిన పూలలాగ
మనుషులంతా ఒకటి కాదా
ఈ మెసేజ్ తెలుగులో ఉన్నట్లు అనిపిస్తోంది
మనిషికి మనిషికి మధ్య వైరం
ఊరుకి ఊరుకి మధ్య వైరం
రాష్ట్రానికి రాష్ట్రానికి మధ్య వైరం
దేశానికి దేశానికి మధ్య వైరం
ఇదేనా మనిషి నేర్చుకున్న సంస్కారం
గాలి వీస్తూనే ఉంటుంది
ఉందా సరిహద్దు
ఉందా వైరం
నది ప్రవహిస్తూనే ఉంటుంది
ఉందా సరిహద్దు
ఉందా వైరం

అరుణ డేనియల్, 9000606889

## డ్రగ్స్ వద్దు ఆరోగ్యం ముద్దు



డ్రగ్స్ వినియోగం సమాజానికి
దురాచారంగా ప్రభలింది
డ్రగ్స్ కేంద్ర నాడీ వ్యవస్థ
పైప్రభావం చూపి మనిషిని
దీర్ఘకాలి అనారోగ్య
సమస్యల పాలు చేస్తుంది
జీర్ణ వ్యవస్థ దెబ్బతిని
శరీరం శుష్కిస్తుంది
లివర్ పై ఒత్తిడి పెరిగి
పనిచేయని స్థితి వస్తుంది
గుండె వేగంలో మార్పులు
వస్తాయి గుండెపోటుతో
మరణాలు సంభవిస్తాయి
జ్ఞాపక శక్తి క్షీణిస్తుంది
ఒత్తిడి పెరిగి ఏకాగ్రత
హింసాత్మక ఆలోచనలు
పురుడు పోసుకోని
ప్రగతిని అడ్డుకుంటుంది
మెదడు దెబ్బతిని
మూర్ఛ వ్యాధి వస్తుంది
60 ఏళ్ల క్రితమే
మనుషులు మత్తుకు
మరిగినట్లు చరిత్ర
చెబుతుంది
గంజాయి హీరోయిన్ వివిధ
రూపాల్లో లభించే డ్రగ్స్
పిల్లలు యువత
విచ్చలవిడిగా వినియోగించి
డ్రగ్స్ బారిన పడి
తమ బంగారు భవిష్యత్తును
పాడు చేసుకుంటున్నారు
రెండు తెలుగు రాష్ట్రాల్లో
డ్రగ్స్ నిర్మూలనకు ఈగల్
అనే పేరుతో ప్రత్యేక
కార్యాచరణ ప్రవేశ పెట్టడం
అభినందనీయం
పాఠశాలల్లో కళాశాలల్లో
డ్రగ్స్ వల్ల కలిగే నష్టాల
మీద కౌన్సిలింగ్ కేంద్రాలను
ఏర్పాటు చేసి దేశానికి
ఉజ్వల భవిష్యత్తును
ఇచ్చే వనరు యువతను
రక్షణసామాజిక బాధ్యతగా
అందరు గుర్తించాలి
డ్రగ్స్ రహిత సమాజ
స్థాపనకుద్యమించాలి

నేదునూరికనకయ్య
9440245771

## మరణం తర్వాత..!!

ఏ స్వర్గద్వారాలు తెరుచుకోలేదు
నరకమనేది కనుచూపు మేరా కనపడలేదు
మరణం తర్వాత
నాలో మరో మనిషికి జన్మ లభించింది
నా నుంచి నేను విడిపోతూ
నన్ను నేను చూసుకుని స్థాయికి వెళ్ళాను
ఇన్నాళ్ళ బరువుతో కదిలిన దేహం
క్షణం క్షణం తేలికవుతూ తేలిపోయింది
ఏదో చెప్పలేని అనుభూతి
అన్నీ చూస్తున్నా అందర్నీ చూస్తున్నా
వినబడుతూ కొన్ని
స్పష్టమైనట్టు మరికొన్ని
జీవంతో ఉన్నాననే భ్రమల లోకంలో
గాలిలో మిళితమై విహరిస్తున్నట్టు వుంది
నా వినతత్వ శరీరాన్ని తాకుతున్నట్టు
శూన్యమనే అర్ధంలో
నన్ను నేను చూసుకుంటున్నట్టు
అదోరకమైన విచిత్రానుభవంతో కూడిన
కలలాంటి నిజమైన మరణం
ఇంత తేలిగ్గా కదులుతుందని అనుకోలేదు
ఆనందంగా ఆధారం పైన
ఇన్నాళ్ళు కదిలిన ఈ దేహం
నెమ్మదిగా సడలిపోయినట్టు తేలికవుతుంటే
చుట్టూ చీకటి కమ్ముకుపోయింది
తెరలు తెరలుగా అస్పష్టమవుతూ వెలుగు
నా కాంతిలో నుంచి లేచి కూర్చున్నాను
నన్ను నేను స్పష్టంగా చూసుకున్నాను
బ్రతికున్నట్టే వున్న అబద్ధంలోంచి
నిజం తెలియడానికి కొన్ని గంటలు పట్టింది
ఈలోకం మనుషులలా లేదు
ఈ అనుభవం ఎప్పుడూ చూడలేదు
చావంటే జన్మకు ముందు శూన్యమనుకున్నా
స్వర్గ నరకాల భూటకాలు చదువుకున్నా
కొమ్ములు తిరిగిన బలుల మధ్య నడకనుకున్నా
సొరంగాల తోవలో ప్రయాణం అనుకున్నా
మరణానికి కూడా పుట్టుక వుంటుందని
చచ్చి బ్రతికిన మనుషులు చూసి తెలుసుకున్న
చెప్పిన అనుభవ పాఠాన్ని లిఖిస్తున్నా
ఏదో లీలగా ఒక స్వప్నం
వినిపిస్తున్నట్టు అగుపిస్తున్నా
అలా అలా తేలిపోతూ కదిలిపోతుంటూ
మరణం తర్వాత మార్మికత
ఏ రూపానికి నిర్మాణం మొదలెడుతుందో

– నరెద్దుల రాజారెడ్డి 9666016636

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ విడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# గంధర్వ శాప విమోచన, వృషభాసుర సంహారం

## శ్రీ మహాభాగవత కథ-62





వనం జ్వాలా నరసింహారావు
80081 37012

కం॥ చదివెడిది భాగవతమిది,
చదివించును కృష్ణు, డమృతఝరి పోతనయున్
చదివినను ముక్తి కలుగును,
చదివెద నిర్విఘ్నరీతి 'జ్వాలా' మతినై

ఒక రోజున నందుడు మొదలైన గొల్లలంతా, అంబికా వనం అనే అడవికి బండ్లెక్కి జాతర కోసం వెళ్లారు. అక్కడ సరస్వతీ నదిలో స్నానాలు చేసి, పార్వతీ పరమేశ్వరులను పూజించారు. కానుకలు అర్పించారు. దానాలు చేశారు. వ్రత నిష్టలో వున్న సమయంలో ఒక మహా సర్పం వచ్చి నిద్రపోతున్న నందుడిని మింగడానికి ప్రయత్నం చేయగా 'కృష్ణా రక్షించు' అను అరిచాడాయన. అప్పుడు కృష్ణుడు ఆ పామును కాలితో తన్ని తొక్కాడు. వెంటనే అది పాము రూపాన్ని వదిలి విద్యాధర రూపాన్ని ధరించి శ్రీకృష్ణుడికి మొక్కింది. ఆయన ఎవరని అడిగిన కృష్ణుడి ప్రశ్నకు సమాధానంగా, తాను సుదర్శనుడు అనే విద్యాధరుడిననీ, ఋషుల శాపం వల్లమహాసర్పంగా పుట్టాననీ, దయామూర్తులు చెప్పినట్లు కృష్ణుడి పాద స్పర్శ వల్ల సర్పదేహాన్ని వదిలి మునుపటి దేహాన్ని పొందాననీ అన్నాడు. ఇలా చెప్పి, శ్రీహరికి ప్రదక్షిణ చేసి వెళ్లాడు.
ఇంకొక రోజున వెన్నెల రాత్రిలో కృష్ణ బలరాములిద్దరూ, అడవికి పోయి, తుమ్మెదల గానాన్ని వింటూ, గోపసుందరులు తమ చుట్టూ కూర్చుని వుండగా ఇంపుగా ఒక గీతాన్ని పాడారు. ఆ పాట విన్న గోపస్త్రీలంతా ఆనంద పారవశ్యంలో మునిగిపోయారు. ఆ సమయంలో కుబేరుడి భటుడైన శంఖచూడుడు అక్కడికి వచ్చి, గోపికలను తన యోగ బలంతో ఉత్తర దిక్కుగా తీసుకుని పోయాడు. రక్షించమని వారు పెట్టుకున్న మొర విన్నాడు కృష్ణుడు. బలరామకృష్ణులిద్దరూ వెంటనే మద్ది చెట్లను పెకలించి వాడి వెంటబడగా ఆ గుహ్యకుడు గోపికలను విడిచి పారిపోయాడు. గోపికలను రక్షిస్తూ అక్కడే వుండమని అన్నకు చెప్పి ఆ గుహ్యకుడి వెంటబడ్డాడు కృష్ణుడు. వాడిని చంపి, అతడి తలమీద వున్న దివ్యమైన రత్నాన్ని తీసుకుని అన్న బలరాముడికిచ్చాడు.
ఒకనాడు కృష్ణుడు అడవికి పోగా గోపికలు అతడి ఎడబాటు వల్ల కలిగిన వేదనకు తపిస్తూ, అతడి లీలలను తెలిపే పాటలు పాడుకున్నారు. ఆ విధంగా పాడుతూ, కబుర్లు చెప్పుకుంటూ అనేక విధాల పొద్దు పుచ్చుతూ, అతి కష్టం మీద పగలంతా గడిపి సాయంకాలం అయ్యేసరికి చీకటి పడుతున్నది కదా అని సంతోషంగా నిట్టూర్పు విడిచారు. శ్రీకృష్ణుడు వస్తున్నాడు కదా అని అతడి కొరకు ఎదురు చూశారు. ఆయన కోసం ఎదురేగారు. తనకు ఎదురుగా వచ్చిన గోపస్త్రీల ఇష్టాన్ని అనుసరించి కృష్ణుడు వారిని తగురీతి ఆదరించాడు.
మరో నాడు ఇంకో సంఘటన జరిగింది. గోపాలురు ఆవులను మేపుతుండగా, వృషభ రూపంలో అరిష్టుడు అనే అసురుడు, శ్రీహరికి కీడు చేయాలనుకుని, తనను చూసి బెదురుతున్న ఆవుల మంద దగ్గరికి వచ్చాడు. గొల్లలతో సహా ఆవుల మందను వెంబడించి తరుముతున్న వృషభాసురుడిని కృష్ణుడు చూశాడు. వాడిని బెదిరిస్తూ ఆ రాక్షసుడి దగ్గరిగా పోయి నిలుచున్నాడు. వృషభాసురుడు శ్రీకృష్ణుడిని ఎదుర్కొన్నాడు. వాడి రెండు కొమ్ములను పట్టుకున్నాడు కృష్ణుడు. వెనక్కు నెట్టాడు. తరువాత భూమ్మీద పడదోశాడు. వాడి కొమ్మును పెరికి దానితోనే వాడిని కూల్చాడు. నోట్లోంచి నెత్తురు కారుతుంటే వాడు ప్రాణాలు వదిలాడు. ఇదంతా జరిగిన తరువాత కృష్ణుడు అన్న బలరాముడితో, గోపబాలకులతో కలిసి వ్రేపల్లెకు వచ్చాడు.
ఒకనాడు మహానుభావుడైన నారద మహర్షి మధురకు వచ్చాడు. యశోదకు కూతురు జన్మించిన విషయం, ఆ సమయంలోనే దేవకీదేవి కొడుకును ప్రసవించిన విషయం, ఆ కొడుకును వసుదేవుడు తీసుకుపోయి నందుడి ఇంట్లో వదిలిన విషయం, అక్కడున్న ఆడ శిశువును ఎత్తుకుని వచ్చిన విషయం వివరంగా కంసుడికి చెప్పాడు నారదుడు. అదే విధంగా బలరాముడు రోహిణీదేవికి కొడుకై పుట్టడం, బలరామకృష్ణులు వ్రేపల్లెలో పెరగడం వివరించాడు. కంసుడు కోపంతో భగ్గుమన్నాడు. వెంటనే వసుదేవుడిని చంపడానికి సిద్ధమయ్యాడు కాని నారదుడు వారించాడు. ఆ తరువాత నారదుడు దేవలోకానికి వెళ్లిపోయాడు. కంసుడు కోపం మానక దేవకీ వసుదేవులను సంకెళ్లతో బంధించాడు. కేశి అనే రాక్షసుడిని బలరామకృష్ణులను చంపిరమ్మని పంపాడు. హితులతో, సన్ని హితులతో, మంత్రులతో కొలువు కూటంలో సమావేశమయ్యాడు. బలరామ కృష్ణుల విషయం వారికి చెప్పాడు. మల్లరంగానికి ఏర్పాటు చేయమన్నాడు. ఆ విషయం నగరంలో బాగా ప్రచారం చెయ్యమన్నాడు. చాణూర, ముష్టికులను పిలిచి బలరామకృష్ణులతో మల్ల యుద్ధం చేసి తన మన్ననలను పొందమన్నాడు. కువలయాపీడ అనే తన పట్టణంలోని గజరాజాన్ని అదిలించి బలరామకృష్ణుల మీదికి తోలమని మావటి వాడికి చెప్పాడు. ఇలా అందరినీ వారి-వారి పనులలో నియమించి, యాదవ వంశ శ్రేష్టుడైన అక్రూరుడిని పిలిచాడు. వ్రేపల్లెకు పోయి బలరాముడు, కృష్ణుడు అనే గొల్ల పిల్లలు తనను సంహరించాలని ఆసక్తితో వున్నారని, వారిని తెచ్చి తనకు అప్పగించమని అడిగాడు. నారాయణుడే గొల్లవారి ఇంట్లో కృష్ణుడు అనే పేరుతో వసుదేవుడి కొడుకుగా పుట్టినట్లు విన్నానని అన్నాడు. వ్రేపల్లెకు పోయి పన్నులు వసూలు చేసుకుని, నందాదులైన గొల్లవారిని ఒప్పించి, బలరామకృష్ణులను ధనుర్యాగం చూడడానికని చెప్పి తీసుకురమ్మని అన్నాడు కంసుడు అక్రూరుడితో. తాను వారిని చంపడానికి వేసిన పథకాలన్నీ వివరించాడు. ఎలాగైనా వారిని తీసుకువస్తే వారిని చంపిస్తానని, ఆ తరువాత వసుదేవుడిని, ఇతరులను పరిమారుస్తానని చెప్పాడు.
కంసుడు చెప్పినట్లే వెళ్లి వస్తానని, ఈశ్వరేచ్ఛను ఎవరూ తప్పించలేరని,ఆయన పగవాడి కొడుకులను తీసుకువస్తానని అన్నాడు అక్రూరుడు.

**(బమ్మెర పోతన శ్రీమహాభాగవతం, రామకృష్ణ మఠం ప్రచురణ ఆధారంగా)**

## పుస్తకాల తోటలో (66) డా: అమ్మిన @ 77298 83223

నేటితరం బాలలు తరాల అంతరాల్లో భాగంగా విలువైన విజ్ఞాన దారులగుండా ప్రయాణిస్తూ తమదైన సృజనాత్మకతతో వికాస దశలో పయనిస్తున్నారు, పిల్లల్లో సహజంగా దాగి ఉండే ప్రతిభా పాటవాలకు తోడు ఇంట్లో తల్లిదండ్రుల పాలన, బడిలో గురువుల ప్రోత్సాహాలు తోడైతే ఇక ఆ పిల్లల భవిత పసిడికి పన్నీరు పూసిన చందమే అవుతుంది,పిల్లల్లో అంతర్గతంగా ఉండే సృజనాత్మకత బయిటికి రావాలి అంటే తల్లిదండ్రులు, గురువులు, రచయితలైతే ఆపని మరింత సులభం అవుతుంది, అందులో భాగంగానే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట కు చెందిన సిద్ధాంతపు సాత్విక్ బాల్యం నుంచే బహు ముఖీయమైన ప్రతిభాపాటవాలతో రాణిస్తున్నాడు, దీనికి ప్రధాన కారణం రచయిత, కవి, అయిన సిద్ధాంతపు ప్రభాకర చార్యులుకు పుత్రుడై పుట్టడమే, తండ్రి చేసే సాహితీ కృషి ప్రేరణతో ఆరవ తరగతి నుంచి 'సృజన కలం' ధరించిన సాత్విక్ వ్రాసిన తొలి బాలల కథా సంపుటి "స్నేహం"
15 కథా సుమాలు గల ఈ బాల సాహితీ కథల పూల సజ్జలో ప్రతి కథ ఒక మధురమైన రసగుళికే...! అపకారికి సైతం ఉపకారం చేయాలని చెప్పిన సుమతి శతక కారుడు బద్దెన పలుకులు ఆధారంగా విషయం అందరికీ తెలిసిందే అయినా ఆసాంతం ఉత్కంఠం కలిగిస్తూ కోతి ద్వారా సుమతి శతక నీతిని నిజం చేసి చూపించాడు సాత్విక్, ఇదే కోవకు చెందిన మరో కథ "సహాయం" ఇతరులకు చేసే సాయం ద్వారా ఏనాటికైనా ఫలితం కనిపిస్తుంది అని నిరూపించిన ఈ కథ చదివితే శాంతయ్య తన సేవా గుణం ద్వారా ఎలా లాభపడ్డాడో తెలుస్తుంది,మంచి ఆలోచన కలవారి మధ్య ఎన్ని విధాల గొడవలు వచ్చిన అవి తాత్కాలికమే! అనే మంచి నీతిని చెబుతూ స్నేహితుల మధ్య గొడవలు పెట్టిన నక్కను చివరకు ఆ స్నేహితులే ఎలా రక్షించి ఐకమత్యం కలిగిన స్నేహ గుణం విలువను చక్కగా చాటాడో "స్నేహం" కథలో చూపించిన సాత్విక్ ఆలోచన తీరు ఆచరణీయం అనిపిస్తుంది,
సాత్విక్ కథ ల్లో ఎక్కువ స్వానుభవ కదలే కనిపిస్తాయి, అందుకు మంచి ఉదాహరణ "వినయం గర్వం" కథ, ద్వారకాతిరుమల తీర్థ క్షేత్రం ఈ కథకు కార్య క్షేత్రం వినయం గల నల్ల చీమలు, గర్వంగల ఎర్ర చీమలు, వాటి వాటి గుణాల వల్ల ఎలా నష్టపోయింది, ఎలా లాభపడింది వివరంగా తెలుసుకోవాలంటే ఈ కథ చదవాల్సిందే మరి.పెద్దల మాట వినకుండా సొంత నిర్ణయం తీసుకున్న కుందేలు పిల్ల ఎలాంటి ఇబ్బందులు పడిందో చెబుతూ పెద్దలు చెప్పినట్లు చేయ డం ఎంతటి అవసరమో కళ్ళకు కట్టినట్టు రాసిన కథ "పెద్దల మాట చద్ది మూట"
ఎదవారికి అండగా నిలుస్తున్న ప్రభుత్వ విద్యాలయాల విలువ తెలిసిన సాత్విక్ రాసిన మరో మంచి కథ "దయాగుణం" మనం పొరుగు వారికి చేసే సాయం యొక్క ఫలితం మనకు వేరే రూపంలో వచ్చి చేరుతుందనే విషయాన్ని నిజం చేసి చూపించిన కథ ఇది,



ఇలా ఇందులోని ప్రతి కథ ఒక మంచి విషయం ఆవిష్కరిస్తూ సాగి ఆధునిక అంశాలను కలబోసుకున్న కథలు ఇవి, వస్తువుల లాగే మాటల్లో కూడా మరింత ఆధునికత కనిపిస్తే మరీ బాగుంటుంది అనిపిస్తుంది,
కథలోని క్లుప్తత వాస్తవికతలు మరింత నిండుదనం అందించాయి సహాయం, దయాగుణం, సహజ గుణం, పశ్చాత్తాపం, ఒంటె బద్ధకం, స్నేహం, తదితర కథలోని నీతి నేటి సమాజాన్ని వాస్తవ దృష్టితో చూసి వ్రాసినట్టు అనిపిస్తుంది, ఈ కథలన్నీ హాయిగా చదివించేవి మాత్రమే కాదు ఆశాంతం చదివేక చక్కని సంతృప్తిని అందిస్తాయి ఆసక్తిదాయకంగా ఆశాంతం చదివించే తీరుగా కథలు వ్రాయాలి అనుకునే భావితరం బాల రచయితలు అంతా తప్పకుండా ఈ "స్నేహం" బాలల కథా సంపుటి చదవాలి, బహుముఖ బాలమేధావి అయిన సిద్ధాంతపు సాత్విక్ భావి సాహితీ కృషి మరింత వైభవంగా సాగాలని ఆశిద్దాం.స్నేహం (బాలల కథలు) పేజీలు:60, వెల: 100/- రూ, ప్రతులకు: సిద్ధాంతపు ప్రభాకరా చార్యులు, సెల్:94913 57842.

## ఎన్నో వర్ణాలను పులుముతూ..!!

ఎక్కడ చూడు రణరంగమే కనిపిస్తూ
వర్ణ వ్యత్యాసాల్లో సమాజాన్ని విభజిస్తూ
కులమత వర్ణ గీతాలు గీసుకుంటూ
వ్యవస్థలన్నీ అంగడిలో సరుకులా నిలిచే..
మానవత్వం కోల్పోతున్న రాజకీయం
నిత్యం తాజా వార్తల్లో కనిపిస్తూ
నిజాలకు నిప్పుల కుంపటి పెడుతూ
రంగస్థలంలో రంగు జెండాల కొలువులు జరిపే..
విమర్శలో సిద్ధాంతం లేని రాద్ధాంతం సృష్టిస్తూ
యదార్థాన్ని దూరంగా విసురుతూ
మనస్సును మాలిన్యముతో పోషిస్తూ
అవి కూతలకు చేతలకు పొంతనలేని మాటలే..
గొప్ప నాయకుల్లా గొడుగులను మోస్తూ
జనాలపై మంత్రపు మాటల వర్షం కురిపిస్తూ
విలువలకు తిలోదకాలు ఇచ్చుకుంటూ
ప్రజాస్వామ్య స్వేచ్ఛ రెక్కలు నరుకుతుంటారు..
ఎదిగే విజ్ఞాన ఫలాలను కాలరాస్తూ
మంద బుద్ధులను మరింత ప్రోత్సహిస్తూ
చిటారు కొమ్మల్లో చిందులు వేస్తూ
నిర్జీవ శాసనాలకు రంగులు వేస్తుంటారు..
త్రివర్ణానికి ఎన్నో వర్ణాలను పులుముతూ
రాజకీయ రంగుల్లో రణరంగం సృష్టించి
ఓట్ల సందడిలో ధనదాహం ప్రలోభపెట్టి
ప్రజాస్వామ్యంలో రాజరికం రాజ్యమేలుతోంది..

కొప్పుల ప్రసాద్ 9885066235

## పి.టి. మాధవ్ "పంచవటి" (5) నాటికల సమీక్ష



అప్పిచ్చినవాడు ఆవేశంలో చంపేస్తానన్న మాటకు ఐపిసి 506 సెక్షన్ కింద అది నేరం. దానికి అదే కోర్టు ద్వారా శిక్ష వేయిస్తానన్న బెదిరింపు- అప్పు ఇచ్చి ఈ అగ్నిగుండంలోకి దూకిన వ్యక్తి అగచాట్లు చూస్తు న్న ప్రేక్షకుడికి మధ్య మధ్యలో రిలీఫ్ గా మాటల వ్యంగ్యం. ఉద్యోగం రానంతవరకు ఒక రకమైన ఏడుపు వచ్చాక పనిచేయడానికి బద్ధకించి అకారణంగా సమ్మెలు, సత్యాగ్రహాలు ప్రభుత్వం మీద అలిగి ఉద్యోగ ధర్మానికి దూరంగా ఉండే మానసిక ప్రవృత్తిని చూపిస్తూ.. పని దొరకలేదన్న ఏడుపు ఆ తర్వాత దొరికిన పని చేయడానికి ఏడుపు. జీతం చాల్లేదని ఏడ్చేవారికి అసలు జీతాలే లేని బ్రతుకుల కోసం ఏడ్చే ఆలోచన సమయం ఉంటుందంటారా? రిటైర్ అయ్యే వరకు పనిచేయని వాడు రిటైర్ అయ్యాక తన పని చేసి పెట్టడం లేదనే ఏడుపుకు అర్థం ఉందా? గడువు ముగిసిన ప్రామిసరీ నోటుకు ప్రాణం పోవయాలంటే అప్పు తీర్చకపోయినా పాక్షికంగా అప్పు చెల్లించాడని సంతకం చేయిస్తే, దాంతో ఆ నోటు మరో మూడేళ్లు బతుకుతుంది' అన్న సూక్ష్మము ప్రేక్షకుడిని కూడా ఎడ్యుకేట్ చేస్తుంది. ఆఖరికి కోర్టులో నిజం చెప్పడం కూడా ఒక తప్పే. లాయర్లు చెప్పింది అబద్ధాలకే విలువ ఎక్కువ. అప్పు ఇవ్వడం స్వయంకృత అపరాధమై అడుగడుగునా మానసిక హింసకు గురి చేస్తుంటే బ్రతుకు దుర్భరం. ఆ వైనాన్ని చట్టానికి చట్టానికి మధ్య ఉన్న ఎన్నో తేడాలు సామాన్యుడిని, తప్పు చేయని వాడిని పిచ్చివాడిని చేస్తుండడం యదార్థం. రామారావుకు అంతిమంగా- అన్యాయంగా న్యాయస్థానం..సాక్ష్యం ఉందంటూ చేయని నేరానికి ఏడాది శిక్ష ప్రకటించడంతో నాటిక ముగుస్తుంది. ముగింపు ప్రేక్షకుడిని అవాక్కయ్యేలా చేస్తుంది. స్వల్ప వడ్డీని ఆశించి అప్పిచ్చి సమస్యలు సుడిగుండంలో ఇరుక్కోవద్దన్న సందేశం మనసుకు వాత వేసి చెబుతుంది. ఈ నాటిక.

**నన్ను ఎక్కించండి బోను నాటిక**

ఈ నాటిక ద్వారా రచయిత చెప్పదలుచుకున్న ప్రధాన విషయం- దౌర్జన్యం దగా లంచగొండితనం ఉన్న రాజ్యం నుండి బిక్కచచ్చి దిక్కుతోచని బక్కజనం- అరాచకాలను అంతమొందించడానికి ఆయుధాలు చేపడితే అందుకు కారణం- చేస్తున్న ఉద్యోగాలను వ్యాపారంగా మార్చుకునే స్వార్థపరులే.వారికి హెచ్చరిక, బాధితులకు హెచ్చరిక, మొత్తం సమాజానికి హెచ్చరికగా రాశారు పి.టి మాధవ్. అసహాయుణ్ని రక్షించాల్సిన పోలీసులు వ్యక్తిగత ప్రలోభాలకు లొంగి నానాటికి ఆ ఊబి లోతుల్లోకి ఎలా కూరుకుపోతారో చెప్పిన రచన ఇది. తల్లిదండ్రుల పట్ల కృతజ్ఞతతో- తనలోని నటుడిని ప్రోత్సహించిన అమ్మకు, తనను న్యాయవాదిని చేసిన నాన్నకు ప్రేమతో అంకితం ఇచ్చారు రచయిత. కుటుంబం నుంచి అందిన ప్రోత్సాహం తన ఆశయ, లక్ష్యసాధనకు వృత్తిని మనః ప్రవృత్తిని, నీతి నిజాయితీలతో సమాజ శ్రేయస్సుకై కంకణ బద్ధుడు కావడానికి కావలసిన నేపథ్యం అందించిన తల్లిదండ్రుల ఆదర్శ ప్రాయ నడవడిక, వ్యక్తిగా సామాజిక బాధ్యతలు గుర్తించిన ఉత్తమ పౌరుడిగా తాను రూపుదిద్దుకోవడంలో ఎంత సహాయకారి అవుతుందో.. ఈ అంకితం వాక్యాలు మనకూ స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయి. విచారణ పేరుతో పోలీస్ స్టేషన్లో సాధారణ కానిస్టేబుల్ దగ్గర నుండి సిఐ వరకు ఎలా బాధ్యతలకు విరుద్ధంగా థర్డ్ డిగ్రీ మెథడ్స్ తో నిజం చెప్పించడానికి, అబద్ధం సాక్ష్యం ఇప్పించడానికి, వాడుకుంటారో కళ్ళకు కడుతాయి కొన్ని సన్నివేశాలు. కొన్ని నేరాలు సమాజంలోని అసంగతాల వల్ల జరిగితే, నేరాలు జరగకుండా చూడవలసిన రక్షక భట నిలయాలు, కసి నేర ప్రవృత్తిని రెచ్చగొడతాయో, రక్షక భటులకు స్వార్థపూరిత ప్రజా నాయకులకు మధ్య ఉండే అనైతిక అలిఖిత ఒప్పందాల ద్వారా పరస్పర స్వార్థ ప్రయోజనాలు కోసం అమాయకులను తమకున్న చట్టబద్ధమైన అధికారాన్ని దుర్వినియోగ పరచడానికి పాల్పడతారో స్పష్టం చేశారు రచయిత. ఈ దౌర్జన్యాన్ని సహించని, తప్పు చేయడానికి, శారీరక హింసకు లొంగక సత్యానికి నిజానికి కట్టుబడి ప్రాణం పోయినా, చేయని తప్పుడు పని చేసినట్లు అంగీకరించని ఒక సామాన్యుడి నిజాయితీ నిబద్ధతలను హృదయానికి హత్తుకునేలా కథాకథనాన్ని రచయిత నిపుణతతో సాగించారు. అనుమానించడమే- పోలీసుగా డ్యూటీలో చేరగానే నేర్చుకునే మొదటి పాఠం అయితే, ఆ అనుమానం అసలు దోషిని వెతికి పట్టుకునేందుకు దోహదపడాలి గాని అమాయకులను చట్టవిరుద్ధంగా బెదిరించి లొంగ తీసుకోవడం ద్వారా ఎంత మాత్రం కాదు. 'పోలీసోడు అంటే పెళ్ళాన్ని కన్నతల్లిని నమ్మనోడు' అనుకోవటం ఎంత ఆత్మ ద్రోహమో చెప్పకనే చెబుతుంది నాటకం. నిందితుల పక్షాన తక్షణం ఆదుకునేందుకు వచ్చిన కోర్టు కమిషనర్ చేతులు ఎలా తమ అధికారాన్ని అడ్డుపెట్టుకొని నిస్సహాయుణ్ని చేస్తారో.. ప్రేక్షకుడికి అవగతం అవుతుంది. ఇక పోలీస్ స్టేషన్ లో తయారు కాబడే 'రైటర్' అనే రచనా కారుడు తన సామర్థ్యాన్ని ఎలా దుర్వినియోగం చేస్తాడో, ఎఫ్ఐఆర్ అనే ప్రాథమిక నేర నమోదు 'ఫార్సు భాగోతం', సామాన్యుడు పోలీస్ స్టేషన్ వద్దు అనుకునే దిశగా ఆలోచింపచేయడానికి హేతువులు చూపారు రచయిత. న్యాయార్థుల పట్ల పక్షపాతంతో పోలీసులతో ఘర్షణకు దిగి ఎన్కౌంటర్ అయిపోయే నక్సలైట్ల గురించిన ప్రస్తావన ఉంది. పోలీసుల అకృత్యాలకు తాళలేక బావిలో పడి శవమైన కొడుకు ఉద్యోగం దొరికిన పత్రం కళ్ల చూడకుండానే శవమైపోతే, అబద్ధపు సాక్ష్యం చెప్పనక్కర్లేని 'సచ్చి బతికిపోయిన' ఒక తండ్రి విషాదం ప్రేక్షకులను కదిలిస్తుంది. చట్టం అనే చట్రంలో ఇరుక్కుని సూరి లాంటి ఎందరో దీనులు హీనులు నలిగి మానసికంగా చిత్రవధలకు గురై చనిపోతున్నారో

**కళ్ళు తెరవ మంటుంది.. మానవ హక్కుల కార్యకర్త భారతి పాత్ర.**

విషాద రాగంలో మెరుపుతీగ- ఎస్సైలో అంతరాత్మ మేల్కొనడం, అదే సమయంలో నర నరాన గొప్పోళ్లకు బానిసగా మారి పోయిన హెడ్ కానిస్టేబుల్ రాక్షస మనస్తత్వం కరుడుగట్టిన మానవ మృగ రూపంలోకి మారి, పవిత్ర న్యాయదేవత పక్షాన నిలబడిన చిరుద్యోగుల పై అధికారి నిజాయితీపరుడిగా మారిపోవడం జీర్ణించుకోలేక పిచ్చి పట్టిన వాడిగా అతడిపై ముద్ర వేసి కాల్చి చంపడానికి వెనుకాడని నరరూప రాక్షసుల్ని చూపిస్తుంది నాటిక. అలా నిజాయితీ పరుడి గా మారిన ఎస్సైకి సస్పెన్షన్ ఆర్డర్. ప్రజలు ప్రజా కోర్టులను ఆశ్రయించడానికి కారణం. పోలీసు ఉద్యోగం కోసం లంచాలు ఇచ్చి పైన ధరించే నక్షత్రాలను అడ్డుపెట్టుకొని అక్రమ సంపాదనకు అలవాటు పడిపోయిన వ్యాపార మనస్తత్వం కలిగిన పోలీసులు వల్లే అంటే.. మనం ముక్కు మీద వేలు వేసుకోక తప్పదు. 'సత్యమునే పలకవలనన్న మాట- బడిపంతులు చెప్తే బాగుంటుందని, పోలీసోడు చెప్తే పరమ అసహ్యంగా ఉంటుందన్న' డైలాగ్ రాయడం వెనుక ఎంత ఆత్మ క్షోభ పడ్డాడో రచయిత అనిపిస్తుంది. రేపు న్యాయస్థానంలో నిలబడి దిక్కులు పిక్కటిల్లేలా నిజాన్ని వెల్లడిస్తానని, లినన్ను ఎక్కించండి బోనులి అన్న ఎస్.ఐ మాటలతో తెర పడుతుంది.
లిబోయవాని వేటలోలి నాటిక. : అటు విదేశాల్లోనూ ఇటు స్వదేశంలోనూ వివాహ వ్యవస్థకు బలైపోయిన, బలవుతున్న వనితలకు ఈ నాటిక అంకితం చేశారు రచయిత. విదేశీ వివాహాల వ్యామోహంలో సరైన విచారణ జరపకుండానే మధ్యవర్తులనే బ్రోకర్ గాళ్ళ మోసం బారిన పడి జరిపిస్తే.. వివాహానంతర పరిణామాలు ఎంత దారుణంగా ఉంటాయో కళ్ళు తెరిపించే నాటిక "బోయవాని వేటలో".ఇంకో బోయవాని వేటకు మరో ఆడపిల్ల బలికాకుండా ఉండేందుకు ఉద్యమించాలని మోసపోయిన తల్లిదండ్రులకు సూచన చేస్తారు మాధవ్. తెల్లవారితే పాలవాడి డబ్బుల కోసం, కరెంటు బిల్లు కోసం, పిల్లల ఫీజుల కోసం వెతుక్కునే మధ్యతరగతి వాళ్ళు విదేశీ సంబంధమని చెప్పగానే ఎగిరి గంతేసి ఆడపిల్ల గొంతుకురిబిగించే అమాయక తల్లిదండ్రులకు ప్రతీక ప్రధాన పాత్ర దారి రామారావు.
పెళ్ళాం కాఫీ ఇవ్వకపోతే విడాకులు ఇవ్వచ్చా? అని లాయర్ని సంప్రదించే వికృత స్వభావం అన్న బ్రోకర్ చక్రి ఆలోచనలు వింటే మనం హతశు లవుతాం. తన వృత్తి జీవితంలో విడాకుల కోసం కోర్టులకు వచ్చే కేసులను చూసి క్లైంట్ తరపు న్యాయవాదిగా బ్రోకర్ గాళ్ళ అకృత్యాలు విని చూసి రచయిత ఈనాటిక రాశారు అనిపిస్తుంది. ఈనాటికను ప్రేక్షకుడు మరిచిపోలేక పోవడానికి కారణం చివరి ఘట్టం.. మనవరాలు సెరెబ్రల్ హెమరేజ్ వల్ల బాత్రూంలో పడిపోయి చనిపోయిందని అల్లుడు ఇంటికి తీసుకురాకుండా శవాన్ని పంపిస్తే.. అపార్ట్మెంట్ కు తీసుకు వచ్చిన బ్రోకర్ చక్రి ఆమె తల్లిదండ్రులు వృద్ధులైన తాతగారి ఆవేదన చూసి ఓ 1000 విదేశీ సంబంధాలు చేసి గిన్నిస్ బుక్ ఎక్కాలనుకున్న వాడు కూడా మారుమనస్సు పొంది శవం మీద ప్రమాణం చేసి మరో ఆడ కూతురు మరణానికి కారణం కానన్న పశ్చాత్తాపం ప్రేక్షకులను ఊరట పెడుతుంది. ఆడవాళ్ళలో ఉండే సృజనాత్మ శక్తిని ధైర్యాన్ని మేధస్సుని తక్కువగా అంచనా వేసి వారిలో భయం కలిగించి తప్పు చేస్తున్నాం. బోయవాని వేటకు మరో అబల బలికాకుండా చూద్దాం రమ్మన్న పిలుపుతో ఈ నాటికను ముగిస్తారు రచయిత మాధవ్.

**ఓ కాశీవాసి రావయ్య నాటిక.** సమాజంలోని పెదధోరణల పట్ల వ్యంగ్యం వెటకారంతో కూడిన సంభాషణలు రాసి ప్రేక్షకులను ఆలోచింప చేయడం, తక్షణ స్పందనలుగా చప్పట్లు కొట్టించి వాటి ప్రతిధ్వని ప్రేక్షకుల చెవుల్లో ఎప్పటికీ మారుమోగేలా చేయడం రచయితగా పిటి మాధవ్ కున్న నైపుణ్యం మరోసారి ఈ నాటికలో మనకు కనిపిస్తుంది. కన్నవారి పట్ల కనికరం లేని చెద పురుగుల్లాంటి సంతానం పట్ల, అత్యంత దయనీయ పరిస్థితుల్లోకి వారిని నెట్టివేసి కాటికి చేరువచేసే అమానుష సంతానంపై తీవ్రమైన ధర్మాగ్రహంతో.. అలాంటి వారి మనోమాలిన్యాన్ని కడిగివేసే విషాద రసంలో రంగరించి రాసిన నాటిక 'ఓ కాశీవాసి రావయ్య.' స్మశానాల్లో కాలి బూడిదవుతున్న కథలు విని, బ్రతుకుల్ని గమనించి, వాటిని సమాధానపరచడానికి 'ఓ కాశీ వాసి రావయ్య' అని వేడుకోవడానికి.. కాశీకి వెళ్లి రావాలని సారయ్య నూకాలు పాత్రలు చెప్పడంతో నాటికకు తెరపడుతుంది. తాగుబోతు భర్త స్మశాన కాపరి సారయ్యకు భార్యగా లభించిన రత్నం,నూకాలు. సారయ్య తాగుడుకు బానిసే కానీ అతనిలోని సచ్ఛీలం గల అంతరాత్మ ఎప్పుడు జాగృతంగానే ఉంటుంది అని నూకాలుకు తెలుసు.
'పోలీసోడు ఎక్కువగా మాట్లాడకూడదు. ఎప్పుడైనా మాట్లాడితే దండించాలి, ఖండించాలి. నిజాలు మాట్లాడితే కోర్టుకు పిచ్చెక్కుతుంది. ప్రభుత్వాలు పడిపోతాయి" అన్న మాధవ్ మార్క్ డైలాగులు నాటిక ప్రారంభంలోనే హెడ్ పాత్రధారి సారయ్యను ఆనందరావు అనే వ్యక్తిని కాల్చి చంపింది తానేనని ఒప్పుకుని సంతకం పెట్టమని బలవంతం చేస్తుంటాడు. భార్య పోయిన ఆనందరావుని చక్కగా చూసుకోని కొడుకు కోడలు వల్ల జీవితంపై విరక్తి చెంది అతడు కారులో చందనపు చెక్కలతో సహా వచ్చి సారయ్యను బయటకు పంపించి తానే చితి పేర్చుకొని ఆత్మహత్య చేసుకుని కృతఘ్నులైన తన వాళ్ళ చెర నుండి విముక్తుడైపోతాడు.
**బ్రతికున్నవాడిని కాల్చి :** నావా? చంపేసి కాల్చినావా? ఎవరితోనైనా చేతులు కలిపావా? అని ఎంక్వయిరీలో తేల్చుకోవడానికి వచ్చిన హెడ్ తో సారయ్య- 'మీరు బతికున్న వాడిని శవాన్ని చేస్తారు నేను ఆ శవాన్ని బూడిద చేస్తాను. మీరు నేను ఒకటి ఎలాగౌతాం బాబూ?.. అంటే, పోలీసోడి కర్ర రుచి ఏమిటో పోలీస్టేషన్లో చూపిస్తాను పదమంటే- బాబు! నేను కర్మని నమ్ముతాను, నా కర్మ నీ కర్రలో ఉందంటే అది నా కర్మ అనుకుంటాను' అన్న మాటల గారడి చేస్తాడు సారయ్య. (మాధవ్) రమ్య ఎలాంటి భార్యో చెప్పడానికి 'నిన్ను, మీ నాన్న దగ్గరికి పంపిస్తాను, మీ నాన్నకు బోరు కొట్టకుండా కంపెనీగా ఉంటుంది" అన్న ఒక్క డైలాగ్ చాలు. 'అంతరిక్షంలో ఎగురుతున్న మానవుడిని చూసి ఆనందిస్తున్నారు గాని.. అయినవాళ్లు అధఃపాతాళానికి తొక్కేస్తున్నారు నేటి దంపతులు కొందరు'. నాటిక సారాన్నిచెప్పే సారయ్య చివరి సుదీర్ఘ భాషణతో ముగుస్తుంది." ఏ నలుగురూ ఒక్కడిని వంటరి చేయకూడదు, ఏ నలుగురిని ఏ ఒక్కడు దూరం చేసుకోకూడదు. డబ్బుంటేనే సుఖం ఉంటుందనుకోకూడదు. డబ్బున్నా మనశ్శాంతి లేని మారాజులు ఎందరో ఉన్నారు. కన్నవాళ్లను కావడిలో మోసి కాశీకి తీసుకువెళ్లిన శ్రావణుడు నడిచిన నేల మీదనే కన్నవాళ్ళ శవాల్ని కాటికి చేర్చడానికి చికాకు పడే సంతానం అదే నేల మీద నడుస్తున్న రోజులివి. సారయ్య దంపతుల చిరకాల వాంఛ.. కాశీకి వెళ్లాలని విన్న ఆనందరావు అందుకు కావలసిన ధన సహాయం చేసినందుకు, అతడు ఆత్మహత్య చేసుకున్న తర్వాత అతడి అస్థికలు గంగలో కలపడానికి వెళ్లి రావాలనుకోవడం, మొత్తంగా మనుషుల బతుకుల్ని సమాధానపరచడానికి లిఓ కాశీవాసి ఓ పాలు రావయ్యాలి! అని వేడుకోవడంతో నాటిక ముగుస్తుంది.
**లినిశ్శబ్దమా! నీ ఖరీదు ఎంత?లి నాటిక** 'అక్రమ సంబంధం నేరం కాదని చట్ట ప్రకారంగా అందుకు శిక్ష విధించలేమని సర్వోన్నత న్యాయస్థానం ఐపిసి 497 సెక్షన్ తొలగించిన నేపథ్యంలో.. నైతిక విలువల పతనం సమాజాన్ని ఏ పతనావస్థకు చేరవేస్తుంది? వివాహం దాంపత్యం కుటుంబ జీవనం వీటికి అర్థం ఏమని చెప్పుకుందాం?. అక్రమ సంబంధం నిత్యం కళ్ళెదుటే కనబడుతుంటే.. ఆ పరిస్థితుల్లో నలిగిపోయే పిల్లల పరిస్థితి ఏమిటి? వారి భద్రత మాట ఏమిటి? వారి పెంపకం పోషణ మాటేమిటి? వివాహేతర సంబంధాలు ఎంత దాకా పయనించి చివరికి ఎలా పరిణమిస్తాయి? కుటుంబంలో ఎవరికీ తృప్తి లేనప్పుడు సమాజం దేశం ఎలా సుస్థిర దిశగా, అభివృద్ధి దిశగా పయనిస్తుంది? ఆర్థికంగా బలంగా కనిపించినా నైతికంగా బలహీనపడితే ఆ ప్రగతి సౌధం ఎంత కాలం నిలబడగలుగుతుంది?.. అన్న ప్రశ్నలను బలంగా వేసి ప్రేక్షక హృదయాలలో వేడి పుట్టించిన నాటిక ఇది. చట్టపరమైన రక్షక భట నిలయాలతో సంబంధం ఉన్న నాటిక. ఆయా సన్నివేశాలని దృశ్యమానం చేస్తూ ఒక లీగల్ ప్రాక్టీషనర్ గా తానే స్వయంగా రచయితైతే అయా సన్నివేశాలని దృశ్యమాలికలుగా చేస్తూ, ఒక సంక్లిష్ట సమస్యకు రంగస్థలం రూపాన్ని ఏ విధంగా ఇవ్వగలుగుతాడో చూపించిన నాటిక. మంచిని మంచి చెడుని చెడు అని చెప్పలేని దౌర్భాగ్యస్థితిలో తల్లి తండ్రి ఉంటే.. అపరిమితమైన స్వేచ్ఛ, శారీరక వాంఛలతో భర్తని లక్ష్యం చేయక బిడ్డ భవిష్యత్తుపై దాని ప్రభావం ఏమిటో ఆలోచించకపోతే కలిగే పరిణామాలను కళ్ళకు కట్టింది ఈ నాటిక. పోలీసులలో, పోలీస్టేషన్లలో అరుదుగా కనిపించే మానవీయ స్పందన, వ్యవస్థపై.. ఆ వృత్తిలో ఉన్న వారిపై గౌరవం పెంచే నాటిక ఇది. లిటిగెంట్ మైండ్స్ రగిలించే నిప్పుల మంటలు చివరికి అవి వారిని కూడా వదిలిపెట్టవు అనే సందేశాన్ని నర్మగర్భంగా నాటికగా మలిచినా, ఎక్కడా అవాస్తవికతకు చోటు ఇవ్వకుండా ఇప్పుడిప్పుడే సంఖ్యను పెంచుకుంటున్న దారుణ కృత్యాలు, మాధ్యమాల్లో వస్తున్న వార్తలుగా కనిపిస్తున్న వాటికి రంగస్థలం యథాతథానువాదమే ఈ నాటిక.ఈనాటి బుల్లితెర సిరియళ్లలోనూ కనిపించే దుర్మార్గపు స్త్రీ పాత్ర ఉన్న నాటిక. ఈనాటికలోని స్త్రీ పాత్ర కల్పిత పాత్రగా కాక కవ్వింపుని క్రౌర్యాన్ని ఒక మానసిక ఉన్మాదితనాన్ని ప్రదర్శించే పాత్రగా దాని కల్పనా పోషణ జరిగింది. జీవితంలో ఏ చిన్న వాస్తవానికో, పెద్ద మోతాదులో కల్పన చేసి తయారు చేసిన నాటకానికీ, కఠోరమైన జీవిత వాస్తవాలను అత్యంత ప్రతిభావంతంగా 60 నిమిషాల ప్రత్యక్ష ప్రసారం లాంటి ఎడిటింగ్ కి,రీ షూట్ చేసే అవకాశం లేని, తడబాట్లు దిద్దుకోవడానికి అవకాశం లేని రియల్ లైఫ్ సైజ్ వర్చువల్ డ్రామా'లని రూపొందించగల సత్తా,చక్కని అవకాశాలు ఉన్న నాటికల రచన చేస్తున్న పి.టి మాధవ్ గారిని మరొకసారి మనసారా అభినందిస్తూ సెలవు తీసుకుంటాను.

మల్లేశ్వరరావు ఆకుల -7981872655

# సంగం వార్షికోత్సవంలో భారతీయ వారసత్వం

అంబేద్కర్ స్టేడియంలో ది క్రీక్ ప్లానెట్ స్కూల్ సీనియర్ సీడ్స్ క్యాంపస్ నిర్వహించిన 'సంగం 2025' వార్షికోత్సవం అంగరంగ వైభవంగా సాగింది. ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ ట్రాఫిక్ పోలీసుల జాయింట్ కమిషనర్ డాక్టర్ గజరావు భూపాల్ ఐపీఎస్ జ్యోతి ప్రదీపనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాల చైర్మన్ బొల్లినేని సీనయ్య, వైస్ చైర్మన్ పాండురంగ చారి, అకడమిక్ హెడ్ డాక్టర్ జయశ్రీ నాయర్, సీఓఓ డాక్టర్ జీవని గద్దె తదితర ప్రముఖులు హాజరై వేడుకకు మరింత ప్రత్యేకతను తీసుకువచ్చారు.
భారతీయ జ్ఞాన పరంపరను ప్రతిబింబించేలా రూపొందించిన ఈ వేడుకలో విద్యార్థులు వేదాలు, పురాణాలు, ధార్మిక సాంప్రదాయాలు, జానపద కళలను ఆధారంగా చేసుకుని అద్భుత నృత్య ప్రదర్శనలు చేశారు. ప్రతి ప్రదర్శనలో భారతీయ సంస్కృతి వైభవం, ఆధ్యాత్మికత, విలువల సౌందర్యం స్పష్టంగా కనిపించింది. పిల్లల ప్రతిభను చూసి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేయగా, ఇలాంటి కార్యక్రమాలు పిల్లల వ్యక్తిత్వ వికాసానికి ఎంతో ఉపయోగకరమని వారు అభిప్రాయపడ్డారు.
ముఖ్య అతిథి డాక్టర్ గజరావు భూపాల్ ఐపీఎస్ విద్య ప్రాధాన్యతను వివరించి, ప్రస్తుత కాలంలో మత్తు పదార్థాలు, సైబర్ గేమ్స్ వంటి ప్రమాదకర అలవాట్ల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం అవసరమని నొక్కిచెప్పబడింది. మహాభారతంలోని ఉదాహరణలతో చెడు అలవాట్ల దుష్పరిణామాలను వివరిస్తూ మంచి సమాజ నిర్మాణానికి విద్యార్థులను తీర్చిదిద్దడం ముఖ్యం అని తెలిపారు. కార్యక్రమం చివరగా గ్రాండ్ ఫినాలే ప్రదర్శన అందరినీ ముగ్ధులను చేయగా, జాతీయ గీతంతో వేడుక ఘనంగా ముగిసింది.



## మెటా రెబాన్ స్మార్ట్ గ్లాసెస్ ఆమేజాన్‌లో నూతన ఆరంభం



నవంబర్‌లో ఆమేజాన్.ఇన్‌లో ప్రారంభమవుతున్న మెటా రెబాన్ స్మార్ట్ గ్లాసెస్‌తో ప్రీమియం ధరించుకునే టెక్నాలజీ విభాగం వేగంగా పెరుగుతోందిబీ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్‌లో ఈ విభాగం దాదాపు నలభై శాతం వృద్ధిని నమోదు చేయగా స్మార్ట్ గ్లాసెస్ శోధనలు నాలుగు పట్టు పెరిగాయి, దేశవ్యాప్తంగా మెట్రోలకు మాత్రమే కాకుండా రెండో, మూడో స్థాయి పట్టణాల నుంచీ కూడా అధునాతన కృత్రిమ మేధస్సు ఆధారిత పరికరాలపై ఆసక్తి పెరుగుతూ ఉందిబీ పన్నెండు మెగాపిక్సెల్ అల్ట్రా వైడ్ కెమెరా, ఐదు మైకులు, స్పేషియల్ ఆడియో స్పీకర్లు, లోభాగంలో మెటా ఏఐ సదుపాయాలతో కూడిన ఈ గ్లాసెస్ ద్వారా ఫోటోలు తీయడం, కాల్‌లు చేయడం, గుర్తుచూపులు ఇవ్వడం, స్వయంచాలిత సహాయం పొందడం వంటి పనులు చేతులవెంటే జరగగా, ఆమేజాన్ అదే రోజున డెలివరీ సేవను ఇరవైకి పైగా నగరాల్లో అందిస్తోందిబీ ఆపిల్, శాంసంగ్, గార్మిన్, వన్‌ప్లస్, అమేజ్‌ఫిట్ వంటి పదిహేనుకు పైగా ప్రీమియం బ్రాండ్లతో ఆమేజాన్ విస్తృత ఎంపికను అందించడంతో వినియోగదారులు ఆరోగ్య నిగ్రహం నుంచి ఏఐ ఆధారిత దినచర్యా సౌలభ్యాల దాకా ఉన్నత ఫీచర్లు కలిగిన పరికరాలను మరింతగా ఎంచుకుంటున్నారుబీ నవంబర్ ఇరవై ఒకటవ తేదీ నుంచి అందుబాటులోకి వచ్చే మెటా రెబాన్ స్మార్ట్ గ్లాసెస్ దేశవ్యాప్తంగా అన్ని సేవలభ్య పిన్‌కోడ్‌లకు చేరేలా ఉచిత ఈఎంఐ అవకాశాలు, ప్రత్యేక ఆఫర్‌లు కూడా అందుబాటులో ఉన్నాయి.

## మారుతి సుజుకి భాగాల పంపిణీ నెట్‌వర్క్ విస్తరణ ప్రారంభం




మారుతి సుజుకి దేశవ్యాప్తంగా తన భాగాలు మరియు ఉపకరణాల పంపిణీ నెట్‌వర్క్‌ను 1,500 టచ్‌పాయింట్లకు విస్తరించి, సుమారు 760 నగరాల్లో విస్తరించిన ఈ వ్యవస్థ ద్వారా చిన్న వర్క్‌షాపులు మరియు మెకానిక్‌లకు సులభ ప్రాప్యతను అందిస్తోందిబీ ముంబైలో ప్రారంభమైన తాజా కేంద్రాన్ని సంస్థ అధికారులు ఎస్.డి. ఫుఖా మరియు కోసుకే హాట్టోరి ప్రారంభించగా, కంపెనీ అధికారిక విడిభాగాలతో వినియోగదారుల నమ్మకాన్ని బలోపేతం చేయడానికి కంపెనీ-పరీక్షించిన అసలు భాగాల వేగవంతమైన అందుబాటు అత్యంత కీలకమని తెలిపారుబీ దేశవ్యాప్తంగా గిడ్డంగులు, రిటైల్ అవుట్‌లెట్లతో నిర్మితమైన ఈ అధీకృత నెట్‌వర్క్ వాహన పనితీరు, భద్రత, దీర్ఘాయుష్షు మెరుగుపడేలా చేయడంతోపాటు మరమ్మతుల సమయంలో వాహన డౌన్‌టైమ్ తగ్గించి, వినియోగదారులకు మెరుగైన యాజమాన్య అనుభవాన్ని అందిస్తుంది.

## వాల్యూ 360 కమ్యూనికేషన్స్ ఎస్ఎంఈ ఐపీఓకు ఎన్ఎస్ఈ అనుమతి

VALUE 360
Managing Brand Equity

వాల్యూ 360 కమ్యూనికేషన్స్ లిమిటెడ్ తన ఈక్విటీ షేర్లను ఎన్ఎస్ఈ ఎమర్జ్ ప్లాట్‌ఫారంలో జాబితా చేయడానికి నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ నుండి షరతులతో కూడిన ప్రాథమిక అనుమతిని పొందగా, ఇది సంస్థ సమర్పించిన డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్‌కు అనుసంధానమైన కీలక నియంత్రణ దశ మాత్రమేనని, ఇంకా తుది ఆమోదం కోసం సంస్థ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్, ప్రాస్పెక్టస్ సమర్పించడం మరియు ఎన్ఎస్ఈ, సెబీ విధించిన అన్ని నిబంధనలు పూర్తిచేయాల్సి ఉంటుందని స్పష్టం చేసిందిబీ పబ్లిక్ రిలేషన్స్, డిజిటల్ కమ్యూనికేషన్, క్రియేటివ్ వ్యూహం, ప్రతిష్ఠ నిర్వహణ వంటి రంగాల్లో సేవలు అందిస్తున్న ఈ సమగ్ర కమ్యూనికేషన్స్ సంస్థ తమ సేవా నిర్మాణాన్ని విస్తరించేందుకు జాబితా ప్రణాళికను రూపొందించిందని వ్యవస్థాపకుడు మరియు మేనేజింగ్ డైరెక్టర్ కునాల్ కిషోర్ పేర్కొన్నారు, సంస్థ అన్ని నియంత్రణ మరియు వెల్లడింపు ప్రమాణాలను కొనసాగిస్తూ, తదుపరి సమాచారాన్ని అధికారిక మార్గాల ద్వారా వెల్లడించనుంది.

## ఏఎస్సీఐ కమిట్‌మెంట్ సీల్ బాధ్యతాయుత ప్రకటనలకు నూతన గుర్తింపు

COMMITTED TO RESPONSIBLE ADVERTISING
ASCI MEMBER

ప్రకటనల పారదర్శకత, నిష్పక్షపాతత్వం, నిజాయితీని బలోపేతం చేయడానికి ఏఎస్సీఐ తన సభ్య సంస్థల కోసం 'కమిట్‌మెంట్ సీల్'ను ఆవిష్కరించిందిబీ సభ్య బ్రాండ్లు తమ వెబ్‌సైట్లు, డిజిటల్ ప్లాట్‌ఫార్ములు, ప్రచార సామగ్రి మరియు ప్రకటనల్లో ఈ గుర్తును ప్రదర్శించడం ద్వారా వినియోగదారులకు నమ్మకాన్ని కలిగించగలిగేలా రూపొందించబడిన ఈ గుర్తు ఏవైనా ప్రత్యేక ప్రకటనకు అనుమతి సూచిక కాకుండా, సంస్థ బాధ్యతాయుత ప్రకటనలకు అంకితం చేసిన వాగ్దానాన్ని మరియు ఏఎస్సీఐ స్వతంత్ర ఫిర్యాదు పరిష్కార వ్యవస్థకు కట్టుబాటును తెలియజేస్తుందిబీ తప్పుడు సమాచారంతో కూడిన ప్రకటనలు పెరుగుతున్న నేపథ్యంలో వినియోగదారులు చూసే ప్రకటనలు నైతిక ప్రమాణాలను పాటిస్తున్నాయని నమ్మకాన్ని కలిగించడంలో ఈ గుర్తు కీలక పాత్ర పోషిస్తుందని సంస్థ సీఈఓ మనీషా కపూర్ పేర్కొన్నారు, పరిశ్రమ మొత్తం మరింత బాధ్యతాయుత ప్రకటన పద్ధతులను అనుసరించే దిశగా ఇది సానుకూల వంతెనగా పనిచేస్తుందని తెలిపింది, అలాగే సభ్యుల భాగస్వామ్యాన్ని విస్తరించి బాధ్యతాయుత ప్రకటనలపై ప్రజల్లో అవగాహన పెంపు ఏఎస్సీఐ లక్ష్యంగా కొనసాగుతోంది.

## సిరీస్ బై మారియట్ భారతీయ హోటల్ విస్తరణ భవ్య ఆరంభం



మారియట్ ఇంటర్నేషనల్ తన కొత్త సేకరణ బ్రాండ్ అయిన సిరీస్ బై మారియట్‌ను భారతదేశంలో తొలి దశలోనే ఇరువై ఆరు హోటళ్లతో ప్రారంభించి ప్రపంచవ్యాప్త ప్రవేశాన్ని సాధించగా, కాన్సెప్ట్ హాస్పిటాలిటీ ప్రైవేట్ లిమిటెడ్ మరియు వారి ప్రముఖ బ్రాండ్ ది ఫెర్న్ హోటల్స్ అండ్ రిసార్ట్స్‌తో భాగస్వామ్యంగా ప్రాంతీయ ప్రత్యేకతను, స్థిరత్వాన్ని, అతిథి కేంద్రిత సేవలను ప్రతిబింబించే విధంగా ఎకో-స్నేహపూర్వక హోటళ్లను తన పోర్ట్‌ఫోలియోలో చేర్చుకుందిబీ వ్యాపార కేంద్రాలు, విశ్రాంతి ప్రదేశాలు, పర్యాటక గమ్యస్థానాలు వంటి దేశవ్యాప్తంగా ఇరవై మూడు పట్టణాల్లో 1900కి పైగా గదులు అందుబాటులోకి వస్తుండగా, దేశీయ ప్రయాణికుల పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా విశ్వసనీయ సేవలు, ప్రాంతీయ అనుభవాలు, సౌకర్యవంతమైన వసతి అందించడం ఈ బ్రాండ్ లక్ష్యంబీ అతిథుల కోసం గ్రాబ్ అండ్ గో అల్పాహారం, సింగిల్ లేడీ ట్రావెలర్ సేవలు, సాయంత్రపు ఆతిథ్యాలు, దీపారాధన, ఆరోగ్యకర నిద్ర సదుపాయాలు వంటి ప్రత్యేక కార్యక్రమాలు అందుబాటులో ఉంటాయిబీ భాగస్వామ్య హోటళ్ల అద్భుత స్పందనతో పాటు మరిన్ని స్థావరాలను దేశవ్యాప్తంగా వేగంగా విస్తరించనున్నామని కాన్సెప్ట్ హాస్పిటాలిటీ అధికారులు పేర్కొనగా, ఈ హోటళ్లు మారియట్ బోన్‌వోయ్ ప్రయాణ ప్రోగ్రామ్‌లో భాగమై సభ్యులకు ప్రత్యేక ప్రయోజనాలు అందించనున్నాయిబీ భారతదేశాన్ని ముఖ్య వృద్ధి మార్కెటుగా భావిస్తూ సిరీస్ బై మారియట్ భవిష్యత్తులో మరింత విస్తరణకు సిద్ధమవుతోంది. మారియట్ ఇంటర్నేషనల్ ఇన్ కార్పొరేషన్ భారతదేశంలో ది ఫెర్న్ హోటల్స్ & రిసార్ట్స్, సిరీస్ బై మారియట్‌ను ప్రారంభించడంతో, మారియట్ బోన్‌వోయ్ యొక్క 30కి పైగా అసాధారణ హోటల్ బ్రాండ్‌ల గ్లోబల్ పోర్ట్‌ఫోలియోలో భాగమైన సిరీస్ బై మారియట్ ప్రపంచవ్యాప్త అరం గేట్రం ప్రకటించింది. ఈ కొత్త కలెక్షన్ బ్రాండ్ మారియట్ ప్రపంచ ప్రమాణాల విశ్వసనీయ స్థిరత్వాన్ని అందిస్తూ ప్రాంతీయ స్వభావాన్ని వేడుక చేసుకోవడానికి రూపొందించబడింది.

# ఆక్సిస్ మల్టీ-అసెట్ యాక్టివ్ ఫండ్ ఆఫ్ ఫండ్స్

AXIS MUTUAL FUND

ముంబైలో ఆక్సిస్ మ్యూచువల్ ఫండ్ ఆక్సిస్ మల్టీ-అసెట్ యాక్టివ్ ఫండ్ ఆఫ్ ఫండ్స్ ప్రారంభించింది, ఇది ఓపెన్ ఎండెడ్ ఫండ్ ఆఫ్ ఫండ్స్ స్కీంబీ ఈ ఫండ్ సింగిల్ విండో పరిష్కారంగా పెట్టుబడిదారులకు విభిన్న అసెట్‌లలో (ఈక్విటీ, డెబ్ట్, బంగారం, వెండి) వ్యూహాత్మకంగా పెట్టుబడులు చేయడానికి అవకాశం ఇస్తుంది. న్యూఫండ్ ఆఫర్ నవంబర్ 21 నుండి డిసెంబర్ 5, 2025 వరకు ప్రారంభమవుతుంది. ఫండ్ గణాంక, మార్కెట్ ట్రెండ్స్, మాక్రో సూచికలు, కమోడిటీ ఫ్యాక్టర్స్ ఆధారంగా అసెట్‌లలో డైనమిక్ అలోకేషన్ చేస్తుంది.

ఫండ్ ఆఫ్ ఫండ్స్ నిర్మాణం పెట్టుబడిదారులకు ప్రత్యేక లాభాలు అందిస్తుందిబీ ఒకే ఫండ్ మేనేజర్ లేదా పెట్టుబడి శైలిపై ఆధారపడకుండా, వేగవంతంగా రీబ్యాలెన్సింగ్ చేయవచ్చు, అలాగే పన్ను భారం లేకుండా అసెట్‌లలో మార్పులు చేయవచ్చు. ఈ విధానం పెట్టుబడిదారులకు విభిన్న మార్కెట్ పరిస్థితులలో మంచి ఫలితాలు అందించడంలో సహాయపడుతుంది. ఆక్సిస్ మల్టీ-అసెట్ యాక్టివ్ ఫండ్ డైనమిక్, మోడల్ ఆధారిత విధానంతో ఈక్విటీ, డెబ్ట్, కమోడిటీ మిశ్రమాన్ని సమర్థంగా నిర్వహిస్తుంది.

పాలనాత్మక, మోడల్ ఆధారిత అలోకేషన్ విధానంతో పెట్టుబడిదారులు మార్కెట్ యొక్క అప్రమత్త మార్పులను ఎదుర్కోవడానికి సన్నద్ధంగా ఉంటారు. ఈ ఫండ్ కనీస పెట్టుబడి 2 సంవత్సరాల క్షితిజం తో పెట్టుబడిదారులకు ఉద్దేశించబడింది. కనీస అప్లికేషన్ ₹100, తర్వాత ₹1 మల్టిపుల్స్‌లో, ఫండ్ మేనేజర్‌లు దేవాంగ్ షా, శ్రేయాష్ దేవల్కర్, అదిత్య పాగరియా మరియు మయాంక్ హ్యాంకి. దీని లక్ష్యం పెట్టుబడిదారులకు సులభమైన, స్థిరమైన, మరియు డైనమిక్ పెట్టుబడి అనుభవాన్ని అందించడం.

# కుమార్ మంగళం బిర్లా లండన్ విశ్వవిద్యాలయం గౌరవ డాక్టర్



కుమార్ మంగళం బిర్లా ఆదిత్య బిర్లా గ్రూప్ చైర్మన్‌గా, లండన్ విశ్వవిద్యాలయం ఫౌండేషన్ డే సందర్భంగా గౌరవ డాక్టర్ ఆఫ్ సైన్స్ (ఎకనామిక్స్) డిగ్రీతో సన్మానితులయ్యారు. ఈ వేడుకలో ఐదు ప్రముఖ వ్యక్తులు గౌరవ డిగ్రీలు మరియు ఫెలోషిప్‌లను పొందారు. సర్ హిలారీ

కుమార్ మంగళం బిర్లా ఆదిత్య బిర్లా గ్రూప్‌ను 41 దేశాలలో విస్తరించిన, 67 బిలియన్ డాలర్ల రెవెన్యూ కలిగిన, 110 బిలియన్ మార్కెట్ క్యాపిటలైజేషన్ ఉన్న భారతీయ మల్టీనేషనల్‌గా అభివృద్ధి చేశారు. బిర్లా కుటుంబానికి ఆరవ తరం వారసుడిగా, ఆయన విద్యా రంగంలో ముఖ్య పాత్ర పోషించి బిట్స్ పిలాని చాన్సలర్, ఐ.ఐ.ఎం. అహ్మదాబాద్ మరియు ఐఐటీ ఢిల్లీ అధ్యక్షుడిగా సేవలందించారు. లండన్ బిజినెస్ స్కూల్‌లో 15 మిలియన్ పౌండ్ల స్కాలర్‌షిప్‌ను స్థాపించారు.

ఫౌండేషన్ డే వేడుకలో లండన్ విశ్వవిద్యాలయం చాన్సలర్ ప్రిన్సెస్ రాయల్ చేత సన్మాన పత్రాలను అందజేయడం జరిగింది. కుమార్ మంగళం బిర్లా, "విద్యా ద్వారా సామాజిక మార్పును సృష్టించడం, కొత్త తరం అవకాశాలను విస్తరించడం మా కుటుంబం నమ్మకం. ఈ గౌరవం మా సంకల్పాన్ని మరింత స్ఫూర్తివంతం చేస్తుంది" అని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయం ప్రతివారి ప్రతిభను గుర్తించి, గౌరవ డిగ్రీలతో వారిని ప్రోత్సహించడంలో ఈ సంప్రదాయం కొనసాగుతోంది.

# విభోర్ స్టీల్ మెటల్ క్రాష్ బేరియర్ ఆర్డర్ సొంతం



హరియానా కేంద్రిత ఉన్నత ప్రమాణాల స్టీల్ ట్యూబ్స్ తయారీదారు, విభోర్ స్టీల్ ట్యూబ్స్ లిమిటెడ్, వేదా మెటాలిక్స్ నుండి మెటల్ క్రాష్ బేరియర్ సరఫరాకు రూ. 4.02 కోట్ల ఆర్డర్ పొందింది. ఈ క్రాష్ బేరియర్స్ ప్రాముఖ్యంగా హైవేలు, బ్రిడ్జిలు, ఎత్తైన ఎంబాంక్మెంట్లు వంటి ప్రమాద జాగ్రత్త ప్రాంతాల్లో వాహన ప్రమాదాల ప్రభావాన్ని తగ్గించడానికి ఉపయోగపడతాయి.

విఎస్టీఎల్ జూన్ 2025లో ఒడిశాలో 1.56 లక్షల ఎంటీ సామర్థ్యం గల గ్రీన్‌ఫీల్డ్ ప్లాంట్‌ను ప్రారంభించింది. ఈ ప్లాంట్‌లో క్రాష్ బేరియర్స్, పవర్ ట్రాన్స్‌మిషన్ లైన్ టవర్స్, ఎలక్ట్రిక్ రెసిస్టెన్స్ వెల్డెడ్ (ఇఆర్డబ్ల్యూ) మరియు గ్యాల్వనైజ్డ్ (జిఐ) పైపులు వంటి విలువ కలిగిన ఉత్పత్తులను ఉత్పత్తి చేస్తోంది. కొత్త సామర్థ్యం ప్రారంభంతో, కంపెనీ మొత్తం సామర్థ్యం 3 ప్లాంట్లలో 3,77,000 ఎంటీపిఏ కు చేరుకుంది.

చిత్రణలో, విభోర్ స్టీల్ స్టాండఅలోన్ నికర లాభం 60 శాతం పెరిగి రూ. 1.42 కోట్లు చేరింది. ఆపరేటింగ్ ఆదాయం 19 శాతం పెరిగి రూ. 281.76 కోట్లుగా నమోదైంది. కంపెనీ ఇఆర్డబ్ల్యూ పైపులు, హాట్ డిప్ గ్యాల్వనైజ్డ్ పైపులు, హాలో సక్షన్ పైపులు, ప్రైమర్ పెయింటెడ్ పైపులు వంటి ఉత్పత్తులను తయారు చేస్తోంది. జిందాల్ పైప్స్‌తో కాంట్రాక్ట్ మాన్యుఫాక్చరింగ్ ఒప్పందం ద్వారా 'జిందాల్ స్టార్' బ్రాండ్‌లో ఉత్పత్తులు సరఫరా చేయడం ద్వారా మొత్తం టర్నోవర్‌లో 80 శాతం భాగం వస్తోంది.

# టీసీఎస్-టీపీజీ భాగస్వామ్యం హైపర్వాల్ట్ ఏఐ డేటా కేంద్ర విస్తరణ




టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ తమ హైపర్వాల్ట్ ఏఐ డేటా కేంద్ర వ్యాపారాన్ని వేగంగా విస్తరించేందుకు టీపీజీ నుంచి భారీ పెట్టుబడి పొందింది. ఈ భాగస్వామ్యం ద్వారా గిగావాట్ల స్థాయిలో ఏఐ సిద్ధ డేటా కేంద్రాలను నిర్మించే ప్రణాళికను టీసీఎస్ అమలు చేయనుంది. మొత్తం రూ.18,000 కోట్ల పెట్టుబడిలో టీపీజీ రూ.8,820 కోట్లు పెట్టుబడి పెట్టగా, హైపర్వాల్ట్‌లో 27.5% నుండి 49% వరకు వాటాను పొందే అవకాశం ఉంది. ఈ పెట్టుబడి టీసీఎస్‌కు పెట్టుబడి భారం తగ్గించడమే కాక, దీర్ఘకాలిక విలువ సృష్టించడానికి దోహదం చేస్తుందని కంపెనీ విశ్వసిస్తోంది.

డేటా కేంద్రాలు పచ్చ ఇంధనం, సాంకేతికత, రియల్ ఎస్టేట్ రంగాల కలయికగా ఎదుగుతున్న నేపథ్యంలో టీపీజీ ఈ పెట్టుబడిని తన రైజ్ క్లైమెట్, గ్లోబల్ సౌత్ ఇనిషియేటివ్, ఆసియా రియల్ ఎస్టేట్ వ్యాపారాల ద్వారా పురోగతి దిశగా తీసుకెళ్తోంది. భారతదేశంలో వేగంగా పెరుగుతున్న ఏఐ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని గిగావాట్ల స్థాయి మౌలిక సదుపాయాల నిర్మాణం అవసరమవుతుండగా, ఈ భాగస్వామ్యం దేశపు డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు నూతన శక్తినిస్తుంది. ప్రముఖ హైపర్‌స్కేలర్లు మరియు ఏఐ సంస్థలతో కలిసి పనిచేసి, అధిక సామర్థ్యంతో కూడిన, ద్రవ శీతలీకరణ, అధిక డెన్సిటీ ర్యాక్‌లు, శక్తి సామర్థ్యాలు కలిగిన డేటా కేంద్రాలను అభివృద్ధి చేయడం హైపర్వాల్ట్ లక్ష్యం.

ప్రస్తుతం దేశంలోని డేటా కేంద్ర సామర్థ్యం సుమారు 1.5 గిగావాట్లు ఉండగా, 2030 నాటికి ఇది 10 గిగావాట్లకు పైగా పెరగనుంది. 2019 నుంచి ఈ రంగంలో సుమారు 94 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వచ్చాయి. ఈ నేపథ్యంలో టీసీఎస్ హైపర్వాల్ట్ ద్వారా ప్రపంచస్థాయి ఏఐ సేవా మౌలిక సదుపాయాలను అందించేందుకు సిద్ధమవుతోంది. ఏఐ డేటా కేంద్రాలు, క్లౌడ్, ఏఐ ప్లాట్‌ఫార్ములు, పరిశ్రమల కోసం ఏఐ ఆధారిత పరిష్కారాలు వంటి విస్తృత సేవలతో టీసీఎస్ ప్రపంచవ్యాప్తంగా ఏఐ మార్పులను నడిపించే సంస్థగా నిలబడే లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్తోంది.

# ఏథర్ రిజ్టా ప్రారంభంతో శ్రీలంక ఈవీ విస్తరణ వేగవంతం




ఏథర్ ఎనర్జీ శ్రీలంకలో తన ఎలక్ట్రిక్ స్కూటర్ పోర్ట్‌ఫోలియోను విస్తరించేందుకు కొలంబో మోటార్ షోలో కొత్త రిజ్టా మోడల్‌ను అధికారికంగా ప్రారంభించింది. 2024 డిసెంబర్‌లో 450ఎక్స్ మోడల్‌తో శ్రీలంక మార్కెట్లో ప్రవేశించిన తర్వాత, కంపెనీ అక్కడ వేగంగా తన స్థితిని బలోపేతం చేసింది. ప్రస్తుతానికి ఎవల్యూషన్ ఆటో ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహణలో 40 అనుభవ కేంద్రాలు ఉండటం, ఏథర్ గ్రిడ్ ఫాస్ట్ ఛార్జర్ల ఏర్పాటు వంటి చర్యలు, దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పెంచే దిశగా కీలక అడుగులుగా నిలిచాయి.

రిజ్టా స్కూటర్ భారతదేశంలో, తరువాత నేపాల్‌లో విశేషమైన ఆదరణ పొందిన నేపథ్యంలో, శ్రీలంక రైడర్ల అవసరాలకు ఇది చక్కగా సరిపోతుందని ఏథర్ నమ్మకం వ్యక్తం చేసింది. విస్తారమైన మరియు సౌకర్యవంతమైన సీటింగ్, 34 లీటర్ల అండర్-సీట్ నిల్వ, ఎక్కువ లెగ్-రూమ్, స్కిడ్‌కంట్రోల్ వంటి భద్రతా లక్షణాలు ఈ స్కూటర్‌ను కుటుంబ వినియోగానికి అనువుగా మారుస్తాయి. 7-అంగుళాల టీఎఫ్‌టీ డిస్ప్లే, గూగుల్ మ్యాప్స్ నావిగేషన్, మ్యూజిక్ మరియు కాల్ కంట్రోల్ వంటి కనెక్టెడ్ ఫీచర్లు (రిజ్టా జెడ్లో లభ్యం) వాడుకరుల అనుభవాన్ని మరింత మెరుగుపరుస్తాయి. అంతర్జాతీయ మార్కెట్లలో తన వ్యూహాత్మక విస్తరణలో భాగంగా ఏథర్, 2023లో నేపాల్‌లో ప్రవేశించిన తర్వాత, 2024లో శ్రీలంకలో కూడా స్థిరమైన వృద్ధిని సాధించింది. ఈ రెండు దేశాల్లో సేవా కేంద్రాలు, అనుభవ కేంద్రాలు పెరుగుతున్నాయి. భారతదేశంలో మాత్రం 2025 సెప్టెంబర్ నాటికి 524 అనుభవ కేంద్రాలు, 3,643 ఫాస్ట్-చార్జింగ్ స్టేషన్లతో భారీ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకుంది. ఈ అంతర్జాతీయ విస్తరణ ఏథర్‌ను దక్షిణాసియా ఎలక్ట్రిక్ మొబిలిటీ రంగంలో వేగంగా ఎదుగుతున్న నాయకుడిగా నిలబెడుతోంది.

# క్రోమా బ్లాక్ ఫ్రైడే సేల్ భారీ తగ్గింపు ఆఫర్లు




క్రోమా తన వార్షిక బ్లాక్ ఫ్రైడే సేల్ను నవంబర్ 22 నుండి 30 వరకు నిర్వహిస్తున్నట్లు ప్రకటించింది. ఈసారి అన్ని కేటగిరీల్లో 50% వరకు తగ్గింపులు అందుబాటులో ఉండగా, నూతన సంవత్సరానికి ముందే వినియోగదారులు అధునాతన ఎలక్ట్రానిక్ ఉత్పత్తులను తక్కువ ధరలకు కొనుగోలు చేసే అవకాశాన్ని కల్పిస్తోంది. స్మార్ట్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, టెలివిజన్లు, వాషింగ్ మెషీన్లు, ఆడియో పరికరాలు వంటి విభాగాల్లో ప్రత్యేక ఆఫర్లు ప్రత్యేకంగా రూపొందించబడ్డాయి.

స్మార్ట్‌ఫోన్ విభాగంలో ఐఫోన్ 16, ఐఫోన్ 17, ఐఫోన్ ఎయిర్ వంటి మోడళ్లపై ఆకర్షణీయమైన ప్రారంభ ధరలు ప్రకటించగా, ఒప్పో మరియు వన్‌ప్లస్ మోడళ్లపై కూడా ముఖ్యమైన తగ్గింపులు లభిస్తున్నాయి. టీవీ విభాగంలో 50% వరకు తగ్గింపుతో పాటు 55-అంగుళాల లేదా దానికి తక్కువ పరిమాణం ఉన్న టీవీ కొనుగోలు చేస్తే ఎల్‌జీ సౌండ్బార్‌ను భారీ తగ్గింపుతో ఆఫర్ చేస్తున్నారు. సామ్‌సంగ్ 75-అంగుళాల టీవీ మరియు క్రోమా 55-అంగుళాల టీవీలపై కూడా పెద్ద మొత్తంలో ధర తగ్గింపులు అమలులో ఉన్నాయి. వాషింగ్ మెషీన్‌లు, ల్యాప్‌టాప్‌లలో సామ్‌సంగ్, మాక్‌బుక్ ఎయిర్ ఎం4, లెనోవో మోడళ్లపై కూడా వినియోగదారులకు ఆకర్షణీయమైన ధరలు సిద్ధంగా ఉన్నాయి.

ఈ సేల్ సందర్భంగా క్రోమా ప్రతినిధులు, భారత్‌లో బ్లాక్ ఫ్రైడే ఒక ప్రముఖ షాపింగ్ వారం అయిందని, ఈ ఏడాది వినియోగదారులు సులభంగా అప్‌గ్రేడ్ చేసుకునేలా అర్థవంతమైన ధర తగ్గింపులు, బ్యాంక్ ఆఫర్లు, ఈఎంఐ సదుపాయాలు అందుబాటులో ఉంచామని తెలిపారు. ఆఫర్లు దేశవ్యాప్తంగా ఉన్న క్రోమా స్టోర్లలో, క్రోమా వెబ్‌సైట్‌లో మరియు టాటా న్యూ యాప్‌లో అందుబాటులో ఉన్నాయి. అయితే ఈ ఆఫర్లు బ్యాంక్ క్యాష్‌బ్యాక్‌లు, ఎక్స్ఛేంజ్ వాల్యూ వంటి షరతులకు లోబడి ఉండి, నగరం లేదా స్టోర్‌ను బట్టి మారవచ్చు.

# ఇన్విక్టా డయాగ్నస్టిక్స్‌లో కీలక పెట్టుబడితో వృద్ధి వేగం



ఐపీఓ దిశగా పయనిస్తున్న ఇన్విక్టా డయాగ్నస్టిక్ లిమిటెడ్‌లో జీనా సికో లైఫ్కేర్ వ్యవస్థాపకుడు ఆచార్య మణీష్ గ్రోవర్ 1.37% వాటాను సెకండరీ ట్రాన్సాక్షన్ ద్వారా కొనుగోలు చేసి కంపెనీ అభివృద్ధిపై పెట్టుబడిదారుల నమ్మకాన్ని మరింత బలపరచారు. 33,08,800 షేర్లతో ₹28.12 కోట్లు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్న ఈ కంపెనీ, ఐపీఓ ద్వారా లభించే నిధుల్లో ₹21.11 కోట్లు మహారాష్ట్రలో ఐదు కొత్త డయాగ్నస్టిక్ కేంద్రాల స్థాపనకు అవసరమైన వైద్య పరికరాల కొనుగోలుకు వినియోగించుకోనుంది. మిగిలిన నిధులను సాధారణ సంస్థ అవసరాలు మరియు ఇష్యూ ఖర్చులకు కేటాయించనుంది. ముంబై మెట్రోపాలిటన్ ప్రాంతంలో 'పీ సీ డయాగ్నస్టిక్స్' పేరుతో పనిచేస్తున్న ఈ సంస్థ రేడియాలజీ, పాథాలజీ విభాగాల్లో విస్తృత సేవలను అందిస్తూ హబ్-స్పోక్ మోడల్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. సంస్థకు దార్శనికతనిచ్చిన స్థాపకులు డాక్టర్ కేతన్ జయంతిలాల్ జైన్, డాక్టర్ సంకేత్ వినోద్ జైన్ తో పాటు రోహిత్ ప్రకాశ్ శ్రీవాస్తవ మొదలైన ప్రమోటర్లు కంపెనీ వ్యూహాత్మక పురోగతిలో కీలక పాత్ర పోషిస్తున్నారు.

## హైదరాబాద్‌లో కాఫ్ కొత్త బ్రాండ్ స్టోర్ గ్రాండ్ ఆవిష్కరణ




కాఫ్ అప్లయన్సెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్‌లోని కోటి ట్రూప్ బజార్‌లో మి/స్ విహాన్ గోయల్ గ్యాలరీ పేరుతో కొత్త ప్రత్యేక బ్రాండ్ స్టోర్‌ను ప్రారంభించి దేశవ్యాప్తంగా ఆధునిక బిల్ట్‌ఇన్ వంటగది పరిష్కారాలను మరింత చేరువ చేస్తూ తన రిటైల్ విస్తరణను బలోపేతం చేసిందిబీ నూతన స్టోర్‌లో చిమ్నీలు, కుక్‌టాప్‌లు, హాబ్స్, ఓవెన్లు, మైక్రోవేవ్‌లు, డిష్‌వాషర్లు, వైన్ కూలర్లు, సింకులు మరియు ప్రీమియం కిచెన్ హార్డ్‌వేర్ వంటి విస్తృత శ్రేణి ఉత్పత్తులను ప్రత్యక్ష ప్రదర్శనలతో అనుభవించే అవకాశం లభించగా, సాంకేతిక నైపుణ్యం, నాణ్యమైన తయారీ, ఆధునిక డిజైన్‌ల సమ్మిళితాన్ని వినియోగదారులు ప్రత్యక్షంగా చూడగలుగుతున్నారుబీ ఈ సందర్భంగా కాఫ్ ఇండియా సీఓఓ నలిన్ కుమార్ మాట్లాడుతూ హైదరాబాద్ ఆధునిక వంటగది పరికరాలను ఎంతో స్వాగతించే మార్కెట్‌గా నిలుస్తుందని, ఈ స్టోర్ మరింత కుటుంబాలకు సౌలభ్యం, సౌకర్యం, అందాన్ని అందించే కాఫ్ ఉత్పత్తులను చేరువ చేస్తుందని తెలిపారుబీ నవంబర్ ఇరవై ఒకటో తేదీన ప్రారంభమైన ఈ స్టోర్‌తో కాఫ్ దేశవ్యాప్తంగా తన ప్రత్యేక అవుట్‌లెట్లు మరియు అనుభవ కేంద్రాల నెట్‌వర్క్‌ను విస్తరించుతూ హైదరాబాద్ వినియోగదారులకు వారి జీవనశైలి అవసరాలకు సరిపోయే అనుకూల వంటగది పరిష్కారాలను అందిస్తో ంది.

## కనెక్టెడ్ మొబిలిటీ స్టార్టప్‌లో మారుతి సుజుకి కొత్త పెట్టుబడి




మారుతి సుజుకి తన ఇన్నోవేషన్ ఫండ్ ద్వారా కనెక్టెడ్ మొబిలిటీ ఆధారిత ర్యావిటీ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో దాదాపు రెండు కోట్లు పెట్టుబడి పెట్టి 7.84 శాతం వాటాను పొందుతూ వినియోగదారుల వాహన అనుభవాన్ని డేటా ఆధారిత విశ్లేషణలతో మరింత మెరుగుపరచే దిశగా అడుగుపెట్టిందిబీ నవీన ఆలోచనలతో సంస్థ అవసరాలకు అనుగుణమైన సాంకేతిక పరిష్కారాలను సృష్టించే స్టార్టప్‌లలో వ్యూహాత్మక పెట్టుబడులు పెట్టడం ఈ ఫండ్ లక్ష్యమై ఉండగా, ఇది వారి మూడో పెట్టుబడిగా నిలిచిందిబీ వినియోగదారుని కేంద్రంగా ఉంచిన వ్యాపార విధానానికి అనుగుణంగా స్టార్టప్‌లతో సహసృష్టి ద్వారా వేగవంతమైన, ఆధునిక పరిష్కారాలను అమలు చేయగలనన్న నమ్మకంతో ఈ పెట్టుబడిని చేసినట్లు సంస్థ నిర్వాహకులు తెలిపారుబీ ర్యావిటీ ప్రతినిధులు కూడా తమ కృత్రిమ మేధస్సు, విశ్లేషణ, మొబిలిటీ నైపుణ్యాలతో మారుతి సుజుకి విశ్వాసాన్ని నిలబెట్టుకునేందుకు కట్టుబడి ఉన్నామని పేర్కొంటూ, ఇరువైపుల బలాలు కలిసినప్పుడు వినియోగదారుల ఆనందం మరింత పెరుగుతుందని అన్నారు.

## సీడీఎస్‌ఎల్ ఆత్మనిర్భర రీతిలో ఐడియథాన్ ప్రారంభం

CDSL
Convenient • Dependable • Secure
REIMAGINE
ideathon

సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్ (సీడీఎస్‌ఎల్) ఆత్మనిర్భరతను ఉద్దేశించి యువ విద్యార్థులను ఆహ్వానించే తొలి ఐడియథాన్‌ను ప్రారంభించి, భారతీయ పెట్టుబడి విద్య మరియు మార్కెట్ పాల్గొనడాన్ని కొత్తదనం, సమగ్రతతో రూపొందించడానికి అవకాశాలను కల్పిస్తోందిబీ సీడీఎస్‌ఎల్ వ్యవస్థ దేశంలో 21 కోట్ల డిమాట్ ఖాతాలను కాపాడుతూ, పెట్టుబడిదారుల పాల్గొనడాన్ని మరింత విస్తరించడానికి, అంతర్నిర్మిత సమస్యలను పరిష్కరించడానికి, యువ ఆవిష్కర్తలను ప్రేరేపిస్తోందిబీ గేమిఫికేషన్, వ్యవహార మార్పులు, సాంకేతికత, కమ్యూనిటీ-బిల్డింగ్ వంటి మార్గాల్లో సమస్యలకు సృజనాత్మక పరిష్కారాలను ప్రతిపాదించవచ్చని, వీటి మూల భీతులు అధికార, భాగస్వామ్యం మరియు నమ్మకం ఉండాలని ఈ ప్రతిభ పరీక్షలో ప్రత్యేకంగా కోరుతున్నారుబీ మొత్తం 11.5 లక్షల రూపాయల బహుమతులతో ఐడియథాన్ విద్యార్థులను క్రియాత్మక ఆవిష్కరణలకు ప్రోత్సహిస్తూ, ఆర్థిక వ్యవస్థలో సమర్థ, బాధ్యతాయుత, స్వీయ నిర్ణయక్షమంపెట్టుబడిదారులను తియ్యడం లక్ష్యంగా సీడీఎస్‌ఎల్ ఈ ప్రయత్నాన్ని ముందుకు తీసుకువస్తోంది.

## కోటక్ మహీంద్రా బ్యాంక్ 40వ స్థాపన రోజు షేర్ స్ప్లిట్




కోటక్ మహీంద్రా బ్యాంక్ 40వ స్థాపన దినోత్సవాన్ని పురస్కరించుకుని, తన బోర్డు ఆమోదంతో షేర్ స్ప్లిట్ (ఉపవిభజన) నిర్ణయించిందిబీ ప్రస్తుతం ₹5 రూపాయల ముఖ విలువ గల ప్రతి షేర్‌ను ₹1 రూపాయల షేర్లుగా విభజించడం ద్వారా షేర్లను మరింత అందుబాటులోకి తీసుకురావడం, ద్రవ్యతను పెంచడం, ముఖ్యంగా రీటైల్ ఇన్వెస్టర్లను ప్రేరేపించడం లక్ష్యంగా ఉందిబీ పార్ట్‌టైం చైర్మన్ సి.ఎస్. రాజన్ మరియు ఎంఆర్‌డి అండ్ సీఈఓ అశోక్ వాస్వానీ, 40 సంవత్సరాల నమ్మకం, సృజనాత్మకతా ప్రయాణాన్ని గుర్తుచేసుకుని, ఈ షేర్ స్ప్లిట్ ద్వారా విస్తృత పెట్టుబడి భాగస్వామ్యానికి అవకాశాన్ని కల్పిస్తామని, కోటక్ వృద్ధి కథలో మరిన్ని ఇన్వెస్టర్లను ఆహ్వానిస్తున్నామని తెలిపారుబీ ఈ ప్రక్రియకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సభ్యులు మరియు ఇతర నియంత్రణ సంస్థల ఆమోదాలు అవసరమని, అన్ని క్లియరెన్సులు వచ్చిన రెండు నెలల్లో అమలు కాబోతుందని స్పష్టం చేశారు.

## పోషకాహారాన్ని కోల్పోకుండా వెగన్ డైట్ గైడ్



వెగన్ జీవనశైలికి మారడం ఆరోగ్యం, స్థిరత్వం, దయభావాన్ని పెంపొందించే దశగా భావించవచ్చు, కానీ సరైన ప్రణాళిక లేకపోతే ముఖ్యమైన పోషకాల లోటు రావచ్చు. రితిక సమద్దార్, డైటెటిక్స్ రీజియనల్ హెడ్, మాక్స్ హెల్త్‌కేర్, డెల్హీ ప్రకారం, ఆరోగ్యకరమైన వెగన్ డైట్ కోసం వంటలో కాయలతో నిండిన రంగులుగా ఉన్న కూరగాయలు మరియు పండ్లను ప్లేటులో సగం, శ్రద్ధగా ఎంచుకున్న లెగ్యూమ్స్, బియ్యం, మిల్లెట్లు, సంపూర్ణ ధాన్యాలు మిగిలిన సగం, అలాగే నల్లిముతి, బాదం వంటి ఆరోగ్యకరమైన కొవ్వులు కలిపి సంతులిత ఆహారం తీసుకోవడం అవసరం. బాదం రోజువారీగా ప్రోటీన్, ఫైబర్ మరియు విటమిన్ ఇ, మాగ్నీషియం, పొటాషియం వంటి 15 ముఖ్యమైన పోషకాలను అందిస్తూ శక్తివంతమైన ఆహారంగా పనిచేస్తుంది. విభిన్న సారినీ లెగ్యూమ్స్, బియ్యం, కూరగాయలు, సీడ్స్, బాదం, ఆకుపచ్చ కూరగాయలు మరియు ఆరెంజ్-రెడ్ కూరగాయలు వంటి ఆహారాలను కలిపి సరైన ప్రోటీన్ మరియు యాంటీ ఆక్సిడెంట్ల సమతుల్యతను అందించవచ్చు. వెగన్ డైట్‌లో విటమిన్ బి12, విటమిన్ డి, ఐరన్, కాల్షియం వంటి ముఖ్యమైన పోషకాలను ఫోర్టిఫైడ్ ఆహారాల ద్వారా లేదా అవసరమైతే సప్లిమెంట్స్ ద్వారా అందించడం అవసరం. విభిన్నమైన ఆహారాలను ఎంచుకోవడం, స్థిరమైన అలవాట్లను ఏర్పరచుకోవడం, అవసరమైతే నిపుణుల సలహా తీసుకోవడం ద్వారా వెగన్ డైట్ సంపూర్ణ, పోషకాహారపూర్ణ, సంతృప్తికరమైనది అవుతుంది, మరియు రోజూ బాదం తీసుకోవడం దీనిలో కీలక భాగంగా ఉంటుంది.

## బయోరీఫాం తో భారత్ ప్లాస్టిక్ రహిత భవిష్యత్తు



హైదరాబాద్‌లోని ఇన్నోవేటివ్ స్టార్టప్ బయోరీఫాం సస్టైనబుల్ ప్యాకేజింగ్ రంగంలో 100% బయోడిగ్రేడబుల్, కంపోస్ట్ చేయదగిన పదార్థాలతో భారత్‌లో పర్యావరణానుకూల ప్యాకేజింగ్ భవిష్యత్తును పునర్వ్యవస్థీకరిస్తోందిబీ కోటక్ బిజ్‌లాబ్స్ యాక్సిలరేటర్ ప్రోగ్రాం ద్వారా కంపెనీకి వ్యూహాత్మక మార్గదర్శకత్వం, పరిశ్రమ సంబంధాలు లభించాయి, సిపెట్ చెన్నైతో ఉత్పత్తి పరీక్ష మరియు సర్టిఫికేషన్, బయో-ఇంక్ రంగంలో సహకారాలు, ఇండియన్ ప్లాస్టిక్స్ ఇన్స్టిట్యూట్ మరియు ప్రివెంట్ వెయస్ట్ అలయన్స్ పరిచయాలు ద్వారా మార్కెట్లో స్థిర స్థానం పొందింది. ఈ మద్దతుతో బయోరీఫాం సర్టిఫికేషన్ ప్రక్రియ ప్రారంభించి, వ్యాపారాన్ని విస్తరించి, రెండు కొత్త క్లయింట్లను పొందగా, ₹1.5 కోట్ల ఏ.ఆర్.ఆర్. సాధించిందిబీ డి2సి రంగంలో పాయలట్ ప్రారంభానికి సిద్ధమవుతూ, దేశంలో సస్టైనబుల్ ప్యాకేజింగ్ విప్లవానికి దారితీస్తోంది.

# పర్యావరణ హామీలకు కార్యాచరణ



● డెక్కన్ సూత్రాల ప్రకారం జీ20 ఆహార భద్రతా కార్యాచరణ ఉండాలి ● అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఆర్థిక, సాంకేతిక వనరులను సకాలంలో ఇవ్వాలి ● భారత్‌లో జరిగిన జీ20 తీర్మానాన్ని ప్రాతిపదికగా తీసుకోవాలి ●జీ20 సదస్సు - 2025లో ప్రధాని మోదీ ప్రసంగం, గ్లోబల్ సౌత్, సంపన్న దేశాలకు ప్రధాని

జోహన్నెస్బర్గ్: డెక్కన్ సూత్రాల ప్రకారం ఆహార భద్రతపై జీ20 కూటమి కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని దక్షిణాఫ్రికాలోని జోహన్నెస్బర్గ్లో జరుగుతున్న జీ20 సదస్సు – 2025 వేదికగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపునిచ్చారు. రెండేళ్ల క్రితం భారత్‌లో జరిగిన జీ20 సదస్సులో చేసిన తీర్మానాన్ని ఇందుకు ప్రాతిపదికగా తీసుకోవాలని కోరారు. అభివృద్ధి చెందిన దేశాలు హామీలకు కట్టుబడి పర్యావరణ పరిరక్షణ చర్యల కోసం అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఆర్థిక, సాంకేతిక వనరులను సకాలంలో ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

అంతర్జాతీయ స్థాయి సంస్థలు, వేదికల్లో వాణిని వినిపించేలా గ్లోబల్ సౌత్కు సముచిత స్థానాన్ని కల్పించాలన్నారు. జీ20 సదస్సుకు భారత్ ఆతిథ్యమిచ్చిన సందర్భంగా ఆఫ్రికన్ యూనియన్కు జీ20 కూటమిలో శాశ్వత సభ్యత్వాన్ని ఇచ్చిన విషయాన్ని మోదీ గుర్తుచేశారు. దాన్ని కీలకమైన ముందడుగుగా ప్రధాని అభివర్ణించారు. జీ20 దేశాలు ఇకపైనా కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. జీ20 సదస్సు – 2025 ప్రారంభ సెషన్లో ప్రధాని మోదీ చేసిన ప్రసంగం వివరాలను భారత విదేశాంగ శాఖ కార్యదర్శి (ఆర్థిక సంబంధాలు) సుధాకర్ దలేల మీడియాకు వెల్లడించారు.

**భారత్ తీర్మానాలను కొనసాగించడం ప్రశంసనీయం**

"నిపుణుల వలసలు, టూరిజం, ఆహార భద్రత, ఏఐ టెక్నాలజీ, డిజిటల్ ఎకానమీ, ఇన్నోవేషన్, మహిళా సాధికారత వంటి విభాగాలపై ప్రస్తుతం జీ20కి ఆతిథ్యమిస్తున్న దక్షిణాఫ్రికా సముచిత ప్రాధాన్యం ఇచ్చింది. భారత్‌లోజరిగిన గత జీ20 సదస్సు సందర్భంగా చేసిన పలు చారిత్రక తీర్మానాలను ఈసారి కూడా దక్షిణాఫ్రికా కొనసాగించడం ప్రశంసనీయం" అని ప్రధాని మోదీ చెప్పారు.

**మానవ కేంద్రీకృత భవిష్యత్తును నిర్మిస్తాం**

"మానవ కేంద్రీకృత, సుస్థిర, సమ్మిళిత భవిష్యత్తును నిర్మించాలనే విజన్తో భారత్ ముందుకు సాగుతోంది. అంతర్జాతీయ సమాజపు స్థూల లక్ష్యాలతో పొందిక కుదిరేలా భారతదేశ వికాస ప్రణాళిక ఉంటుంది. కొత్తకొత్తగా చుట్టుముడుతున్న ముప్పులను తట్టుకొని నిలువగలిగేలా భారత్ సన్నద్ధం అవుతోంది. విపత్తులతో కలిగే ముప్పును వీలైనంత తగ్గించడం, పర్యావరణ మార్పుల ప్రతికూలతలను ఎదుర్కోవడం, కర్బన రహిత ఇంధన వనరుల వినియోగాన్ని పెంచడం, ఆహార వ్యవస్థలను బలోపేతం చేయడంపై జీ20 దేశాలు కలిసికట్టుగా పనిచేయాలి. ఐకమత్యంగా ముందుకు సాగితేనే ఇలాంటి అంశాలపై ప్రభావవంతంగా పనిచేయగలం" అని జీ20 సదస్సు సందర్భంగా జరిగిన మరో సెషన్లో ప్రధాని మోదీ పేర్కొన్నారు.

**నాలుగు అంశాలకు అత్యధిక ప్రాధాన్యం**

ఈసారి జీ20 సదస్సులో నాలుగు అంశాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారని భారత విదేశాంగ శాఖ కార్యదర్శి (ఆర్థిక సంబంధాలు) సుధాకర్ దలేల తెలిపారు. విపత్తు



స్పందన – నష్టనివారణ చర్యలు, రుణాలను తీర్చే దిశగా అల్ప ఆదాయా దేశాల బలోపేతం, ఆర్థిక వికాసం కోసం అరుదైన ఖనిజ నిక్షేపాల అన్వేషణ, కర్బన రహిత ఇంధన వనరుల వినియోగాన్ని ప్రోత్సహించడానికి ఆర్థిక వనరుల లభ్యతను పెంచడం అనేవి ఈ జాబితాలో ఉన్నాయన్నారు. ఈసారి జీ20 సదస్సు థీమ్గా ఉన్న 'సంఘీభావం, సమానత్వం, సుస్థిరత' సాధనకు నడుంబిగించాలని కూటమి దేశాలు నిర్ణయించాయని ఆయన పేర్కొన్నారు. ఈ సదస్సులో చివరి రోజైన ఆదివారం(నవంబరు 23న) మరో సదస్సులో భారత ప్రధాని ప్రసంగిస్తారని సుధాకర్ దలేల వెల్లడించారు. ఈసందర్భంగా బ్రెజిల్, దక్షిణాఫ్రికా దేశాల ప్రభుత్వాధినేతలతో మోదీ సమావేశం అవుతారని తెలిపారు.

# చండీగఢ్ చుట్టూ కొత్త రాజకీయాలు



**కేంద్రం ప్రతిపాదనపై ఆప్-కాంగ్రెస్-అకాలీదల్ పార్టీలు ఆగ్రహం**

న్యూఢిల్లీ : చండీగఢ్ కేంద్రంగా కొత్త రాజకీయాలు మొదలయ్యాయా? ఆ ప్రాంతాన్ని ఆర్టికల్ 240 తేవాలని కేంద్రం ఆలోచన చేస్తోందా? శీతాకాల సమావేశాల్లో బిల్లు తేవాలని ప్లాన్ చేసిందా? కేంద్రం నిర్ణయాన్ని అధికార ఆప్, విపక్ష కాంగ్రెస్ పార్టీలు తప్పుబడుతున్నాయా? ఈ నేపథ్యంలో కేంద్రం ఎలాంటి అడుగులు వేయనుంది? ఉత్తరాదిలో ఇప్పుడు దీనిపై చర్చ మొదలైంది.పంజాబ్–హర్యానా రెండు రాష్ట్రాలకు ఉమ్మడి రాజధాని చండీగఢ్. అయితే చండీగఢ్ పాలనా బాధ్యతలను పంజాబ్ గవర్నర్ అడ్మినిస్ట్రేటర్గా వ్యవహరిస్తున్నారు. అయితే చండీగఢ్ ప్రాంతాన్ని ఆర్టికల్ 240 కిందకు తీసుకురావాలని భావిస్తోంది కేంద్రప్రభుత్వం. అదే చేస్తే ఆ ప్రాంతంపై పంజాబ్ గవర్నర్ పాత్ర బలహీనపడుతుందని అక్కడి ప్రభుత్వం ఆలోచన. ఆ ప్రాంతంపై రాష్ట్రపతి నియంత్రణ పెరుగుతుందని అంచనా వేస్తున్నాయి రాజకీయ పార్టీలు.చండీగఢ్ అధికారంపై డిసెంబర్లో జరగనున్న శీతాకాల సమావేశాల్లో బిల్లు తీసుకురావాలని కేంద్రం ప్రయత్నాలు ముమ్మరం చేసింది. కేంద్రం నిర్ణయంపై పంజాబ్లోని అధికార–విపక్షాలు భగ్గుమన్నాయి. ఇది ముమ్మాటికీ పంజాబ్ ప్రయోజనాలకు విరుద్ధమని తెగేసి చెబుతున్నాయి. చండీగఢ్ అధికారాలను పంజాబ్ నుంచి తొలగించేందుకు మోదీ సర్కార్ ఈ స్కెచ్ వేసిందని అంటున్నాయి.

చండీగఢ్ పరిపాలనా స్వరూపాన్ని మార్చేందుకు కేంద్రం రాజ్యాంగ సవరణ ప్రతిపాదన చేయనుంది. దీనికి సంబంధించి 131వ రాజ్యాంగ సవరణ బిల్లు–2025ను పార్లమెంటులో ప్రవేశపెట్టాలని భావిస్తోంది. దీనివల్ల చండీగఢ్ను రాజ్యాంగంలోని ఆర్టికల్ 240 పరిధిలోకి తీసుకు రావాలని భావిస్తోంది. ఆర్టికల్ 240 ప్రకారం రాష్ట్రపతికి అండమాన్ నికోబార్ దీవులు, లక్షద్వీప్, డామన్ అండ్ డయ్యూ కేంద్ర పాలిత ప్రాంతాల మాదిరిగా చండీగఢ్పై నేరుగా నిబంధనలను రూపొందించే అధికారం దక్కనుంది.కేంద్ర ప్రభుత్వం నిర్ణయంపై భగ్గుమన్నారు పంజాబ్ సీఎం భగవంత్ మాన్. పంజాబ్ రాజధానిని లాక్కోవడానికి కేంద్రం కుట్ర చేస్తోందని విమర్శించారు. చండీగఢ్ నిత్యం పంజాబ్లో అంతర్భాగంగా ఉంటుందన్నారు. చండీగఢ్ నిర్మాణానికి మా గ్రామాలను ధ్వంసం చేశారని, దానిపై హక్కు కేవలం మాకు మాత్రమే ఉంటుందని తేల్చిచెప్పారు. దీనిపై వెనక్కి తగ్గేది లేదన్నారు. పంజాబ్లోని అధికార ఆప్, విపక్ష కాంగ్రెస్, శిరోమణి అకాలీదల్ పార్టీల నేతలు ఇందుకు ససేమిరా అంగీకరించేది లేదని అంటున్నారు. ఈ సవరణను పంజాబ్ ప్రభుత్వం అనుమతించదని తేల్చేశారు.పంజాబ్ కాంగ్రెస్ అధ్యక్షుడు అమరీందర్ సింగ్ రాజా కేంద్రం ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకించారు. చండీగఢ్ పంజాబ్కు చెందినది, దానిని లాక్కోవడానికి చేసే ఏ ప్రయత్నమైనా తీవ్ర పరిణామాలను కలిగి ఉంటుందని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం అలాంటి దుస్సాహసం చేయకూడదన్నారు.శిరోమణి అకాలీదల్ అధికార ప్రతినిధి దల్జిత్ సింగ్ చీమా ఖండించారు. కేంద్రం ప్రతిపాదనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దేశం శ్రీ గురు తేజ్ బహదూర్ సాహిబ్ 350వ అమరవీరుల వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్న సమయంలో కేంద్రం.. పంజాబ్ నుండి చండీగఢ్ను వేరు చేయడానికి కుట్ర పన్నుతుందని ఎప్పుడూ ఊహించలేదన్నారు.ఆప్–కాంగ్రెస్–అకాలీదల్ నేతల వాదనను తోసిపుచ్చింది పంజాబ్ బీజేపీ. తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నారని బీజేపీ ఎంపీ ప్రవీణ్ ఖండేల్వాల్ అన్నారు. చండీగఢ్ను పూర్తి కేంద్రపాలిత ప్రాంతంగా చేయడం, ఆర్థిక అభివృద్ధిని వేగవంతం చేస్తుందని పేర్కొన్నారు. పంజాబ్ పరిపాలనలో పెట్టుబడిదారులు అనిశ్చితంగానే ఉన్నారని పేర్కొన్నారు. యూటీ హోదాతో సమర్థవంతంగా అమలు చేయడానికి వీలు కల్పిస్తుందన్నారు.

# బిహార్ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగింది

● ప్రశాంత్ కిషోర్ సంచలన ఆరోపణలు ● సేకరించిన అభిప్రాయాలకు, వెలువడిన ఫలితాలకు పొంతన లేదు
● ప్రజలకు తెలియని పార్టీలకు కూడా లక్షల ఓట్లు రావడంపై అనుమానం

పట్నా : బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని జన్సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ ఆరోపించారు. ప్రజలకు తెలియని పార్టీలకు కూడా లక్షల ఓట్లు రావడంపై అనుమానం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో తమ బృందం సేకరించిన అభిప్రాయాలకు, వెలువడిన ఫలితాలకు పొంతనేలేదన్నారు. తాజాగా జరిగిన ఓ ఇంటర్వ్యూలో ఆయన ఈ మేర వ్యాఖ్యానించారు. అయితే దీన్ని నిరూపించేందుకు మాత్రం తన వద్ద ఆధారాలు లేవని పేర్కొన్నారు. ఎప్పటికైనా ఆధారాలు బయటకు వస్తాయని పీకే చెప్పుకొచ్చారు.బిహార్లో రెండు విడతల్లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. నవంబర్ 6,11 తేదీల్లో అధికారులు ఓటింగ్ ప్రక్రియ నిర్వహించారు. అయితే అందులో ప్రశాంత్కిశోర్ పార్టీ (జన్సురాజ్) ఒక్క సీటు కూడా దక్కించుకోలేక పోయింది. ఎన్నికల ఫలితాలు తనను ఎంతో బాధపెట్టాయని ప్రశాంత్ కిశోర్ అన్నారు. అయితే ఎక్కడో ఏదో తప్పు జరిగిందని ఆయన భావిస్తున్నానని చెప్పారు. ఈవీఎంలను మార్చారని ఆరోపించాలంటూ తనను కొందరు కోరుతున్నారని, అయితే ఓటమి పాలైన తర్వాత ప్రతీ అభ్యర్థి చేసే ఆరోపణలు ఇవేనని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల ఫలితాల్లో చాలా విషయాలు సరిపోవడం లేదని వ్యాఖ్యానించారు.

**నేను ప్రజల పక్షానే ఉంటాను!**

మరోవైపు అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలవడంతో తన రాజకీయ జీవితం ముగిసిందంటూ వస్తున్న వార్తలను ప్రశాంత్ కిశోర్ ఖండించారు. వచ్చే ఐదేళ్లు బిహార్లోనే ఉంటానని, ప్రజల్లోకి వెళతానని ప్రశాంత్ కిశోర్ పేర్కొన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన తర్వాత రాష్ట్రంలోని మహిళలకు అధికార ఎన్డీఏ కూటమి రూ.10 వేలు అందజేయడంపై ఆయన విమర్శలు గుప్పించారు. బిహార్ 243 అసెంబ్లీ సీట్లకుగాను ప్రశాంత్ కిశోర్ జన్సురాజ్ పార్టీ 238 సీట్లకు పోటీ పడింది. అయితే ఒక్క నియోజకవర్గంలో కూడా విజయం సాధించలేదు. కేవలం 2 నుంచి 3 శాతం ఓట్లను మాత్రమే సాధించింది. ఆయన పార్టీ అభ్యర్థులలో ఎక్కువ మంది డిపాజిట్లు కూడా గల్లంతు అయ్యాయి.

అంతకుముందు ఓటమికి 100 శాతం తానే బాధ్యత తీసుకుంటానని ఇటీవల ప్రశాంత్ కిశోర్ పేర్కొన్నారు. తప్పిదాలను సరిదిద్దుకుని తిరిగి మరింత బలంగా వస్తామని, వెనక్కి వెళ్లే ప్రసక్తే లేదని చెప్పారు. ఈ క్రమంలోనే ఒకరోజు మౌనవ్రతం కూడా చేపట్టనున్నట్లు ఆయన ప్రకటించారు. ఆ ప్రకటన ప్రకారం భితిహర్వా గాంధీ ఆశ్రమంలో మౌనవ్రతాన్ని చేపట్టారు. అది ఒకరోజు మొత్తం కొనసాగుతుందని




ఆయన పార్టీ తెలిపింది. ఇక, ఇటీవల ఎన్నికల ఫలితాలపై మాట్లాడుతూ అధికార కూటమిపై ప్రశాంత్ తీవ్ర విమర్శలు చేశారు. ఓట్లు పొందకపోవడం నేరం కాదని, అయితే అవినీతి, విభజన రాజకీయాలు మాత్రం తాను చేయలేదని అధికార పక్షాన్ని ఉద్దేశిస్తూ విమర్శించారు.

**ప్రశాంత్కిశోర్ సంచలన ప్రకటన**

మరోవైపు ప్రశాంత్కిశోర్ తన పార్టీకి సంబంధించి సంచలన ప్రకటన చేశారు. రాబోయే ఐదేళ్లతో తాను సంపాదించే మొత్తంలో 90 శాతం పార్టీ కోసం విరాళంగా ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు పేర్కొన్నారు. జన్ సురాజ్ పార్టీని ముందుకు తీసుకెళ్లేందుకు గత 20 ఏళ్లలో తాను సంపాదించిన అన్ని స్థిర, చరాస్తులను విరాళంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. బిహార్ ఎన్నికల్లో దాదాపు 150 సీట్లు వస్తాయని ఆశించారు.

## 'రామ్ ప్రహార్' దెబ్బకు దాయాదికి నిద్ర దూరం



న్యూఢిల్లీ : పాకిస్థాన్ నుంచి ఏదైనా కొత్త దురాక్రమణ జరిగితే, ఆపరేషన్ సింధూర్ కంటే మరింత కఠినమైన చర్యలు తీసుకోవడానికి సైన్యం సిద్ధంగా ఉందని వెస్ట్రన్ కమాండ్ కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ మనోజ్ కుమార్ కటియార్ వెల్లడించారు. హరిద్వార్ మారుమూల ప్రాంతాలలో "రామ్ ప్రహార్" విన్యాసాల చివరి రోజున ఆయన పాల్గొని మాట్లాడారు. పాకిస్థాన్ నుంచి మరొక రెచ్చగొట్టే అవకాశాన్ని తోసిపుచ్చలేమని, ఇది ఆపరేషన్ను తిరిగి ప్రారంభించాల్సిన అవసరానికి దారితీస్తుందని చెప్పారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ఈ విన్యాసాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాకిస్థాన్కు వ్యతిరేకంగా సైనిక కార్యకలాపాలలో సరిహద్దు వెంబడి చీనాబ్, రావి, సట్లెజ్ వంటి నదులను దాటడం చాలా అవసరం కాబట్టి, సైన్యం ప్రత్యేకంగా నదులను దాటడం, శత్రు భూభాగంలోకి ప్రవేశించడం, సైనిక స్థానాలను స్వాధీనం చేసుకోవడం వంటి వాటిపై సాధన చేసిందని వెల్లడించారు.ఉత్తరాఖండ్లోని హరిద్వార్ మారుమూల ప్రాంతాలలోని దట్టమైన అడవులు సమీపంలో దాదాపు 15 వేల మంది సైనికులు, వైమానిక దళానికి చెందిన జాగ్వార్ యుద్ధ విమానాలు, శత్రువుల భూభాగంలోకి ప్రవేశించగల అపాచీ హెలికాప్టర్లతో పాటు సైన్యం వెస్ట్రన్ కమాండ్ సైనిక వ్యాయామం రామ్ ప్రహార్ నిర్వహించింది. దీని లక్ష్యం.. శత్రువు ధైర్యం చేస్తే, వారికి ఆపరేషన్ సింధూర్ కంటే కఠినమైన ప్రతిస్పందన లభిస్తుందని గట్టి సంకేతాలను ఇవ్వడమే. ఈ సైనిక విన్యాసాల ముగింపులో వెస్ట్రన్ కమాండ్ అధిపతి లెఫ్టినెంట్ జనరల్ మనోజ్ కుమార్ కటియార్ మాట్లాడుతూ.. "ఆపరేషన్ సింధూర్లో మనం శత్రువుకు గణనీయమైన నష్టాన్ని కలిగించామని అందరికీ తెలుసు. దీనికి స్పందనగా ఇప్పుడు శత్రువు ఏదైనా తప్పు చేస్తే లేదా ఏదైనా చేయడానికి ధైర్యం చేస్తే, ప్రతిస్పందన మరింత తీవ్రంగా ఉంటుంది. ఈ వ్యాయామం ఆ ప్రతిస్పందన కోసమే" అని ఆయన వెల్లడించారు. దాదాపు ఒక నెల పాటుగా హరిద్వార్లో ఇంత భారీ, సమగ్ర సైనిక విన్యాసం జరిగింది.ఒక యుద్ధం బహుళ రంగాల్లో జరిగినప్పటికీ, నిర్ణయాత్మక విజయం భూ కార్యకలాపాల ద్వారా నిర్ణయిస్తారని జనరల్ కటియార్ పేర్కొన్నారు. అది 1965 అయినా లేదా 1971 అయినా, సైన్యం తన భూభాగాన్ని స్వాధీనం చేసుకునే వరకు పాకిస్థాన్ విజయాన్ని అంగీకరించదని ఆయన తెలిపారు. సైన్యం బహుళ డొమైన్ యుద్ధానికి సిద్ధమవుతోందని, అయితే అంతిమ విజయం భూభాగ పురోగతి ద్వారా వస్తుందని ఆయన స్పష్టం చేశారు.ఈ వ్యాయామం తర్వాత, శత్రువులు ఏకపక్షంగా వ్యవహరించలేరని సైన్యం తెలిపింది. వారు ఇంకా ధైర్యం చేస్తే, భారత సైన్యం మునుపటి కంటే మరింత శక్తివంతమైన, నిర్ణయాత్మక చర్య తీసుకుంటుందని వెల్లడించింది. ఈ సైనిక వ్యాయామం సమయంలో నదిని దాటుతున్న ట్యాంకుల గర్జన వినిపించింది, మైదానాలు, కొండలలో ఫిరంగుల శబ్దం వినిపించింది. స్వదేశీ రుద్ర, అపాచీ హెలికాప్టర్లు ఆకాశంలో గర్జించాయి. అలాగే వ్యాయామం సమయంలో, సైనికులు అడవులు, పర్వతాలలో పనిచేస్తున్నట్లు కనిపించారు. దీంతో పాటు శత్రు స్థానాలపై కచ్చితమైన దాడులు చేస్తున్నట్లు కూడా కనిపించింది. శత్రువు దట్టమైన అడవులు, నదీ లోయలు, కఠినమైన పర్వతాలు, ఎడారి ప్రాంతాలు లేదా చీకటి రాత్రి లోయలలో దాక్కున్నప్పటికీ, నదులు, ఇతర సహజ అడ్డంకులను దాటగల సామర్థ్యం ఆర్మీ సిబ్బందికి ఉంది. అన్ని రకాల భూభాగాలు, పరిస్థితులలో సైనికులలో పోరాట సామర్థ్యాలను అభివృద్ధి చేయడమే తాజా వ్యాయామ లక్ష్యంగా సైన్యం పేర్కొంది.

## శబరిమలలో వర్చువల్ ఆన్ లైన్ బుకింగ్ సంఖ్య పెంపు



తిరువనంతపురం: శబరిమలలో 24వ తేదీ తక్షణ దర్శనానికి అనుమతించే బుకింగ్ సంఖ్యను 5 వేలుగా పరిమితం చేయాలని కేరళ హైకోర్టు ముందుగా ఆదేశించింది. దీనిపై దేవస్వం బోర్డు దాఖలు చేసిన పిటిషన్ను పరిశీలించిన హైకోర్టు, పరిస్థితులను బట్టి తక్షణ బుకింగ్ సంఖ్యను పెంచుకోవడానికి అనుమతి ఇచ్చింది.

దీన్ని అనుసరించి నిన్నటి నుంచి వర్చువల్ బుకింగ్ సంఖ్య పెంచింది. ప్రస్తుతం ఒక నిమిషానికి 85 మంది భక్తులు వరకు 18వ మెట్టుకు ఎక్కడానికి అనుమతి ఇచ్చేలా నిర్ణయం తీసుకుంది దేవస్వం బోర్డు.

# శ్రీ సత్యసాయి శతజయంతి దృశ్యమాలిక



















“సాధారణ జీవితాల మధ్య ఖాళీలలో నిజం దాక్కుంటుంది.”
- కొడవటిగంటి కుటుంబరావు



“కరుణ అనేది విరిగిన హృదయాలను ఏకం చేసే బలం.”
- ఉన్నవ లక్ష్మీనారాయణ



“దృక్పథం మారినప్పుడు కథలు ప్రారంభమవుతాయి.”
- మధుర శ్రీధర్

# స్వర్ణరథంపై సత్యసాయి దివ్యదర్శనం

● పరవశింపజేసిన భక్తుల హృదయాలు ● భక్తులను మంత్రముగ్ధులను చేసిన స్వర్ణరథం ● ఆకట్టుకున్న డ్రమ్స్ వాద్య మాంత్రికుడు శివమణి







శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి/మేజర్ న్యూస్ : భగవాన్ శ్రీ సత్య సాయిబాబా శతజయంతి మహోత్సవాలు లక్షలాదిమంది భక్తాదుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. సత్యసాయి జయంతి మానవాళి చరిత్రలో ఒక దివ్య మైలురాయిగా నిలుస్తోంది. భగవాన్ శ్రీ సత్య సాయిబాబా శతజయంతిని ప్రశాంతి నిలయం భక్తి, ఆనందం తో వేడుకగా నిర్వహించారు.శ్రీ సత్య సాయి హిల్ వ్యూ స్టేడియంలో భగవాన్ శ్రీ సత్య సాయిబాబా శతజయంతి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. శక్తివంతమైన వేద పారాయణం, నాదస్వర ధ్వనులు, వాద్యవృందం నాదంతో కళకళలాడిన స్వర్ణ రథోత్సవం ధార్మిక శోభతో ప్రారంభించారు. ప్రఖ్యాత తబలా మాంత్రికుడు శివమణి వాద్య నాదం ఈ శోభకు మరింత అందం చేకూర్చినట్లయింది.

భారతదేశంలోని వివిధ రాష్ట్రాలు, ప్రపంచంలోని అనేక దేశాల నుండి వచ్చిన ప్రతినిధులు తమ ప్రత్యేక సాంస్కృతిక ఆరాధనలతో భగవాన్కు మహామంగళారతిగా శ్రద్ధాంజలి ఘటించారు. మూడు ప్రధాన ఆధ్యాత్మిక విభాగాలువేదం వింగ్, నగర సంకీర్తన వింగ్, భజన వింగ్ఒకే వేదికపై ఆధ్యాత్మిక ఏకత్వాన్ని ప్రతిబింబించాయి. జ్యోతి ధ్యానం, వాహిని సుధామృతం, బాలవికాస్ విద్యార్థుల విలువల ఆధారిత కార్యక్రమాలు, సేవా విభాగం చేపట్టిన నారాయణ సేవ, ప్రేమ తరువు, నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.భగవాన్ ప్రేమతో “అమ్మ పిల్లలు” అని పిలిచే ప్రశాంతి సేవాదళం భద్రత మరియు శ్రద్ధతో సేవలు అందించింది.భక్తి ఊరించి, హృదయాలను పరవశింపజేస్తూ స్వర్ణ రథం దర్శనమిచ్చింది.

స్వర్ణ రథంపై దివ్య కాంతులతో విరాజిల్లుతున్న భగవాన్ శ్రీ సత్య సాయిబాబా దివ్య దర్శనం అందిస్తూ భక్తులను ఆశీర్వదించారు. ప్రముఖ గాయకుడు మనూ ఆలపించిన “కదిలినిది కదిలినిది స్వర్ణ రథం” గీతానికి శివమణి వాద్య మేళం చేర్చి ఆ దృశ్యం మరింత ఆకాశమయమైంది.

# రెచ్చిపోయిన సైబర్ నేరగాళ్లు

● హ్యాకైన మంత్రుల వాట్సాప్ గ్రూపులు

● ఎస్బీఐ కేవైసీ పేరుతో ఏపీకే ఫైల్స్‌ను సైబర్ నేరగాళ్ల షేర్



తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణ ప్రభుత్వం ఎన్ని పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నా సైబర్ నేరగాళ్లు రోజు రోజుకూ రెచ్చిపోతున్నారు. రకరకాలుగా మోసాలు చేస్తూ అమాయక ప్రజల నుంచి డబ్బులు దండుకుంటున్నారు. ప్రభుత్వ వెబ్ సైట్లను సైతం హ్యాక్ చేస్తూ సవాలు విసురుతున్నారు. తాజాగా అలాంటి ఘటనే మరొకటి చోటుచేసుకుంది. తెలంగాణలోని పలువురు మంత్రుల వాట్సాప్ మీడియా గ్రూపులు హ్యాక్ అయ్యాయి. ఎస్బీఐ కేవైసీ పేరుతో ఏపీకే ఫైల్స్ను సైబర్ నేరగాళ్లు షేర్ చేశారు. ఆధార్ అప్డేట్ చేసుకోవాలని మంత్రులు, జర్నలిస్టులకు ఎస్బీఐ పేరుతో సందేశాలు పంపి గ్రూపులను హ్యాక్ చేశారు. ఈ ఏపీకే ఫైల్స్ను ఓపెన్ చేయొద్దని సైబర్ క్రైమ్ పోలీసులు సూచిస్తున్నారు. ఎస్బీఐ ఆధార్ అప్డేట్ పేరుతో హ్యాకర్లు ఏపీకే ఫైల్స్ను పంపి వాటిని ఓపెన్ చేసిన వెంటనే ఫోన్ను తమ నియంత్రణలోకి తీసుకుంటారు. అలా పలు మీడియా గ్రూపులు, సీఎంవో గ్రూపులు, డిప్యూటీ సీఎంవో గ్రూపులు, మంత్రుల అధికారిక గ్రూపులు హ్యాకర్ల తమ నియంత్రణలోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. మంత్రుల పీఆర్వోల ఫోన్లు, జర్నలిస్టుల ఫోన్లూ హ్యాక్ అయ్యాయని సందేశాలు వస్తున్నాయి. వాట్సాప్ గ్రూపులు హ్యాక్ అవుతున్నాయనే వార్తలు సోషల్ మీడియాలో ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. ఈ ఘటనతో సైబర్ పోలీసులు వెంటనే అప్రమత్తమయ్యారు. హ్యాకైన వాట్సప్ గ్రూపులను సురక్షితంగా ఉంచారు. హ్యాకర్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా పోలీసులు సూచిస్తున్నారు. ఏపీకే ఫైల్స్ వస్తే ఎట్టి పరిస్థితుల్లో వాటిని ఓపెన్ చేయవద్దని హెచ్చరిస్తున్నారు.

# బీసీలను నమ్మించి నట్టేట ముంచిన కాంగ్రెస్

● బీసీ వ్యతిరేక పార్టీలకు గుంపాఠం తప్పదు ● బీసీల సత్తా ఏమిటో చూపిస్తాం ● స్థానిక సంస్థలలో బీసీల రిజర్వేషన్లను 42 శాతం నుంచి 22 శాతంకు తగ్గిస్తూ జారీచేసిన జీవో నెంబర్ 46 దగ్ధం చేసిన బీసీ సంఘాలు : ప్రభుత్వం పై ఆర్ కృష్ణయ్య ఫైర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కాంగ్రెస్ ప్రభుత్వం పై ఆర్ కృష్ణయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చట్టం చేసి అమలు చేస్తామని నమ్మించి నట్టేట ముంచిందని కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు స్థానిక సంస్థలలో బీసీల రిజర్వేషన్లను 42 శాతం నుంచి 22 శాతంకు తగ్గిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 46 ఆదివారం విద్యానగర్ చౌరస్తాలో బీసీ సంఘాల నాయకులు కాల్చి దగ్ధం చేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో ఆర్.కృష్ణయ్య తో పాటు డాక్టర్ రిషి అరుణ్ కుమార్, నాగేశ్వర రావు, భూమన్న యాదవ్, నూకాలమ్మ, రాజు గౌడ్, వీరంకి వీర స్వామి, దుద్దికురి శ్రీనివాస్ రావు, గువ్వల సత్యం, వీరబాబు, రమేష్, అల్లా రామారావు తదితరులు పాల్గొన్నారు. గత రెండు సంవత్సరాల నుండి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఎన్నికల వాగ్దానం చేశారు. కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ ప్రకటించారు. అసెంబ్లీలో చట్టం చేశారు. మంత్రివర్గంలో చర్చించి ఆర్డినెన్స్ తీసారు. మంత్రివర్గంలో రెండుసార్లు తీర్మానం చేశారు. మంత్రులు కాంగ్రెస్ పార్టీ నాయకులు వందలసార్లు పదేపదే చట్టబద్ధంగా 42 శాతం ఇస్తామని ప్రకటించారు. తీరా ఇప్పుడు బీహార్ ఎన్నికలు పూర్తిగానే చేతులెత్తేసి బీసీలకు ద్రోహం చేస్తూ, తగ్గిస్తూ జీవో నెంబర్ 46 జారి చేసి గొంతు కోశారు. రాష్ట్రంలోని రెండు కోట్ల మంది బీసీలు తమకు అన్యాయం చేశామని కుత, కుత లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ జీవోను వెంటనే ఉపసంహరించుకోకపోతే బీసీలు తిరగబడతామని విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం బీసీలను పచ్చి మోసం దగా చేస్తుంది. గ్రామపంచాయతీ ఎన్నికలకు పార్టీ ప్రతిపాదిక – పార్టీ ఎన్నికల గుర్తు యుండదు. పార్టీ ప్రతిపదికన 42 శాతం అని ఎలా అంటారు ఇది మోసం కాదా?రిజర్వేషన్ల కేసు బలమైన పునాదులు యున్నవి. రాజ్యాంగబద్ధంగా, చట్ట బద్ధంగా న్యాయబద్ధంగా యున్నవి. జనాభా లెక్కలు యున్నవి. కేసు గెలుస్తుంది.బీహార్ ఎన్నికల వరకు ఆగి ఎన్నికల ఫలితాలు రాగానే అసలు నిజ రూపం బయటపడింది.గ్రామపంచాయతీ రిజర్వేషన్లు 22 శాతంకు తగ్గించి ఎన్నికలకు పోవాల్సిన అవసరం ప్రభుత్వానికి ఏముంది. ఒకవైపు హైకోర్టులో కేసు నడుస్తుంది. కేసు విచారణలో ఉండగా తీర్పు రాకముందే ఎన్నికలకు పోవాల్సిన అవసరం ఏముంది. మన దగ్గర ఎన్నికల ఆలస్యం ఒక సంవత్సరం మాత్రమే కానీ పక్క రాష్ట్రాలైన మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్ణాటక, ఉత్తరప్రదేశ్ నాలుగు సంవత్సరాల నుంచి ఎన్నికలు జరగలేదు. పెండింగ్ లో యున్నవి. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అఖిల పక్షాన్ని ప్రధానమంత్రిని కలవడానికి ఎందుకు వెళ్ళలేదు. ఇదేనా చిత్త శుద్ధి. ఇండియా కూటమికి నాయకత్వం వహిస్తున్న కాంగ్రెస్ పార్టీకి లోక్ సభలో 240 ఎంపీలు ఉన్నారు.

ఒకరోజు కూడా పార్లమెంటులో ఎందుకు ప్రస్తావించలేదు. బీహార్ ఓట్ చోరీ అంటూ నెల రోజులు పార్లమెంటు స్తంభింపజేసి ఇండియా కూటమి బీసీల కోసం నాలుగు రోజులు పార్లమెంటు ఎందుకు సంభవించలేదు – ఇదేనా మీ చిత్తశుద్ధి. అని కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డారు. వెంటనే జీవో నెంబర్ 46 ను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# అమరావతి గ్రామాలకు మహర్దశ

● మౌలిక సదుపాయాల కల్పనకు రూ.904 కోట్లు

● వచ్చే ఏడాది జనవరి నుంచి పనులు ప్రారంభం

● ఆధునిక వసతుల కల్పనకు అంచనాలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అమరావతి రాజధాని గ్రామాలకు రూ.904 కోట్ల అభివృద్ధి పనులు మంజూరు అయ్యాయి. జనవరి 2026 నుంచి ఈ గ్రామాల్లో ఆధునిక మౌలిక సదుపాయాల కల్పన ప్రారంభం కానుంది. తాగునీటి సరఫరా, ముంపు సమస్యల పరిష్కారం, సీసీ రోడ్లు, వీధి దీపాలు, భూగర్భ మురుగునీటి వ్యవస్థ వంటి పనులు చేపట్టనున్నారు. ఈ నిధులతో రాజధానితో సమానంగా రాజధాని గ్రామాల్లో గణనీయమైన మార్పులు వస్తాయని ప్రజలు ఆశిస్తున్నారు.

**రాజధాని గ్రామాలకు మహర్దశ :** ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం.. అమరావతి నిర్మాణం, అభివృద్ధి కోసం అనేక చర్యలు తీసుకుంటుంది. ఈక్రమంలో అమరావతి నిర్మాణంలో భాగంగా ఉన్న రాజధాని గ్రామాలకు కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఒకరకంగా చెప్పాలంటే ఆయా గ్రామాలకు మహర్దశ పట్టిందని చెప్పవచ్చు. ఈ గ్రామాల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం ఏకంగా రూ.904 కోట్లు విడుదల చేసింది. వచ్చే సంవత్సరం జనవరి నుంచి ఆయా గ్రామాల్లో అభివృద్ధి ప్రారంభం అవుతాయని అధికారులు తెలిపారు. ఏపీ రాజధాని అమరావతి నిర్మాణంలో భాగంగా ఉన్న.. 29 రాజధాని గ్రామాలకు త్వరలోనే మహర్దశ పట్టనుంది. ఈ గ్రామాల పరిధిలో ఆధునిక మౌలిక సదుపాయాలు కల్పించేందుకు గాను కూటమి ప్రభుత్వం రూ.904 కోట్లు కేటాయించింది. రాజధాని అమరావతి మాత్రమే కాక.. దీనితో పాటు.. రాజధాని గ్రామాల్లోకూడా ఆధునిక వసతులు కల్పించాలని భావించిన ప్రభుత్వం.. అందుకు అవసరమైన నిధులు, పలనాపరమైన అనుమతులు మంజూరు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. నిధులు విడుదల కావడంతో.. 2026, జనవరి నుంచి పనులు ప్రారంభిస్తామని ఏడీసీఎల్ అధికారులు తెలిపారు. వసతులు కల్పన కోసం ప్రభుత్వం భారీగా నిధులు కేటాయిచండంతో.. అనేక సమస్యలు తీరుతాయని ఆయా గ్రామాల ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా.. తాజాగా విడుదల చేసిన నిధుల నుంచి.. రాజధాని గ్రామాలకు.. కృష్ణానది నుంచి ఫిల్టర్ చేసిన తాగు నీటిని సరఫరా చేయడానికి అవసరమైన ఏర్పాట్లు చేయనున్నారు. దీనివల్ల నేలపాడు, శాఖమూరు, ఐనవోలు, మందడం, నెక్కల్లు, అనంతవరం వంటి గ్రామాల్లో తాగు నీటి కష్టాలు తీరిపోతాయి అంటున్నారు అధికారులు. వీటితో పాటుగా హరిశ్చంద్రపురంలో రక్షిత తాగు నీటి పథకాన్ని ప్రారంభించబోతున్నారు.అనంతవరం, బోరుపాలెం, ఐనవోలు, వెంకటపాలెం, నెక్కల్లు, రాయపూడి వంటి గ్రామాల్లో తరచుగా ముంపు సమస్యల తలెత్తుంది. దీని పరిష్కారం కోసం డ్రెయిన్ల నిర్మాణం చేపట్టనున్నారు. దీంతో ఈ సమస్యకు పరిష్కారం లభించనుందని భావిస్తున్నారు. అలానే తుళ్లూరు మండలంలని గ్రామాల్లో ముగురు నీటిని శద్ధి చేసి.. దాన్ని అమరావతిలోని రోడ్ల వెంట నిర్మిస్తున్న మురుగు నీటి వ్యవస్థకు అనుసంధానం చేయనున్నారు. అలానే పలు రాజధాని గ్రామాల్లో సీసీ రోడ్లు, వీధి దీపాలు ఏర్పాటు చేయాల్సి ఉంది. 2014–19 మధ్య కాలంలో కొన్నిప్రాంతాల్లో మాత్రమే సీసీ రోడ్లు ఏర్పాటు చేశారు. ఇప్పుడు వాటిని మినహాయించి మిగతా చోట్ల సీసీ రోడ్లు నిర్మిస్తారు. అలానే రాజధాని గ్రామాల్లో భూగర్భ మురుగు నీటి వ్యవస్థను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ప్రభుత్వం విడుదల చేసిన మొత్తంలో తాగునీటికి గాను రూ.64.35 కోట్లు ఖర్చు చేయనున్నారు. ఆ తర్వాత రోడ్ల కోసం రూ.339.04 కోట్లు.. మురుగుశుద్ధి ప్లాంట్ల కోసం రూ.110.72 కోట్లు, వీధి దీపాల కోసం రూ.12.25 కోట్లు ఖర్చు చేయనున్నారు. ఏడేళ్ల పాటు ఈ ప్రాజెక్టుల నిర్వహణతో కలుపుకుని ప్రభుత్వం రూ.904 కోట్లు ఖర్చు చేయనుంది.

# ఉత్పాదకతకు యువత కొత్త నిర్వచనం ఇస్తోంది

● స్టూడెంట్ ట్రైబ్ వ్యవస్థాపకులు, సీఈఓ శ్రీచరణ్ లక్కరాజు ● యువతతో కలిసి హెచ్ఎంఏ సదస్సు నిర్వహణ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : యువత సమర్థత , సృజనాత్మకత, స్పష్టమైన అవగాహన, అర్థవంతమైన అనుసంధానం ద్వారా ముందుకు సాగుతోందని స్టూడెంట్ ట్రైబ్ వ్యవస్థాపకులు, సీఈఓ శ్రీచరణ్ లక్కరాజు అన్నారు. అందువల్ల యాజమాన్యాల్లో ఉన్నవారు యువత పర్యవేక్షణకు బదులు కోచ్లుగా ఉంటూ ఉద్యోగులకు స్వేచ్ఛ, వెసులుబాటు, విశ్వాసం కల్పించే వాతావరణాన్ని కల్పిస్తున్నారన్నారు. ఇస్తున్నారన్నారని తెలిపారు. “జెన్ జీ (యువతరం) , పని ప్రదేశంలో వారి ఉత్పాదకత” అనే అంశంపై హైదరాబాద్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక లెక్చర్ సెషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని శ్రీచరణ్ లక్కరాజు మాట్లాడుతూ ఆధునిక ఉద్యోగ వాతావరణంలో యువతరం కోసం తీసుకువస్తున్న మార్పుల గురించి వివరించారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో నేటి యువత సంప్రదాయ పర్యవేక్షణ, గట్టి పట్టుదల, పదేపదే చేసే ఒకేలాంటి పనుల కన్నా.. ఒక సరైన ఉద్దేశం, స్వాతంత్ర్యంతో కూడిన పనితీరుకు అధిక ప్రాధాన్యం ఇస్తాయని ఆయన వివరించారు. సమాజంలో ఉన్న “అసహనం, అలసత్వం ” లాంటి అభిప్రాయాలు వాస్తవం కాదని ఆయన స్పష్టం చేశారు. యువతరం లోతైన అవగాహన, ఆధ్యాత్మికత, ఆరోగ్య అవగాహన, ప్రభావం ఆధారిత దృక్కోణం కలిగినవారని తెలిపారు. వారు తక్కువ ఉత్పాదకత కలవారు కారని, వేరే విధమైన ఉత్పాదకత చూపిస్తూ, శరవేగంగా ఎదగాలని, అందరితో స్వేచ్ఛగా మాట్లాడాలని భావిస్తారని, అలాగే వ్యక్తిత్వానికి గౌరవం కోరుకుంటూ నిజాయతీతో కూడిన పని సంస్కృతి కావాలనుకుంటారని.. ఇవే జెన్ జీ ప్రధాన ప్రాధాన్యాలని లక్కరాజు వివరించారు. ఈ మార్పులను అర్థం చేసుకొని సంస్థలు తమ విధానాలను మార్చుకుంటే, జెన్ ఏఐ యుగంలో మానవ వనరుల పూర్తి సామర్థ్యాన్ని సంస్థలు వెలికితీయగలవని భావన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎంఏ అధ్యక్షుడు అల్వాల దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ యువతకు సాధికారత కల్పించేందుకు హెచ్ఎంఏ కట్టుబడి ఉందని చెప్పారు. దీనికి ఆంత్రప్రెన్యూరియల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు నిర్వహిస్తామని, జెన్ జీ తరం ఆశయాలకు అనుగుణంగా ఇతర చర్యలను రూపొందిస్తామని అన్నారు. యువ వృత్తి నిపుణుల్లో అభివృద్ధి దృక్కోణం, నాయకత్వ గుణాలు, భవిష్యత్తుకు సిద్ధమైన మనస్తత్వం పెంపొందించడంపై హెచ్ఎంఏ దృష్టి పెడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమ హెచ్ఎంఏ కార్యదర్శి వాసుదేవన్ జి వచ్చినవారందరికీ ధన్యవాదాలు తెలిపారు. విలువైన ఉపన్యాసం అందించిన లక్కరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. విలువైన మద్దతు, భాగస్వామ్యం అందించినందుకు ఆస్కి (అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా)కు ప్రత్యేకంగా ధన్యవాదాలు చెప్పారు. ఈ అనేకమంది ఉత్సాహంతంగా పాల్గొనడం, అర్థవంతమైన చర్చలతో ఈ కార్యక్రమం నిర్వహించారు. వేగంగా మారుతున్న పనితీరుకు సంస్థలను సిద్ధం చేసే చర్చలకు వేదికగా హెచ్ఎంఏ కీలకంగా నిలిచింది.

# సంక్రాంతికి రైళ్లన్నీ కిటకిట

● బస్సుల్లో నూ పూర్తయిన రిజర్వేషన్లు ● ప్రత్యేక సర్వీసుల మాటెత్తని రైల్వే, ఆర్టీసీ

● విమాన టికెట్ల ధరలూ భారీగా పెరుగుదల



తెలంగాణ బ్యూరోప్రతినిధి: సంక్రాంతికి ఇంకా ఏడు వారాలపైనే సమయం ఉన్నప్పటికీ దూర ప్రాంత రైళ్లలో రిజర్వేషన్లు అయిపోయాయి. కొన్నింట్లో నిరీక్షణ జాబితా ఐదారొందలు దాటేసింది. గోదావరి, గరీబ్రథ్, ఈస్ట్కోస్ట్, చార్మినార్, సింహపురి, గౌతమి, కోణార్క్, మహబూబ్నగర్–విశాఖపట్నం, శబరి, నారాయణాద్రి, పద్మావతి ఎక్స్ప్రెస్ రైళ్లలో... గరిష్ఠ పరిమితిని దాటేసి ‘రిగ్రెట్’కు చేరింది. బస్సుల్లోనూ ముఖ్యమైన గమ్యస్థానాలకు అదే పరిస్థితి నెలకొంది. విమాన టికెట్ల ధరలకూ రెక్కలు వస్తున్నాయి. ఉన్న టికెట్లు అయిపోయేకొద్దీ ఆకాశయానం మరింత భారంగా మారే పరిస్థితి కనిపిస్తోంది. జనవరి 14(బుధవారం)న సంక్రాంతి. ముందురోజు భోగి, తర్వాత రోజు కనుమ. దాంతో జనవరి 9 నుంచి 13వ తేదీ వరకు రైళ్లు, బస్సుల ప్రయాణాలకు భారీ డిమాండ్ ఉంది. ఎక్కువ మంది శుక్ర, శనివారాల నుంచి ప్రయాణాలు పెట్టుకుంటున్నారు. దూరప్రాంత రైళ్లలో 9వ తేదీ నుంచే రిజర్వేషన్లు ముగిశాయి. బస్సులకు 10వ తేదీ నుంచి 13 వరకు డిమాండ్ అధికంగా ఉంది. ప్రధాన రైళ్లలో... హైదరాబాద్ నుంచి విజయవాడ, రాజమహేంద్రవరం, కాకినాడ, నరసాపురం, విశాఖపట్నం, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు తదితర నగరాలు, పట్టణాలకు జనవరి 9–13 వరకు వెయిటింగ్ లిస్టు దాటేసి రిగ్రెట్కు చేరింది. హైదరాబాద్ నుంచి మహబూబాబాద్, ఖమ్మంకు వందేభారత్, గరీబ్రథ్, ఈస్ట్కోస్ట్, చార్మినార్, గోదావరి ఎక్స్ప్రెస్లో రిగ్రెట్ కనిపిస్తోంది. హైదరాబాద్ నుంచి తిరుపతి, చిత్తూరుకు శబరి ఎక్స్ప్రెస్లో 10, 11 తేదీల్లో, వెంకటాద్రిలో 10, 12న రిగ్రెట్... మిగతా రోజుల్లో భారీగా నిరీక్షణ జాబితా ఉంది. హైదరాబాద్ నుంచి ఏపీ వైపు ఏపీఎస్ఆర్టీసీ అన్ని బస్సుల్లో సీట్లు అయిపోయాయి.

సాధారణంగా ఏదైనా రూట్లో ప్రయాణికుల నుంచి భారీ డిమాండ్ ఉంటే రైల్వే, ఆర్టీసీలు వెన్వెంటనే ప్రత్యేక సర్వీసులు ప్రకటించాలి. ఒక రైలులో వెయిటింగ్ లిస్టు మూడు, నాలుగొందలు దాటగానే... అదే రూట్లో ప్రత్యేక రైలు ప్రకటిస్తే ప్రయాణికులు అందులో రిజర్వేషన్ తీసుకుంటారు. కానీ నిరీక్షణ జాబితా ఐదారొందలు దాటి ‘రిగ్రెట్’కు చేరినా ప్రత్యేక రైలు ప్రకటనలు రావడం లేదు. ఏపీఎస్ ఆర్టీసీ సైతం ప్రత్యేక బస్సులను ఆన్లైన్లోకి తీసుకురాలేదు. టీజీఎస్ ఆర్టీసీ బస్సుల్లో మాత్రమే కొంత మేరకు సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఇదే సమయంలో ప్రయాణికుల డిమాండ్ను సొమ్ము చేసుకునేందుకు ప్రైవేటు ఆపరేటర్లు ఛార్జీలను భారీగా పెంచుతున్నారు.

విమాన ప్రయాణాలకు జనవరి 10, 11 తేదీల్లో డిమాండ్ భారీగా ఉండటంతో టికెట్ల ధరలు 50–100% పెరిగాయి. హైదరాబాద్ నుంచి రాజమహేంద్రవరం విమాన ఛార్జీలు సాధారణ రోజుల్లో రూ.4,600–4,900 ఉంటే జనవరి 10న రూ.10,529, 11న రూ.8,695గా, 9న రూ.7,075 ఉన్నాయి. హైదరాబాద్–విశాఖకు సగటున టికెట్ ధర రూ.4,144 ఉంటే... జనవరి 10న రూ.7,366, 11న రూ.6,443 ఉండటం గమనార్హం.

## టీహెచ్ఈ ర్యాంకింగ్‌లో ఎస్వీయూకు సముచిత స్థానం



తిరుమల, మేజర్ న్యూస్ : టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ (టీహెచ్) ఇంటర్ డిసిప్లినరీ సైన్స్ ర్యాంకింగ్స్–2028లో ఎస్వీయూ సముచిత స్థానం దక్కించుకుంది. ఆ సంస్థ ఆదివారం విడుదల చేసిన ర్యాంకింగ్స్ లో ఎస్వీయూ గ్లోబ్ బ్యాండ్లో ప్రతిష్టాత్మకమైన 601–800 స్థానం సంపాదించింది. ఈ గుర్తింపు ఇంటర్ డిసిప్లినరీ పరిశోధన, ఆవిష్కరణ, ప్రపంచ స్థాయి విద్యా రంగాల్లో వర్సిటీ ప్రతిభను చాటిందని పలువురు ప్రశంసిస్తున్నారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య టటా నరసింగరావు మాట్లాడుతూ ఈ విజయం విశ్వవిద్యాలయం ప్రపంచ స్థాయిని అందుకునే వైపు ప్రయాణం సాగించడాన్ని సూచిస్తుందని అన్నారు. అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థుల సమిష్టి కృషి ని వారు అభినందించారు. రెక్టార్ ఆచార్య సిహెచ్ అప్పారావు మాట్లాడుతూ విశ్వవిద్యాలయం స్థిరమైన పురోగతిని, విద్యావిషయక ఉత్సాహాన్ని ఈ ర్యాంకింగ్ ప్రతిబింబిస్తుందని అన్నారు. ఈ వేగాన్ని పెంచుకోవడానికి విభాగాల సమ్మిళిత పరిశోధనలను కొనసాగించాలని కోరారు. రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు ఈ ర్యాంకింగ్ విశ్వవిద్యాలయం బలమైన విద్యా– పరిపాలనా నైపుణ్యానికి నిదర్శనంగా నిలుస్తుందని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయం జాతీయ, అంతర్జాతీయ పట్టికలో పైకి చేరుకునే దిశగా అడుగులు వేస్తోందన్నారు.

# గ్రామాభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తున్న కూటమి ప్రభుత్వం

● కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని ● రైతు సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం ● అధిక నిధులు తెచ్చి గ్రామాభివృద్ధి చేస్తాం ● గ్రామాల అభివృద్ధికి బాధ్యత తీసుకుంటాం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మేడికొండూరు, గుండ్లపాలెంలలో సీసీ రోడ్లు తదితర నిర్మాణాలకుగానూ తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ తో కలిసి గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్.ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభోత్సవం ,శంకుస్థాపన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ కష్టపడే చేతులకు మట్టితో స్నేహం చేసే రైతులకు గుండ్లపాలెం గ్రామస్తులకు కూటమి ప్రభుత్వ గౌరవాన్ని గ్రామ తోరణంగా కట్టిన ప్రజలకు అభినందనలు చెప్పారు.అభిప్రాయాలకు, రాజకీయాలకు దూరంగా ఆలోచించి మంచి నాయకులను గెలిపించుకుంటే అభివృద్ధి ఎలా జరుగుతుంది అని చెప్పడానికి ఈ గ్రామమే ఒక ఉదాహరణ అన్నారు.నేడు బిల్లులు రాకపోయినా సొంత ఖర్చుతో గ్రామాభివృద్ధికి బాధ్యత తీసుకున్నటువంటి పాములపాటి కృష్ణయ్య వంటి నాయకులు చాలా అరుదుగా ఉంటారు. రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి, ముఖ్యమంత్రి చంద్రబాబ, పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు చేపట్టేందుకు మేము బాధ్యత తీసుకుంటామన్నారు..పత్తి రైతుల ఇబ్బందులను నిశితంగా పరిశీలిస్తున్నాము. రైతు సమస్యల పరిష్కారానికి కచ్చితంగా ఒక పరిష్కారాన్ని అందజేసే బాధ్యత తీసుకుంటాం. కౌలు రైతులు బాగుంటేనే వ్యవసాయం బాగుంటుంది. అన్నదాత సుఖీభవ నుంచి అందే లబ్దిని లబ్ధిదారులు కౌలు రైతులకు కూడా అందజేసేలా చొరవ తీసుకుంటే వారి జీ వన విధానానికి బాగుంటుంది అన్నారు.

కౌలు రైతులకు న్యాయం జరిగేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ప్రత్తిపాడు ఎమ్మెల్యే రామాంజనేయులు, తాడికొండ ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ కూడా ఈ విషయంపై అధికారంలోకి వచ్చిన ఫస్ట్ మీటింగ్లోనే కౌలు రైతుల గురించి చర్చించారు. కొండమోడు – పేరేచర్ల రోడ్డు నిర్మాణానికి సంబంధించిన కొన్ని ఇబ్బందులను కచ్చితంగా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే దిశగా ప్రయత్నిస్తానుగత పాలనలో రాష్ట్రం అరాచక పాలనలో నలిగిపోతున్న క్రమంలో, ప్రజలు విముక్తి కోరుకుంటున్న సమయంలో ఆంధ్రప్రదేశ్ ను ఆర్థికంగా గట్టు ఎక్కించగలను, సంపాదన సృష్టించగలను అనే నమ్మకంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజలకు భరోసా ఇచ్చారు.

అలాగే లోకేష్ కూడా విద్య వ్యవస్థను అభివృద్ధి పరిచే దిశగా చర్యలు చేపట్టారు. డీఎస్సీ ద్వారా 16 వేలకు పైగా టీచర్ ఉద్యోగాలు అందజేసిన లోకేష్ గారు రెండో డిఎస్సి ప్రకటన కూడా కార్యాచరణ రూపొందిస్తున్నారు అని చెప్పారు.

వైసిపి హయాంలో ఒక్కటంటే ఒక్క పరిశ్రమ కూడా ఆంధ్రప్రదేశ్ వైపు కన్నెత్తి చూడలేదు. కానీ ఇప్పుడు సీఎం చంద్రబాబు – లోకేష్ ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ కు వందలాదిన్ పరిశ్రమలు వేలాది, లక్షలాది కోట్ల పెట్టుబడులతో వస్తున్నాయి.ప్రతి గ్రామం అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ప్రజలకు విన్నవిస్తున్నాను.

## అవసరమైతే రాజకీయ పార్టీ పెడతా

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మాజీ ఎంపీ, మాజీ వైసీపీ నేత విజయసాయిరెడ్డి ఇటీవల తన రాజకీయ భవిష్యత్తుపై స్పందిస్తూ ప్రస్తుతం కొత్త పార్టీ ఏర్పాటు చేసే ఆలోచన లేకపోయినా, అవసరం వస్తే వెనకాడనని తెలిపారు. తనపై ఎన్నో ఒత్తిళ్లు వచ్చినప్పటికీ వాటికి తలొగ్గలేదని చెప్పారు. వైఎస్ జగన్ చుట్టూ ఉన్న కొంతమంది ఆయనను తప్పుదారి పడుతున్నారని వ్యాఖ్యానిస్తూ, నిబద్ధత లేని వారి మాటలు వినవద్దని జగన్కు సూచించారు. ఏ రాజకీయ పార్టీ నుంచి కూడా ఇప్పటివరకు తనకు ఆహ్వానం రాలేదని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్లో పలు మహనీయుల పేరిట జిల్లాలు ఉన్నప్పటికీ స్వాతంత్ర్య సమరయోధుడు సైరా నరసింహారెడ్డి పేరుతో జిల్లా లేకపోవడం విచారకరం అని, కర్నూలు జిల్లాకు ఆయన పేరును పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.అలాగే డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్తో తనకు 20 ఏళ్ల స్నేహం ఉందని, ఎప్పుడూ ఆయనపై విమర్శలు చేయలేదని తెలిపారు.

# జి 20 అంతటా ప్రధాని మోడీ హవా



భారత్ వాణిని ప్రతిబింబించిన జీ20

ఉగ్రవాదాన్ని ఉపేక్షించేది లేదని సదస్సు స్పష్టీకరణ-

డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను మెరుగుపర్చడంపై ఫోకస్

సురక్షితమైన ఏఐను అందుబాటులోకి తెస్తామన్న కూటమి దేశాలు

ఉగ్రవాదం పీచమణిచేలా కలసి కట్టు పోరాటాని సిద్ధమని ప్రకటన

**జి-20 శిఖరాగ్ర సమావేశ వేదికకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేరుకున్నారు. ఈ ఉన్నత స్థాయి సమావేశంలో భారతదేశం పాల్గొనడాన్ని గుర్తుచేసుకున్నారు. భారతదేశ సాంకేతిక రంగంలో పెరుగుతున్న ప్రపంచ ఆసక్తిని ప్రతిబింబిస్తూ, భారతదేశ డిజిటల్ పర్యావరణ వ్యవస్థలో పెట్టుబడులను విస్తరించడం గురించి నాస్కామ్ చైర్మన్ మరియు ప్రధాన మంత్రి మోడీ చర్చలు జరిపారు. జోహన్నెస్‌బర్గ్‌లో జరిగిన ఒక సాంస్కృతిక ప్రదర్శనలో తన అనుభవాన్ని ప్రధాని మోడీ కూడా పంచుకున్నారు. జి- 20కి కి ప్రధాని రాకతో కొత్త కళ సంతరించుకుంది. అనేక దేశాల అధ్యక్షులు ప్రధానులతో ప్రధాని భేటీ అయినప్పుడు అందరిలో కొత్త ఉత్సాహం ఉరకలేసింది. ప్రతి చోటా మోడీ రాకపై చర్చలే కాదు... ఆయన హవా ప్రస్పష్టంగా కనిపించింది. మరిన్ని వివరాలలోకివెళితే....**

ప్రస్తుతానికి చాలా ఆఫ్రికా దేశాలు ఈ టెక్నాలజీ కోసం భారత్‌పైనే ఆధారపడుతున్నాయి. సురక్షితమైన, పారదర్శకమైన, విశ్వసనీయమైన, జవాబుదారీగా ఉండే డిజిటల్ - ఎమర్జింగ్ టెక్నాలజీలు, ఏఐ టెక్నాలజీలను అందుబాటులోకి తేవడంపై దృష్టి పెడతామని జీ20 దేశాలు పేర్కొన్నాయి. 2023లో భారత్‌లో, 2024లో బ్రెజిల్‌లో జరిగిన జీ20 సదస్సు తీర్మానాల నుంచే ఈ అంశాలను తీసుకున్నట్లు జీ20 ఆతిథ్య దేశం దక్షిణాఫ్రికా వెల్లడించింది. ఏఐ సాంకేతికతలను అందిపుచ్చుకునే విషయంలో కలిసికట్టుగా పనిచేస్తామని, దానితో ఏర్పడే ముప్పును తగ్గించే చర్యలను సైతం ఐక్యంగానే చేపడతామని తెలిపింది. అభివృద్ధి చెందిన దేశాలు, అభివృద్ధి చెందుతున్న దేశాలు ఏఐ టెక్ విభాగాల్లో కలిసి పనిచేస్తే యావత్ ప్రపంచానికి మేలు జరుగుతుందని జీ20 సదస్సు ఆశాభావం వ్యక్తం చేసింది. ఆ సాంకేతికత ఫలాలు అందరికీ సమంగా అందాలని పేర్కొంది. ఐక్యరాజ్యసమితి లాంటి అంతర్జాతీయ వేదికల్లో అభివృద్ధి చెందుతున్న దేశాలకూ సముచిత స్థానం దక్కాలని డిమాండ్ చేసింది. దక్షిణాఫ్రికాతో భారతదేశానికి ఉన్న దీర్ఘకాల సంబంధాన్ని ప్రతిబింబించే సందర్శనకు నాంది పలికింది. ఈ పర్యటన ప్రధానమంత్రి మోదీ ఆ దేశానికి చేస్తున్న నాల్గవ అధికారిక పర్యటన, 2018 మరియు 2023లో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశాలు, 2016లో ద్వైపాక్షిక పర్యటన తర్వాత మళ్లీ ఇప్పుడు ఆ దేశానికి మోదీ పర్యటించారు. ఆయన సందర్శనలు రెండు దేశాల మధ్య పెరుగుతున్న భాగస్వామ్యాన్ని నొక్కి చెబుతున్నాయి. ఉగ్రవాదంపై పోరు విషయంలో భారత్ వాణిని ప్రతిబింబించేలా జీ20 సదస్సు - 2025 ప్రకటన విడుదల చేసింది. అన్ని రూపాల్లోని, అన్నిరకాల ఉగ్రవాదాన్ని జీ20 సదస్సు ఖండించింది. ఉగ్రవాదాన్ని ఉపేక్షించేది లేదని స్పష్టం చేసింది. దక్షిణాఫ్రికాలోని జోహన్నెస్‌బర్గ్ నగరం వేదికగా నవంబరు 22న మొదలైన జీ20 సదస్సు - 2025 ఆదివారం రాత్రి ముగియనుంది. ఈసారి సదస్సుకు ఆతిథ్యమిస్తున్న దక్షిణాఫ్రికా, జీ20 కూటమి తరఫున ఓ సంయుక్త ప్రకటనను విడుదల చేసింది. కూటమి దేశాల్లో డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను మెరుగుపర్చడంపై ఫోకస్ పెడతామని పేర్కొంది. ఈ విషయంపై ఎక్స్‌లో ప్రధాని మోడీ లో పోస్ట్ చేస్తూ, “జోహన్నెస్‌బర్గ్‌లో దక్షిణాఫ్రికా గిర్మిటియా పాట ‘గంగా మైయా’ ప్రదర్శనను చూడటం మాకు చాలా ఆనందకరమైన మరియు భావోద్వేగ అనుభవం. ఈ ప్రదర్శనలో మరో ప్రత్యేకత ఏమిటంటే ఆ పాటను తమిళంలో కూడా పాడారు! ఈ పాట చాలా సంవత్సరాల క్రితం ఇక్కడికి వచ్చిన ప్రజల ఆశ మరియు అచంచల ధైర్యాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ పాటలు, భజనల ద్వారా, వారు భారతదేశాన్ని తమ హృదయాల్లో సజీవంగా ఉంచుకున్నారు. అందువల్ల, నేటికీ ఈ సాంస్కృతిక సంబంధాన్ని చూడటం నిజంగా ప్రశంసనీయం.” అన్నారు.

## మహిళలు, బాలికల సాధికారతకు పెద్దపీట



“మహిళలు, బాలికల సాధికారతకు పెద్దపీట వేస్తాం. రాజకీయ, ఆర్థిక, ప్రజా జీవితాల్లో వారికి సమాన అవకాశాలను కల్పిస్తాం. ప్రోత్సాహాన్ని అందిస్తాం. మహిళలపై వివక్షకు తావు లేకుండా చేస్తాం. వారిపై హింస జరగకుండా ఆపేందుకు కఠిన చర్యలు చేపడతాం. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లలో మహిళలపై వేధింపులు జరిగితే ఉపేక్షించేది లేదు. మహిళలు శాంతిదూతల లాంటివారు అంటూ 30 ఏళ్ల క్రితం ఐక్యరాజ్యసమితి చేసిన బీజింగ్ డిక్లరేషన్ను అమలుచేస్తాం. మహిళల అంశంపై ఈ ఏడాది అక్టోబరు 13,14 తేదీల్లో ప్రపంచ నేతల సమావేశాన్ని చైనా నిర్వహించడం ప్రశంసనీయం” అని జీ20 సదస్సు వెల్లడించింది.

**భారత్ చూపిన బాటలో జీ20 :** “2023లో భారత్ ఏర్పాటుచేసిన ‘డిజాస్టర్ రిస్క్ రిడక్షన్ వర్కింగ్ గ్రూప్’ను మళ్లీ అమల్లోకి తెస్తాం. కొయెలిషన్ ఫర్ డిజాస్టర్ రిజైలియెంట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (సీడీఆర్ఐ) ద్వారా విపత్తు స్పందనపై కలిసికట్టుగా పనిచేస్తాం. విపత్తులతో ముడిపడిన బీమా, రిస్క్, సహాయక ప్యాకేజీలు, విపత్తు బాండ్లు, బీమా గ్యారంటీ పథకాల అమలు విషయంలో జీ20 దేశాలు ఐక్యంగా ఉంటాయి. ఆహార భద్రత విషయంలో గతంలో భారత్ ప్రతిపాదించిన డెక్కన్ అత్యున్నత స్థాయి సూత్రాలను మా కూటమి అనుసరిస్తుంది. ఈదిశగానే మా ఆహార భద్రత కార్యాచరణ ఉంటుంది. ఆకలి నుంచి ప్రజలను విముక్తులను చేయడాన్ని ప్రాథమిక హక్కుగా భావిస్తున్నాం. అందరిగా పౌష్టికాహారాన్ని అందిస్తాం. యుద్ధ సమయాల్లో శత్రుదేశాలకు ఆహార సరఫరాను అడ్డుకునే దుష్ట సంస్కృతిని మేం సమర్థించం. ఆకలిని కూడా ఒక అస్త్రంగా ప్రయోగించడం భావ్యం కాదు. అది అంతర్జాతీయ చట్టాలకు వ్యతిరేకమైన చర్య” అని జీ20 సదస్సు తెలిపింది.



**ఇంధన భద్రతను పెంచాలి, పేదరికాన్ని తగ్గించాలి :** “పర్యావరణ లక్ష్యాలు, అభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా ఒక్కో దేశానికి ప్రత్యేకమైన కార్యాచరణ ప్రణాళికను 2020లో సౌదీ అరేబియాలో జరిగిన జీ20 సదస్సులో రూపొందించారు. కర్బన రహిత ఇంధన వనరుల దిశగా కూటమి దేశాలకు ప్రోత్సాహాన్ని అందించే సూత్రాలను 2024లో బ్రెజిల్‌లో జరిగిన జీ20 సదస్సులో ప్రతిపాదించారు. ఆ కార్యాచరణను, సూత్రాలను అమల్లోకి తేవడంపై జీ20 దేశాలు ఫోకస్ పెట్టాలి. ఇంధన భద్రత, పేదరికాన్ని తగ్గించడం, సామాజిక సుస్థిరత, సమానత్వం, స్వచ్ఛందంగా టెక్నాలజీ బదిలీ, ఆర్థిక సాధికారత వంటి వాటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. పారిస్ ఒప్పందంలోని పర్యావరణ లక్ష్యాలను జీ20 దేశాలు సాధించాలంటే మరిన్ని అంతర్జాతీయ పెట్టుబడులు అవసరం. ఇందుకోసం 2030 నాటికి అభివృద్ధి చెందుతున్న దేశాలకు దాదాపు 5.9 ట్రిలియన్ డాలర్లు కావాలి. పర్యావరణ మార్పులను ఎదుర్కొనేందుకు తీసుకునే నిర్ణయాలు, చర్యల వల్ల అంతర్జాతీయ వాణిజ్యానికి విఘాతం కలగకుండా జాగ్రత్తపడాలి” అని జీ20 ప్రకటనలో ప్రస్తావించారు.

**అంతర్జాతీయ ఏఐ సహకారాన్ని ఐరాస పెంపొందించాలి :** “మానవ హక్కులకు భంగం కలిగించని రీతిలో బాధ్యతాయుతంగా ఏఐ టెక్నాలజీ ఉండాలి. నైతిక విలువలతో, నిష్పక్షపాతంగా ఉండే ఏఐ ఈ ప్రపంచానికి కావాలి. ఏఐ డాటాకు భద్రత ఉండాలి. ఆ డాటాను నిర్వహించేందుకు పకడ్బందీ వ్యవస్థలు ఉండాలి. ఇతరత్రా అంతర్జాతీయ సంస్థలతో పాటు ఐక్యరాజ్యసమితి కూడా ఏఐ టెక్నాలజీ విషయంలో కీలక పాత్ర పోషించాలి. అంతర్జాతీయ ఏఐ సహకారాన్ని పెంపొందించడానికి ఐరాస చొరవ చూపాలి” అని జీ20 దేశాలు తెలిపాయి.

## 12వసారి జీ20 సదస్సులో ప్రధాని



“ప్రధాని మోదీ జీ20 సదస్సులో పాల్గొనడం ఇది 12వసారి. ఆయన తొలిసారి పాల్గొన్న జీ20 సదస్సు కూడా ఆఫ్రికా ఖండంలోనే జరిగింది. జీ20 కూటమికి గ్లోబల్ సౌత్‌లోని దేశం ఆతిథ్యమివ్వడం వరుసగా ఇది నాలుగోసారి. 2022లో ఇండోనేషియా, 2023లో ఇండియా, 2024లో బ్రెజిల్, ఈసారి దక్షిణాఫ్రికాలు జీ20కి ఆతిథ్యమిచ్చాయి” అని సుధాకర్ దలేల వివరించారు.

**భారత్- యూకే భాగస్వామ్యానికి కొత్త ఉత్సాహం:** మొదట బ్రిటన్ ప్రధాని కియర్ స్టార్మర్‌తో మోదీ సమావేశమయ్యారు. ఏడాదిలో భారత్- యూకే భాగస్వామ్యానికి కొత్త ఉత్సాహం చేరిందని, బహుళ రంగాల్లో కలిసి ముందుకు సాగాలని మోదీ పేర్కొన్నారు. జొహాన్నెస్‌బర్గ్‌లో స్టార్మర్‌తో జరిగిన భేటీ అద్భుతమంటూ ఆయన ఎక్స్ లో పోస్ట్ చేశారు. తర్వాత మలేసియా ప్రధాని అన్వార్ ఇబ్రాహీంను కలిశారు. రెండు దేశాలు ద్వైపాక్షిక సహకారాన్ని మరింత విస్తరించేందుకు సిద్ధంగా ఉన్నాయని మోదీ తెలిపారు. వాణిజ్యం, పెట్టుబడులు, విద్య, నైపుణ్యాభివృద్ధి వంటి రంగాలపై చర్చలు జరిగాయి.

**భారత్- ఫ్రాన్స్ సంబంధాలు ప్రపంచానికి మేలు! :** ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మెక్రాన్తో మోదీ సమావేశం కూడా ప్రత్యేక దృష్టిని ఆకర్షించింది. పలు అంతర్జాతీయ అంశాలపై ఇద్దరూ చర్చించినట్టు మోదీ తెలిపారు. భారత్- ఫ్రాన్స్ సంబంధాలు ప్రపంచానికి మేలు చేకూర్చే శక్తిగా నిలుస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే-మ్యూంగ్‌తో ఇది ఈ ఏడాది రెండో భేటీ. స్పెషల్ స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్ కింద రెండు దేశాలు ద్వైపాక్షిక సంబంధాలు నిర్మిస్తున్నట్లు మోదీ తెలిపారు. ముఖ్యంగా ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్, స్టార్టప్ ఎకోసిస్టమ్, పెట్టుబడుల రంగాలలో అనుసంధానాన్ని మరింత పెంచాలని నిర్ణయించారు.

**గ్లోబల్ సవాళ్లపై సహకారం! :** బ్రెజిల్ అధ్యక్షుడు లులా దసల్వాతో సమావేశంలో వాణిజ్య, సాంస్కృతిక మార్పిడులు ప్రధానాంశాలుగా నిలిచాయి. ప్రజల సౌభాగ్యాన్ని పెంపొందించే దిశగా భారత్%-%బ్రెజిల్ కలిసి పని చేస్తాయని మోదీ వ్యాఖ్యానించారు. జీ 20 సదస్సుకు ముందుగా ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరెస్‌తో కూడా మోదీ చర్చించారు. వాతావరణ మార్పులు, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన, గ్లోబల్ సవాళ్లపై సహకారం వంటి అంశాలు చర్చకు వచ్చాయి.

**చిరునవ్వులు చిందిస్తూ ఆత్మీయంగా!**

ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీతో మోదీ సవినయంగా మాట్లాడుతూ ద్వైపాక్షిక సహకారం మరింత బలోపేతమవుతోందని పేర్కొన్నారు. సమావేశంలో పాల్గొనడానికి ముందు మోదీ, మెలోని ఎదురుపడడంతో వారు చిరునవ్వులు చిందిస్తూ ఆత్మీయంగా పలకరించుకున్నారు. దీనికి సంబంధించిన దృశ్యాలు మరోసారి సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. మెలోడీ (ౘ%వీవశ్రీశీసఱ%) హ్యాష్ ట్యాగ్తో చక్కర్లు కొడుతున్నాయి.



# కొంపముంచిన హెడ్ సెంచరీ

## 2 రోజుల్లోనే మ్యాచ్ ఫినిష్.. రూ.17.35 కోట్ల భారీ నష్టం!



యాషెస్ సిరీస్ లో భాగంగా పెర్త్ వేదికలో జరిగిన తొలి టెస్ట్ కేవలం రెండు రోజుల్లోనే ముగియడంతో క్రికెట్ ఆస్ట్రేలియా కి భారీ వచ్చినట్టు తెలుస్తోంది. మూడు, నాలుగు రోజులకు అమ్మకానికి ఉంచిన టికెట్ ఆదాయం కోల్పోవడంతో దాదాపు రూ.17.35 కోట్ల నష్టం జరిగినట్టు అంచనా వేశారు. మూడో రోజు టికెట్లు దాదాపు అమ్ముడుపోయినట్టు సమాచారం. మొదటి రెండు రోజుల్లోనే లక్షకు పైగా అభిమానులు హాజరయ్యారు. తరువాత రోజుల ఆదాయం కోల్పోవడం ఆస్ట్రేలియాకి గట్టి దెబ్బ అని చెప్పవచ్చు. వాస్తవానికి నాలుగు, ఐదు రోజులు జరగాల్సిన టెస్ట్ మ్యాచ్ ను కేవలం రెండు రోజుల్లోనే ముగించేయడంతో మ్యాచ్ ని ఎంతో ఆసక్తిగా చూడాలనుకున్న వారికి నిరాశ తప్పింది. కొందరూ ప్రారంభంలో అంత మజా ఉండదని.. చివరి రోజుల్లో తాడో, పేడో ఉంటుందని ఆసక్తికనబరుస్తుంటారు.

**అనూహ్యంగా పుంజుకున్న ఆస్ట్రేలియా**

మ్యాచ్ ని ఒకసారి పరిశీలించినట్టయితే తొలి ఇన్నింగ్స్ లో ఇరు జట్లు కూడా కనీసం 200 పరుగులు కూడా చేయలేకపోయాయి. తొలుత ఇంగ్లండ్ జట్టు 172 పరుగులు చేయగా.. ఆ తరువాత 164 పరుగులకే ఆలౌట్ అయింది. కానీ ఆస్ట్రేలియా జట్టు తొలి ఇన్నింగ్స్ లో 132 పరుగులకే ఆలౌట్ అయింది. ఒక దశలో ఆస్ట్రేలియా జట్టు ఓటమి పాలవుతుందని అంతా భావించారు. కానీ అనూహ్యంగా రెండో ఇన్నింగ్స్ లో పుంజుకొని టార్గెట్ ని ఛేదించింది. ముఖ్యంగా ఆస్ట్రేలియా కీలక ఆటగాడు ట్రావిస్ హెడ్ సునాయసంగా సెంచరీ చేశాడు. టెస్ట్ మ్యాచ్ ని టీ-20 తరహాలో ఆడుతూ బౌలర్ల పై విరుచుకుపడ్డాడు. దీంతో 205 పరుగుల టార్గెట్ తో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా జట్టు విజయం సాధించింది. మ్యాచ్ విజయానికి కేవలం 13 పరుగులు చేయాల్సిన సమయంలో ట్రావిస్ హెడ్ ఔట్ అయ్యాడు. ఆ తరువాత స్టీవెన్ స్మిత్, లబుషేన్ ఫినిష్ చేశారు.

**ఇంగ్లండ్ ని ఉతికి ఆరేసిన హెడ్..**

ఈ మ్యాచ్ లో ట్రావిస్ హెడ్ తో పాటు లబూషేన్ 51 పరుగులు చేసి నాటౌట్ గా నిలిచాడు. దీంతో ఆస్ట్రేలియా జట్టు 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. 205 పరుగుల లక్ష్యాన్ని కంగారులు కేవలం 2 వికెట్లు మాత్రమే కోల్పోయి ఛేదించారు. ఆసిస్ ఓపెనర్ ట్రావిస్ హెడ్ కీలక మ్యాచ్ లో విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడటంతో విజయం సులువు అయింది. ముఖ్యంగా లక్ష్య ఛేదనలో ఇంగ్లండ్ జట్టు బౌలర్లను హెడ్ ఉతికి ఆరేశాడనే చెప్పవచ్చు. టీ-20 తరహాలో బ్యాటింగ్ చేశాడు హెడ్. కేవలం 69 బంతుల్లోనే సెంచరీ చేశాడు. ఓవరాల్ గా 83 బంతులు ఎదుర్కొన్న హెడ్.. 16 ఫోర్లు, 4 సిక్స్ లతో 123 పరుగులు చేశాడు. అతనితో పాటు మార్నస్ లబుషేన్ (51) నాటౌట్ గా నిలిచాడు. ఇంగ్లండ్ బౌలర్లలో బ్రైడన్ కార్స్ ఒక్కడే రెండు వికెట్లు పడగొట్టాడు. మరోవైపు ఆస్ట్రేలియా కీలక బౌలర్ మిచెల్ స్టార్క్ రెండు ఇన్నింగ్స్ లో కలిపి 10 వికెట్లు తీయడంతో అతనికే ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. డిసెంబర్ 04 నుంచి గబ్బా వేదికగా రెండో టెస్ట్ ప్రారంభం కానుంది.

# వన్డే సిరీస్ ఆడేందుకే మొగ్గు

## పెళ్లి క్యాన్సిల్ చేసుకున్న టీమిండియా ప్లేయర్ కుల్దీప్ యాదవ్



టీమిండియా వర్సెస్ దక్షిణాఫ్రికా మధ్య నవంబర్ 30వ తేదీ నుంచి వన్డే సిరీస్ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో టీమిండియా స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. నేషనల్ డ్యూటీ కోసం తన పెళ్లిని వాయిదా వేసుకున్నాడు కుల్దీప్ యాదవ్. మొదట తనకు లీవ్ కావాలని భారత క్రికెట్ నియంత్రణ మండలి ముందు కుల్దీప్ యాదవ్ రిక్వెస్ట్ పెట్టుకున్నాడట. అయితే దానికి బీసీసీఐ ఒప్పుకుందో ? లేదో ? తెలియదు కానీ, వన్డే సిరీస్ ఆడేందుకే కుల్దీప్ యాదవ్ మొగ్గు చూపుతున్నట్లు వార్తలు వస్తున్నాయి.

**దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్ ఉన్న నేపథ్యంలో తన పెళ్లిని కుల్దీప్ యాదవ్ వాయిదా** వేసుకున్నాడట. వాస్తవంగా నవంబర్ చివరి వారం లో తన చిన్ననాటి స్నేహితురాలు వంశికను వివాహం ఆడేందుకు కుల్దీప్ యాదవ్ నిర్ణయం తీసుకున్నాడట. వీళ్ళ ఎంగేజ్మెంట్ జూన్ 4వ తేదీ 2025 లోనే జరిగింది. దీంతో నవంబర్ చివరి వారంలో పెళ్లి ఫిక్స్ చేసుకున్నారట. కానీ బీసీసీఐ లీవ్ ఇవ్వకపోవడంతో కుల్దీప్ యాదవ్ ఇప్పుడు మనసు మార్చుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. నేషనల్ డ్యూటీ కోసం తన పెళ్లిని వాయిదా వేసుకున్నాడని ప్రచారం సాగుతోంది.

ఇక వాయిదా పడ్డ పెళ్లి ఫిబ్రవరిలో జరిగే ఛాన్సులు కనిపిస్తున్నాయి. నవంబర్ 30వ తేదీన ప్రారంభం కానున్న వన్డే సిరీస్ డిసెంబర్ 6వ తేదీ వరకు జరుగుతుంది. ఇక డిసెంబర్ లో మంచి ముహూర్తాలు లేవు. కొత్త ముహూర్తాలు ఫిబ్రవరిలో ప్రారంభం కానున్నాయట. అందుకే తన పెళ్లిని ఫిబ్రవరికి వాయిదా వేసుకున్నాడట టీమిండియా స్పిన్నర్ కుల్దీప్ యాదవ్. అంటే దక్షిణాఫ్రికా తో జరిగే వన్డే సిరీస్ లో కుల్దీప్ యాదవ్ ఆడతాడు అన్నమాట. మరి ఇందులో ఎంత మేరకు వాస్తవం ఉందో తెలియాల్సి ఉంది.

**చిన్ననాటి స్నేహితురాలిని పెళ్లి చేసుకోబోతున్న కుల్దీప్ యాదవ్**

చిన్ననాటి స్నేహితురాలు వంశికను పెళ్లి చేసుకోబోతున్నాడు టీమిండియా స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ వీళ్ళిద్దరూ చిన్నప్పటినుంచి రిలేషన్ లో ఉన్నారట. అయితే జూన్ 4వ తేదీ 2025 సంవత్సరంలో లక్నో వేదికగా కుల్దీప్ యాదవ్ వంశిక ఇద్దరి ఎంగేజ్మెంట్ కూడా జరిగింది. లక్నోకు చెందిన వంశిక లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాలో ఉద్యోగం చేస్తోంది. జూన్ లో ఎంగేజ్మెంట్ చేసుకున్న వీళ్ళు నవంబర్ లో పెళ్లి చేసుకోవాలని ముందే ఫిక్స్ అయ్యారు. ఇప్పుడు డేట్ మార్చుకునే యోచనలో ఉన్నారు.

# ఫైనల్‌లో లక్ష్యసేన్ విజయం

## ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్ కైవసం



భారత బ్యాడ్మింటన్ స్టార్ లక్ష్య సేన్ 2025 ఆస్ట్రేలియా ఓపెన్ సూపర్ 500లో సత్తా చాటాడు. వరుస విజయాలతో ఫైనల్‌కు చేరిన లక్ష్య అక్కడ కూడా అదే జోరు కనబర్చాడు. ఫైనల్‌లో యుషి తనాక (జపాన్)ను ఢీ కొట్టిన అతడు వరుస సెట్లలో విజయం సాధించాడు. 21-15, 21-11 తేడాతో పూర్తి ఆధిపత్యం ప్రదర్శించి పురుషుల సింగిల్స్ టైటిల్ ముద్దాడాడు. ఈ సీజన్‌లో లక్ష్యకు ఇది తొలి టైటిల్.

**38 నిమిషాల్లో ముగిసిన మ్యాచ్**

ఫైనల్ మ్యాచ్ కేవలం 38 నిమిషాల్లోనే ముగిసింది. లక్ష్య తన ప్రత్యర్థి తనాకను కేవలం 38 నిమిషాల్లో ఓడించడు. లక్ష్య మొదటి సెట్ నుంచే ఆధిపత్యం చెలాయించాడు. ప్రారంభ సెట్ ఇద్దరి మధ్య హోరాహోరీగా సాగినప్పటికీ, చివరికి వరుస పాయింట్లు గెలిచి పైచేయి సాధించాడు. దీంతో తొలి సెట్‌ను 21-15 తేడాతో దక్కించుకున్నాడు.

ఇక రెండో సెట్‌లో ప్రత్యర్థి తనాక మరింత తేలిపోయాడు. ఈ సెట్ లో పూర్తి ఆధిపత్యం ప్రదర్శించిన లక్ష్య 21-11 భారీ తేడాతో నెగ్గాడు. ఇక ఆస్ట్రేలియన్ ఓపెన్ బ్యాడ్మింటన్ పురుషుల సింగిల్స్ టైటిల్ నెగ్గిన లక్ష్య సేన్‌కు బంగారు పతకం సహా, రూ.42 లక్షల భారీ ప్రైజ్ మనీ లభించింది.

అంతకుముందు, 22వ తేదీన జరిగిన పురుషుల సింగిల్స్ సెమీ-ఫైనల్‌లో, లక్ష్య చైనీస్ తైపీకి చెందిన ప్రపంచ 6వ ర్యాంకర్ చౌ టియెన్-చిన్‌తో తలపడ్డాడు, అతనితో జరిగిన మూడు సెట్ల మ్యాచ్‌ను 86 నిమిషాల్లో 2-1 తేడాతో గెలిచి ఫైనల్‌కు అర్హత సాధించాడు. 2021 ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో కాంస్య పతక విజేత అయిన లక్ష్య, చివరిసారిగా 2024లో లఖ్‌నవూలో జరిగిన సయ్యద్ మోదీ ఇంటర్నేషనల్‌లో సూపర్ 300 టైటిల్‌ను గెలుచుకున్నాడు. అయితే, అదే సంవత్సరం కెనడా ఓపెన్‌లో ఓడిపోయాడు. ఆ తర్వాత సెప్టెంబర్‌లో జరిగిన హాంకాంగ్ సూపర్ 500లో రన్నరప్‌గా నిలిచాడు.

**మూడో ప్లేయర్‌గా రికార్డ్**

తాజా విజయంతో లక్ష్యసేన్ ఓ అరుదైన గౌరవం దక్కించుకున్నాడు. ఆస్ట్రేలియా ఓపెన్ టైటిల్ అందుకున్న భారత మూడో బ్యాడ్మింటన్ ప్లేయర్‌గా రికార్డ్ కొట్టాడు. లక్ష్య కంటే ముందు ఈ టైటిల్‌ను కిదాంబి శ్రీకాంత్ 2017లో పురుషుల విభాగంలో, 2014, 2016లో మహిళల విభాగంలో మహిళా షట్లర్ సైనా నెహ్వాల్ అందుకున్నారు.

# ప్రీ వెడ్డింగ్ క్రికెట్ మ్యాచ్!

## స్మృతి మంధాన vs పలాశ్ ముచ్చల్..






ఇటీవల వరల్డ్ కప్ గెలిచిన భారత మహిళా జట్టులోని సభ్యురాలు స్మృతి మంధాన వివాహం మ్యూజిక్ డైరెక్టర్ పలాశ్ ముచ్చల్‌తో జరగనుంది. ఈ నేపథ్యంలో వీరిద్దరూ ప్రీ వెడ్డింగ్ క్రికెట్ మ్యాచ్ ఆడారు. వీరు తమ బృందంతో పెళ్లి కూతురు జట్టు, పెళ్లి కుమారుడి జట్టుగా విడిపోయి సందడి చేశారు. పెళ్లి కూతురు జట్టుకు (టీమ్ బ్రైడ్) మంధాన, పెళ్లి కొడుకు జట్టుకు (టీమ్ గ్రూమ్) పలాశ్ ముచ్చల్ కెప్టెన్లుగా వ్యవహరించారు.

**సంతోషం.. సగం సగం :** స్మృతిమంధాన జట్టులో షెఫాలీ వర్మ, జెమీమా రోడ్రిగ్స్, అరుంధతి రెడ్డి, రేణుకా సింగ్, రాధా యాదవ్, రిచా ఘోష్ ఉన్నారు. ఇది వారికి మంధానతో ఉన్న అనుబంధాన్ని చాటుతోంది. ఆద్యంతం సరదాగా సాగిన ఈ మ్యాచ్‌లో మంధాన జట్టు విజేతగా నిలిచింది. భారత మహిళల జట్టు వరల్డ్ కప్ గెలిచిన ముంబయిలోని డీవైపాటిల్ స్టేడియంలో పిచ్‌మీద మంధానకు పలాశ్ ముచ్చల్ ఇటీవల వినూత్నంగా ప్రపోజ్ చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా వారు ఉంగరాలూ మార్చుకున్నారు

## అంధ మహిళల టీ20 వరల్డ్ కప్ విజేతగా భారత్



కొలంబో: భారత అంధ మహిళల క్రికెట్ జట్టు తొలి టీ20 వరల్డ్ కప్ విజేతగా నిలిచింది. నేపాల్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన నేపాల్ 5 వికెట్ల నష్టానికి 114 పరుగులు చేసింది. ఈ లక్ష్యాన్ని భారత జట్టు 12 ఓవర్లలోనే మూడు వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఫూలా సరెన్ (44బీ 27 బంతుల్లో) రాణించింది. తొలిసారి నిర్వహించిన ఈ టోర్నీలో భారత్‌తోపాటు ఆస్ట్రేలియా, పాకిస్థాన్, శ్రీలంక, యూఏఈ పోటీపడ్డాయి.

# అమ్మే నా కోచ్..

## భారత్‌పై సెన్యురన్ ముత్తుసామి అద్భుత సెంచరీ



సౌతాఫ్రికా క్రికెటర్ సెన్యురన్ ముత్తుసామి పేరు బహుశా మన భారతీయ క్రికెట్ అభిమానులకు పెద్దగా తెలిసి ఉండకపోవచ్చు. కానీ ఇప్పుడు గౌహతిలో భారత్‌తో జరుగుతున్న టెస్ట్ మ్యాచ్‌లో ఈ ఆటగాడు చేసిన అద్భుతమైన ప్రదర్శనతో ఒక్కసారిగా అందరి దృష్టిని ఆకర్షించాడు. బ్యాటింగ్‌కి చాలా కష్టంగా ఉన్న పిచ్‌పై, ఏడో నంబర్‌లో బ్యాటింగ్‌కి వచ్చి మన స్టార్ బౌలర్లు బుమ్రా, సిరాజ్, కుల్దీప్ యాదవ్ వంటి వారిని ఎదుర్కొని మరీ అద్భుతమైన సెంచరీ సాధించాడు. గెలుపోటములు పక్కన పెడితే, ముత్తుసామి జీవిత ప్రయాణం, ఈ సెంచరీ వెనుక ఉన్న కష్టం, పట్టుదల గురించి తెలుసుకుందాం. సెన్యురన్ ము-త్తుసామి స్వతహాగా భారత సంతతికి చెందినవాడు. అతని పూర్వీకులు తమిళనాడులోని నాగాపట్టణం ప్రాంతం నుంచి సౌతాఫ్రికాకు వలస వెళ్లారు. ముత్తుసామి పుట్టి పెరిగింది మాత్రం డర్బన్‌లోనే. చిన్నప్పుడే క్రికెట్ మైదానానికి అతన్ని తీసుకెళ్లి ప్రోత్సహించింది అతని తండ్రే. కానీ ముత్తుసామికి కేవలం 11 ఏళ్ల వయసు ఉన్నప్పుడే తండ్రి మరణించారు. అప్పటి నుంచి ముత్తుసామిని అతని తల్లి వాణి మూడ్లీ ఒంటరిగా పెంచారు. ఆమె తన కొడుకు క్రికెటర్ కావాలనే తండ్రి కలను నెరవేర్చడానికి ఎంతో కష్టపడ్డారు.

ముత్తుసామి తల్లి వాణి కేవలం ఆర్థికంగానే కాకుండా, క్రికెట్ విషయంలోనూ తన కొడుక్కి సాయపడ్డారు. ఆమె ముందుగా క్రికెట్ ఆటను నేర్చుకున్నారు. ఆ తర్వాత తన కొడుకు బ్యాటింగ్, బౌలింగ్ చేస్తున్నప్పుడు వాటిని వీడియోలు తీసి, వాటిని చూసి లోపాలను సరిదిద్దేవారు. ఒక ఛాంపియన్ క్రికెటర్‌ను తయారు చేయడంలో ఆమె చేసిన కృషి చాలా గొప్పది. సౌతాఫ్రికా జాతీయ జట్టుకి తన కొడుకు ఆడాలనేది తండ్రి కన్న కల%ౌ% ముత్తుసామి 2019లో భారత్‌పై విశాఖపట్నంలోనే అరంగేట్రం చేసి ఆ కలను నిజం చేశాడు. మళ్లీ ఇప్పుడు అదే భారత్‌పై తన కెరీర్‌లోనే తొలి టెస్ట్ సెంచరీ సాధించడం ఒక చక్కటి కాకతాళీయం. ముత్తుసామి సాధించిన ఈ సెంచరీ కేవలం వ్యక్తిగత మైలురాయి మాత్రమే కాదు, ఇది పలు రికార్డులను కూడా సృష్టించింది. గత 15 సంవత్సరాలలో భారత్‌లో, ఏడో నంబర్‌లో బ్యాటింగ్‌కి వచ్చి టెస్ట్ సెంచరీ చేసిన ఆటగాళ్లు కేవలం ఇద్దరే. 2019లో క్వింటన్ డి కాక్ తర్వాత ఆ ఘనత సాధించిన రెండో ఆటగాడు ముత్తుసామి.

భారత్‌లో టెస్ట్ సెంచరీ చేసిన దక్షిణాఫ్రికా బ్యాట్స్‌మెన్లలో, ఆరేళ్ల తర్వాత సెంచరీ చేసిన తొలి ఆటగాడు ముత్తుసామి. అంతకుముందు 2019లో డీన్ ఎల్గార్ ఈ రికార్డును సాధించారు. భారత్, పాకిస్తాన్, బంగ్లాదేశ్ %-% ఈ మూడు ఆసియా దేశాల్లో 50 ప్లస్ స్కోర్లు సాధించిన కేవలం నాలుగో దక్షిణాఫ్రికా బ్యాట్స్‌మెన్ ముత్తుసామి. అంతకుముందు టెంబా బావుమా, మార్క్ బౌచర్, గ్రేమ్ స్మిత్ మాత్రమే ఈ ఘనత సాధించారు. మొత్తంగా తండ్రి కలను మోస్తూ, తల్లి ప్రోత్సాహంతో సెన్యురన్ ముత్తుసామి ఇప్పుడు అంతర్జాతీయ క్రికెట్‌లో తనదైన ముద్ర వేస్తున్నాడు. అతని స్ఫూర్తిదాయక ప్రయాణం ఎందరికో ఆదర్శం.

suryachitramagazine@gmail.com

హైదరాబాద్
సోమవారం
24 నవంబర్ 2025





# టాలీవుడ్ ఎంట్రీ... వీరికి ప్రేక్షకుల్లో మెప్పు దొరికిందా?

**టాలీవుడ్ లో ప్రతీ ఏడాది ఎన్నో కొత్త చిత్రాలు విడుదలవుతుంటాయి. వారిలో ఎంతో మంది కొత్త హీరోయిన్లు తెలుగు ఇండస్ట్రీకి పరిచయమవుతారు. ఇక టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన హీరోయిన్లు చాలామందే ఉన్నా ఎందుకో వారు నటించిన సినిమాలు మాత్రం అంతగా హిట్ కాలేదు. బాక్సాఫీస్ వద్ద దారుణంగా డిజాస్టర్లుగా నిలిచాయి. ఈ నేపథ్యంలో టాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చి సక్సెస్ కాలేకపోయిన హీరోయిన్లు ఎవరెవరు అనే విషయం పరిశీలించే ప్రయత్నం చేద్దాం.**









**సాక్షి వైద్య:** ముందుగా సాక్షి వైద్య విషయానికి వస్తే ఈ భామ అఖిల్ నటించిన 'ఏజెంట్' సినిమాతో టాలీవుడ్ లో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. ఈ మొదటి సినిమా ఆమెకు దారుణమైన డిజాస్టర్ ఫలితాన్ని అందించింది. తర్వాత వరుణ్ తేజ్ హీరోగా 'గాండీవ దారి అర్జున' అనే సినిమాతో మరోసారి లక్ పరీక్షించుకునే ప్రయత్నం చేసుకుంది కానీ అది కూడా దారుణమైన డిజాస్టర్ గా నిలవడంతో ఆమెకు 2023 రెండు టాలీవుడ్ డిజాస్టర్స్ ను అందించినట్లు అయింది.

**యుక్తి తరేజ:** నాగశౌర్య హీరోగా నటించిన 'రంగబలి' అనే సినిమాతో ఈ భామ టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. మొదటి సినిమాతో సక్సెస్ అందుకోవాలనుకున్న ఈ భామకు ఆ సినిమా దారుణమైన ఫలితాన్ని అందించింది. ఇటీవలె విడుదలైన 'కే ర్యాంప్'తో ఈ భామ తిరిగి వైరల్ అయింది. తన నటనతో ప్రేక్షకులను మెప్పించిందనే చెప్పాలి. మరి ఇకపై ఈ భామకు అవకాశాలు ఏ విధంగా ఉంటాయో వేచి చూడాలి. ఇక ఈ సినిమాలో యుక్తి తరేజా మోడ్రన్ డ్రస్సుల్లో సందడి చేశారు. లేటెస్టుగా సోషల్ మీడియాలో చక్కగా చీర కట్టిన ఫోటోలు షేర్ చేశారు యుక్తి.

**ఐశ్వర్య మీనన్:** ఈ మలయాళీ భామ నిఖిల్ హీరోగా నటించిన స్పై అనే సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. మొదటి సినిమాతోనే సక్సెస్ అందుకుని టాలీవుడ్ లో పాగా వేయాలనుకుంటే ఆ సినిమా మాత్రం ఆమెకు ఏమాత్రం కలిసి రాలేదు. వీర, మాన్‌సూన్ మామిడి వంటి ప్రముఖ సినిమాల్లో పనిచేశారు. లంగావోణీలో హొయలొలికిస్తున్న ఐశ్వర్య మీనన్ క్యూట్ లుక్స్‌తో అదిరిపోయేలా సోషల్ మీడియాలో స్టిల్స్ ఇచ్చింది. మరి వీటిని మట్టి అన్న ఆమెకు అవకాశాలు వస్తాయేమో వేచి చూడాలి.



**అవంతిక దసాని:** ఈ భామ ఉప్పలపాటి రాకేష్ దర్శకత్వంలో తెరకెక్కిన నేను స్టూడెంట్ 'సర్' అనే సినిమాతో హీరోయిన్ గా తెలుగులో లాంచ్ అయింది. బెల్లంకొండ సాయి గణేష్ హీరోగా నటించిన ఈ సినిమాతో ఆమెకు టాలీవుడ్‌లో మంచి గుర్తింపు దక్కుతుంది అనుకుంది కానీ ఈ సినిమా ఆమె కెరియర్ లో దారుణమైన డిజాస్టర్ గా నిలిచింది. అవంతిక దాసాని.. ఈమెను చూస్తుంటే ఎక్కడో ఎప్పుడో చూసినట్లుగా అనిపిస్తుంది కదూ. మీరు 'జీ5'లో స్ట్రీమింగ్ అవుతున్న 'మిథ్యా' వెబ్ సిరీస్ చూసి ఉంటే తప్పకుండా గుర్తుపట్టేస్తారు. ఒకవేళ చూడకపోయి ఉంటే.. మీరు ఈమె గురించి తప్పకుండా తెలుసుకోవాలి. మొదటి వెబ్ సిరీస్‌లోనే నెగటివ్ పాత్రతో అదరగొట్టేసిన ఈమె మరెవ్వరో కాదు.. 'ప్రేమ పావురాలు' హీరోయిన్ భాగ్యశ్రీ కూతురు. భాగ్యశ్రీ ఇటీవల 'రాధేశ్యామ్' సినిమాలో ప్రభాస్‌కు తల్లిగా కూడా నటించారు. అందుకే లాజిక్‌గా ఆలోచిస్తే మన 'బాహుబలి'కి చెల్లి అవుతుంది. భాగ్యశ్రీని, అవంతికను పక్క పక్కనే నిలుచోబెడితే.. తల్లీ కూతుళ్లా కాకుండా అక్కాచెల్లెల్లా కనిపిస్తారు. అయితే, భాగ్యశ్రీ హోమ్లీ పాత్రలతో ఆకట్టుకుంటే.. కూతురు అవంతిక మాత్రం ఆమెకు భిన్నంగా తొలి వెబ్ సిరీస్‌లోనే ముద్దులు, బెడ్ సీన్స్‌తో హీట్ పెంచేస్తోంది. త్వరలో బాలీవుడ్ సినిమాల్లో కూడా తన లక్ పరీక్షించుకోడానికి ఎంట్రీ ఇస్తోంది అని వినికిడి.

**గీతికా తివారి:** తేజ దర్శకత్వంలో దగ్గుబాటి రానా తమ్ముడు దగ్గుబాటి అభిరామ్ హీరోగా పరిచయమవుతూ చేసిన అహింస సినిమాలో హీరోయిన్గా నటించింది. మొదటి సినిమాతోనే ఆమె తెలుగులో మంచి ఎంట్రీ దొరికింది అనుకుంది కానీ ఆ సినిమా ఆడకపోవడంతో ఆమెకు మళ్ళీ అవకాశాలే దక్కలేదు. బికినీ ధరించి సముద్రతీరంలో షికారు చేస్తున్న గీతికా తివారి. తెలుగులో ఆశించిన స్థాయిలో అవకాశాలు రాలేదు.



**ఆషిక రంగనాథ్:** ఈ కర్ణాటక బ్యూటీ తెలుగులో కళ్యాణ్ రామ్ హీరోగా నటించిన 'అమిగోస్' సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. మొదటి సినిమా నందమూరి హీరోతో పడింది. ఇక కెరియర్‌కు తిరిగే లేదనుకుంది కానీ ఆ సినిమా ఆడకపోవడంతో ఆమెకు మరో అవకాశం దక్కడానికి చాలా సమయం పట్టింది. కన్నడ నాట 2016 హీరోయిన్‌గా తన ప్రయాణాన్ని మొదలు పెట్టిన ఆషిక రంగనాథ్.. ఇప్పటి వరకూ అక్కడ 10 సినిమాల వరకూ చేసింది.

**గాయత్రీ భరద్వాజ్, నుపూర్ సనన్:** ఈ ఇద్దరు బాలీవుడ్ భామలు రవితేజ హీరోయిన్‌గా నటించిన టైగర్ నాగేశ్వరరావు అనే సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చారు. ఈ ఇద్దరికీ ఈ సినిమా అనూహ్యంగా హ్యాండ్ ఇచ్చింది. గాయత్రీ భరద్వాజ్ బడ్డీలో నటించింది. అది కూడా ఆశించిన స్థాయిలో ఆమెకు గుర్తింపురాలేదు.

**అనిఖా సురేంద్రన్:** బాలనటిగా పలు మలయాళ, తమిళ సినిమాల్లో నటించిన ఈ భామ 'బుట్ట బొమ్మ' అనే సినిమాతో తెలుగులో హీరో యిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. సితార ఎంటర్‌టైన్మెంట్స్ సినిమా అయినా ఈ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకోవడంలో విఫలమై అనిఖా కెరీర్‌కు పెద్దగా ఉపయోగపడలేదు. సినిమా ఇండస్ట్రీలో చాలా మంది ముద్దుగుమ్మలు హీరోయిన్స్‌గా రాణిస్తు న్నారు. చిన్న వయసులోనే స్టార్‌డమ్ తెచ్చుకుంది ఆమె.. కానీ కొంతమంది ఆమె ఫేక్ వీడియోలు, ఫోటోలు క్రియేట్ చేసి వైరల్ చేశారు.. పిన్న వయసులోనే స్టార్‌గా మారు తున్న కెరీర్ మీద దెబ్బ కొట్టాలని చూశారు.



**ప్రగతి శ్రీవాస్తవ:** శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో విరాట్ కర్ణ హీరోగా తెరకెక్కిన ఈ 'పెద్దకాపు' సినిమా ద్వారా ప్రగతి తెలుగులో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. అయితే ఈ సినిమా పెద్దగా ఆడకపోవడంతో ఆమెకు ఈ సినిమా ఏ మాత్రం కలిసి రాలేదని చెప్పాలి.

## కంప్లీట్ ట్రాన్స్‌ఫర్మేషన్‌తో మహత్ రాఘవేంద్ర

బ్యాక్ బెంచ్ స్టూడెంట్, లేడీస్ అండ్ జెంటిల్ మేన్ వంటి హిట్ చిత్రాలతో తెలుగు ఆడియెన్స్ లో గుర్తింపు తెచ్చుకున్నారు హీరో మహత్ రాఘవేంద్ర. మంగాత, జిల్లా, చెన్నై 28 పార్ట్ 2 వంటి పలు సక్సెస్ ఫుల్ తమిళ చిత్రాలతో పాటు డబుల్ ఎక్స్ ఎల్ వంటి బాలీవుడ్ సినిమాల్లోనూ నటించి పేరు తెచ్చుకున్నారీ యంగ్ టాలెంటెడ్ హీరో. మహత్ రాఘవేంద్ర ఇప్పుడు తిరిగి టాలీవుడ్‌కు రాబోతున్నారు. కంప్లీట్ బాడీ ట్రాన్స్‌ఫర్మేషన్, న్యూ లుక్ తో మహత్ రాఘవేంద్ర ఆకట్టుకుంటున్నారు. హీరోయిన్ ఐశ్వర్య రాజేశ్ తో మహత్ రాఘవేంద్ర ఓ ఇంట్రెస్టింగ్ మూవీ చేస్తున్నారు. ఈ సినిమాతో తెలుగు ఆడియెన్స్ ముందుకు తిరిగి రావడం హ్యాపీగా ఉందని మహత్ రాఘవేంద్ర తెలిపారు. తనను ఇప్పటిదాకా ఆదరించిన తెలుగు ప్రేక్షకులు మరోసారి తమ లవ్ అండ్ సపోర్ట్ అందిస్తారని ఆయన ఆశిసున్నారు. టాలీవుడ్ రీ ఎంట్రీ పట్ల ఎగ్జైటింగ్‌గా ఉన్నానని, ఇది తన కెరీర్‌కు కొత్త ఛాప్టర్ అవుతుందని మహత్ రాఘవేంద్ర చెప్పారు.



## వృషకర్మ పవర్ ఫుల్ లుక్

యువ సామ్రాట్ నాగ చైతన్య తండేల్ భారీ విజయంతో తర్వాత విరూ పాక్షతో బ్లాక్ బస్టర్ అందుకున్న విజనరీ దర్శకుడు కార్తీక్ దం డుతో ఇంతకు ముందు ఎప్పు డూ చూడని మైథలాజికల్ థ్రిల్లర్ కోసం చేతులు కలి పారు. ఈ అత్యంత ప్రతిష్టా త్మక ప్రాజెక్ట్ ను సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తు న్నాయి. బాపినీడు సమర్పిస్తు న్నారు. రెండు ఆసక్తికరమైన గ్లింప్స్‌తో ద్వారా భారీ అంచనా లను సృష్టించిన తర్వాత, నాగ చైతన్య పుట్టినరోజు ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని, మేకర్స్ ఇప్పుడు సినిమా టైటిల్, ఫస్ట్ లుక్ ను రిలీజ్ చేశారు. సూపర్ స్టార్ మహేష్ బాబు తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ లలో టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్‌ను లాంచ్ చేశారు. టీం అందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ చిత్రానికి "వృషకర్మ" అనే పవర్ ఫుల్ టైటిల్ పెట్టారు. వృషకర్మ ఫస్ట్ లుక్ పోస్టర్‌లో నాగ చైతన్య చేతిలో సాలిడ్ రాడ్ పట్టుకుని ఇంటెన్స్ గా కనిపిస్తున్నారు. అతని చుట్టూ ఉన్న విజువల్ ఎగిరే ధూళి, పొగతో నిండి పవర్ ఫుల్ యాక్షన్‌ని సూచి స్తోంది. బ్యాక్ డ్రాప్‌లో పురాతన భవనాలు, ప్రకాశవంతమైన బంగారు కాంతితో కూడిన ఆకాశం కనిపిండం క్యూరియాసిటీ మరింతగా పెంచింది. నాగ చైతన్య మజిల్డ్ ఫిజిక్, ఇంటెన్స్ హావభావాలు ఇవన్నీ అతని పాత్ర ఎంత పవర్ ఫుల్‌గా వుంటుందో చూపిస్తున్నాయి. ఇప్పటివరకు అతనికి ఇదే బెస్ట్ లుక్.



## 'స్పిరిట్' ముహూర్తపు వేడుకలో మెగాస్టార్

ఇండియన్స్ బిగ్గెస్ట్ సూపర్ స్టార్ ప్రభాస్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ స్పిరిట్ ఘనంగా ప్రారంభమైయింది. ఈ ముహూర్త వేడుకకు మెగాస్టార్ చిరంజీవి ప్రత్యేక అతిథిగా హాజరై క్లాప్ కొట్టడం ఫ్యాన్స్ కి డబుల్ ట్రీట్ గా అలరించింది. పాన్-ఇండియా పవర్‌హౌస్ ట్యాలెంట్ ని ఒకచోట చేర్చి మొదటి షూటింగ్ షెడ్యూల్ ఇప్పుడు ప్రారంభమైంది. ఇప్పటికే సెన్సేషనల్ హ్యాట్రిక్ హిట్‌లను అందించిన బ్లాక్ బస్టర్ ఫిల్మ్ మేకర్ సందీప్ రెడ్డి వంగా స్పిరిట్ ను ఒక పల్స్-పౌండింగ్, పాన్-వరల్డ్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిస్తున్నారు. టి-సిరీస్ ఫిల్మ్స్, భద్రకాళి పిక్చర్స్ బ్యానర్లపై భూషణ్ కుమార్, ప్రణయ్ రెడ్డి వంగా, క్రిషన్ కుమార్ నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమౌతోంది. సందీప్ రెడ్డి వంగా బ్లాక్ బస్టర్ యానిమల్‌లో తన నటనతో ఆకట్టుకున్న త్రిప్తి దిమ్రి, ఈ చిత్రంలో ప్రభాస్ కి జోడిగా నటించనుంది. ఈ కొత్త జోడీ వెండితెరపై కొత్త ఎనర్జీని తీసుకురానుంది. వివేక్ ఒబెరాయ్, ప్రకాష్ రాజ్, ప్రముఖ నటి కాంచన కీలక పాత్రల్లో కనిపిస్తారు. ప్రభాస్ పుట్టిన రోజున నిర్మాతలు ఇటీవల ఒక ప్రత్యేకమైన "సౌండ్-స్టోరీ" ఆడియో టీజర్‌ను ఆవిష్కరించారు. ఎటువంటి విజువల్స్ లేనప్పటికీ ఈ వీడియోకి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. స్పిరిట్‌ను ప్రపంచ వ్యాప్త సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌గా రూపొందిస్తున్నారు. తొమ్మిది భాషలలో విడుదల చేయబో తున్నారు. మ్యాసీవ్ స్కేల్, యూనివర్సల్ కథనం, భారీ యాక్షన్ ఈ సినిమాను మరింత విశేషంగా నిలబెట్టబోతున్నాయి. కెమెరాలు రోల్ అవుతున్నాయి. కౌంట్‌డౌన్ మొదలైంది.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044